తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
9-7-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 159 పేజీలు: 8+4 వెల: 6.50



SHOWROOMS: ANDHRA PRADESH: RENAULT RAJAHMUNDRY Ph: 8860294871. RENAULT BHIMAVARAM Ph: 8448389650.



బుధవారం ఇండొనేసియాలో ప్రంబనన్ ఆలయ పరిరక్షణ ప్రాజెక్టును ప్రారంభించిన ప్రధాని మోడీ

# విజయవాడలో ఎన్ఐఎ సోదాలు

>> సోదాలు జరుపుతోంది. విజయవాడ వించిపేటకు చెందిన బైక్ డ్రైవర్మహమ్మద్ రహ్మతుల్లా షరీఫ్ సోషల్ మీడియా వేదికల ద్వారా జిహాదీ కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నట్లు గుర్తించి విజయవాడ టూ టౌన్ పోలీసులు ఈ ఏడాది మార్చి 22న అరెస్ట్‌చేశారు. విచారణలో భవానిపురానికి చెందిన మహమ్మద్ డానిష్ మహంతిపురానికి చెందిన మీర్జా సోహైల్ బేగ్‌లతో కలిసి వీరు ఉగ్రవాద కార్యకలాపాలకు ప్రణాళికలు వేస్తున్నట్లు తేలింది. ఈ నెట్‌వర్క్ పరిధి ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించి ఉండటంతో, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మే 13, ఎన్ఐఎ విచారణ ప్రారంభించింది. ఈ ఏడాది మార్చి నెలలో విజయవాడలో అరెస్టైన ముగ్గురు ప్రధాన నిందితులకు ఎవరెవరితో సంబందాలున్నాయో తెలుసుకునేందుకు సోదాలు చేస్తున్నారు. నిందితుల ఇళ్లు గతంలో వారు సంచరించిన ప్రాంతాలలో డిజిటల్ ఆధారాలు, కమ్యూనికేషన్ డివైజ్‌లు, ఆర్థిక లావాదేవీల పత్రాలను సేకరణపై దర్యాప్తు అధికారులు దృష్టి సారించారు. వించిపేట ప్రాంతంలో ఉగ్రవాద అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించడం వరుసగా ఇది మూడో పర్యాయం. ఈ ముఠాకు కేవలం ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా తెలంగాణ, మహారాష్ట్ర, ఢిల్లీ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, బిహార్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లోని మొత్తం 13 మంది నిందితులతో సంబంధాలు ఉన్నట్లు స్పష్టమైంది. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ బేగం సహా ఇప్పటివరకు మొత్తం 12 మందిని నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులంతా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. కోర్టు అనుమతితో నిందితులను కస్టడీలోకి తీసుకున్న అధికారులు విచారణను మరింత వేగవంతం చేశారు. ప్రస్తుతం అరెస్టుఅయిన నిందితులంతా రాజమహేంద్రవరం సెంట్రల్‌జైలులో రిమాండ్‌లో ఉన్నారు.

Ref B1/73/2025 dt.08.07.2026

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

## ఫారం నెం -VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలో న్యాయపరమైన నష్ట పరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం లో సెక్షన్ -19(1) మరియు ఆంధ్ర ప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ 1 ని అనుసరించి)

## రూఢి ప్రకటన

ఈ క్రింది సెడ్యూల్ లో నిర్దిష్ట పరిచిన భూములను మరియు వాటి విస్తీర్ణం ఎ.47.16 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనముకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే నిమ్మితం ఏలూరు జిల్లా, బుట్టాయిగూడెం మండలం, గణపవరం గ్రామమునకు సంబంధించిన భూములు అవసరంయానవి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు, రాజమహేంద్ర వరం, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు బావించి సందున 2013 వ సంవత్సరం 30 వ చట్టం లో 15 వ విభాగమునుసరించి సంబందిత వ్యక్తులు నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు, రాజమహేంద్ర వరం, వారు సంతృప్తి చెంది ఈ దిగువ సెడ్యూల్ దాఖల భూములను ప్రజా ప్రయోజనాల నిమ్మితం భూసేకరణ గావించుటకు నిర్ణయించారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ లను సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013 వ సంవత్సరం 30 వ చట్టం లో 19(1) వ విభాగమునుసరించి చేయబడినది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు, రాజమహేంద్ర వరం, 30 వ చట్టం లో 19(1) వ విభాగమునుసరించి ఈ దిగువనుదహరించిన సెడ్యూల్ దాఖలు భూములు మరియు వాటి విస్తీర్ణం ఎ.47.16 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనముకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమ్మితం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

### సెడ్యూల్

| జిల్లా: ఏలూరు | | | | మండలం : బుట్టాయిగూడెం | | గ్రామం: గణపవరం | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | సర్వే నెంబరు | భూసేకరణ క్రింద విస్తీర్ణం (ఎ.సెంట్లు) | తరగతి | పట్టాదారు | భూమితో సంబంధం ఉన్న వ్యక్తి పేరు /ఆసక్తి గల వారు మరియు చిరునామా | సరిహద్దులు తూ. | ప. | ఉ. | ద. | చెట్లు కట్టడములు ఇతరముల వివరములు |
| 1 | 29-1 | 0.69 | మెరక | గద్దె విజయ లక్ష్మి (D) | గద్దె రాజేష్ (తల్లి) విజయ లక్ష్మి (లేటు) | 36 | 35 | 37 | 28 | ------- |
| 2 | 39-1 | 2.79 | మెరక | పుసులూరి శ్రీనివాస రావు | పుసులూరి శ్రీనివాస రావు | 36 | 87 | 37 | 40, 56 | తాడి-21, వేప-2 |
| 3 | 63-4A2 | 0.40 | మెరక | పుసులూరి దమయంతి | పుసులూరి దమయంతి | 83 | 64, 66 | 60, 80 | రాయిగూడెం VB | తాడి-5 |
| 4 | 63-4A2 | 3.15 | మెరక | పుసులూరి అచ్యుత రావు | పుసులూరి అచ్యుత రావు | 83 | 64, 66 | 60, 80 | రాయిగూడెం VB | పామాయిల్ తోట, బోరు-1, తాడి -100, వేప-8, టేకు-1, జామాయిల్-1, తూనిక-2, PVC పైప్ లైన్, డ్రిప్ పైప్ లైన్ |
| 5 | 63-5A | 0.47 | మెరక | పుసులూరి అచ్యుత రావు | పుసులూరి అచ్యుత రావు | 83 | 64, 66 | 60, 80 | రాయిగూడెం VB | తాడి-28, పామాయిల్ తోట, PVC పైప్ లైన్, డ్రిప్ పైప్ లైన్ |
| 6 | 87-1A1A | 0.36 | మెరక | యదాల సత్యనారాయణ (D) | యదాల లక్ష్మి (భర్త) సత్యనారాయణ (లేటు) | 39 | 99 | 37 | 86 | ------- |
| 7 | 87-1A1A | 1.87 | మెరక | కట్టా లీల గంగా భవాని | కట్టా లీల గంగా భవాని | 39 | 99 | 37 | 86 | ------- |
| 8 | 87-1A1A | 1.94 | మెరక | వాసంసెట్టి మంగతాయారు | వాసంసెట్టి మంగతాయారు | 39 | 99 | 37 | 86 | ------- |
| 9 | 92-1B2 | 2.63 | మెరక | బొర్రా వెంకటేశ్వర రావు (D) | బొర్రా నాగమణి (భర్త) వెంకటేశ్వర రావు (లేటు) | 81, 77 | 97 | 91 | 93 | తాడి-8, బోరు-1, టేకు-1, వేప-2, చింత-1, రేగు -2 |
| 10 | 92-2 | 2.00 | మెరక | బొర్రా వెంకటేశ్వర రావు (D) | బొర్రా నాగమణి (భర్త) వెంకటేశ్వర రావు (లేటు) | 81, 77 | 97 | 91 | 93 | ------- |
| 11 | 165-2B | 0.60 | పల్లం | పాలడుగుల వెంకట లక్ష్మి(D) | పాలడుగుల శ్రీనివాస్ (తల్లి) వెంకట లక్ష్మి(లేటు) | 109 | 162 | 178 | 144 | టేకు-2 |
| 12 | 178-1B | 1.00 | పల్లం | మానికల అబ్బులు (D) | మానికల దుర్గమ్మ (భర్త) అబ్బులు (లేటు) | 161 | 212 | 178 | 177 | కొబ్బరి -5, వేప-1 |
| 13 | 190-1 | 5.65 | మెరక | కొనే కనక దుర్గా (D) | కారటం నోంబాబు (పిన్ని) కొనే కనక దుర్గా (లేటు) | 189 | పుల్ల పూడి | 199 | 190-2 | తాడి-31, వేప-1, |
| 14 | 190-2A | 3.67 | మెరక | దండాబత్తుల కృష్ణ వేణి (D) | కొనే వెంకటేశ్వర రావు | 200 | VB | 192 | 189 | తాడి-10, వేప -1, మారుజాతి-1 |
| 15 | 198-2 | 8.61 | మెరక | కొనే కనక దుర్గా (D) | 1.కొనే వెంకటేశ్వరరావు, 2.కొనే నాగేశ్వరరావు, 3.కొనే నాగ సూర్యం, 4.పొల్నాటి జాన్సిరాణి, 5.కరటం మురళీ కృష్ణ | 200 | 197 | 199 | 201 | తాడి-9, వేప-2, ఉడిగ-1, నెమలి -2 |
| 16 | 259-2B | 1.60 | మెరక | గద్దె రాజేష్ | గద్దె రాజేష్ | 260 | 255 | 257 | 261 | తాడి-2 |
| 17 | 288-1A2B | 1.21 | మెరక | గన్నిన శ్రీకాంత్ | గన్నిన శ్రీకాంత్ | 235 | 287 | 299 | 277 | జామాయిల్ తోట |
| 18 | 313-1D1B | 0.79 | పల్లం | మామిళ్లపల్లి రాంబాబు (D) | మామిళ్లపల్లి రాధా (భర్త) రాంబాబు (లేటు) | 311 | 321 | 317 | 314 | ------- |
| 19 | 313-1A1 | 1.30 | పల్లం | మామిళ్లపల్లి వెంకట శివ రామారావు (తండ్రి) చిన కోటేశ్వర రావు (లేటు) | మామిళ్లపల్లి వెంకట శివ రామారావు (తండ్రి) చిన కోటేశ్వర రావు (లేటు) | 314 | 421 | 315 | 311 | ఉడిగ-1 |
| 20 | 313-1A3 | 1.01 | పల్లం | | | 314 | 421 | 315 | 311 | |
| 21 | 338-1A1 | 2.00 | పల్లం | నందిన సుబ్బా లక్ష్మి | నందిన సుబ్బా లక్ష్మి | 337 | 351 | 354 | 339 | డ్రిప్ పైప్ లైన్ |
| 22 | 352-1A2 | 0.59 | మెరక | | | 338 | 352-2 | 351 | 334 | తాడి -2 |
| 23 | 403-1B | 1.57 | పల్లం | పడాల మంగతాయారు | పడాల మంగతాయారు | 405 | 402 | 404 | 406 | ------- |
| 24 | 440-3A2B | 0.63 | మెరక | కొండాపాటి మాధవి | కొండాపాటి మాధవి | 280 | 439 | 281 | 441 | ------- |
| 25 | 440-3A2B | 0.63 | మెరక | గద్దె సోమరాజు | గద్దె సోమరాజు | 280 | 439 | 281 | 441 | ------- |
| మొత్తం : | | 47.16 | | | | | | | | |

ఈ భూముల ప్లాను స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ వి.ఆర్ పురం యూనిట్-II, చింతూరు నందు ఉంచబడినది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణ వలన నిర్వాసితులయిన ఎవ్వరును లేరు.

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరుభూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్ట్ నిర్మాణమునకు అవసరమైన ఖనిజములను మాత్రమే త్రవ్వుట గాని తలగించుట గాని చేయవలెను.

Place: వి.ఆర్.పురం యూనిట్ - 2
Date : 08-07-2026

కె.ఆంజనేయులు
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
వి.ఆర్.పురం యూనిట్ - 2, చింతూరు.

వి.అభిషేక్ ఐ.ఎ.ఎస్
స్పెషల్ కలెక్టర్ (భూ.సే) (ఎఫ్.ఎ.సి),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
రాజమహేంద్రవరం

# డైట్ ఛార్జీలు పెంపు

>> ఈయేడాది రెండో త్రైమాసికం నుంచే డైట్ ఛార్జీల పెంపు వర్తింపజేయాలని సిఎం స్పష్టం చేశారు. బలహీనవర్గాల విద్యార్థుల కోసం డైట్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలు..**

సంక్షేమ శాఖలకు చెందిన విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సిఎం స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున గురుకులాల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలని వ్యాఖ్యానించారు. "హాస్టళ్ల స్థానంలో గురుకులాల నిర్మాణం చేపట్టేందుకు పెద్దపీట వేయాలి. రెసిడెన్షియల్ స్కూళ్లల్లో నెట్‌జీరో విధానాన్ని అమలు చేయడం వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో విశ్లేషించాలి. బయో డైవర్సిటీ పార్కుల తరహాలో గురుకులాలను నిర్వహించాలి. మెరుగైన వసతులు, మౌలిక సదుపాయాలతో గురుకులాలను నిర్మిద్దాం. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్ల మెయింటెనెన్స్ గ్రాంట్ ఇవ్వాలి. దీని నిమిత్తం రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం. హాస్టళ్లు, గురుకులాల్లో చదివే విద్యార్థులను ఉన్నత విద్య, పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా చర్యలు తీసుకోవాలి. ఐఐటి, ఎన్ఐటి, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచేలా శిక్షణ ఇప్పించాలన్నారు. పోటీ పరీక్షలకు గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. విద్యతో సమానంగా శిక్షణ అందించాలి. బెస్ట్ టీచర్స్ నియమించి క్వాలిటీ ట్రైనింగివ్వాలి. హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటూ ప్రతిభ కనబరిచే ఇంటర్ విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఈ మేరకు పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ప్రారంభించండన్నారు. ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలను మ్యాపింగ్ చేసి... నైపుణ్యం పెంచి పారిశ్రామిక అవసరాలకు వర్క్‌ఫోర్స్ సిద్ధం చేయాలి. హాస్టళ్లు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా ఓ వైద్య విభాగాన్ని ఏర్పాటు చేయాలి. సంక్షేమ హాస్టళ్లను ఎన్ఆర్ఐలు అడాప్ట్ చేసుకునేలా వారితో సంప్రదింపులు జరపాలి. సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో పూర్వ విద్యార్థుల నెట్ వర్కింగ్ చేయాలి. రెసిడెన్షిల్ స్కూళ్లు, గురుకులాల్లో స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి విద్యా, వైద్య సేవలు అందించే వాళ్లకి అవకాశం కల్పించాలి."అని ముఖ్యమంత్రి సూచించారు.ప్రభుత్వ పరంగా అందించే సాయమే కాకుండా... వారి అభివృద్ధికి ఏమేం చర్యలు తీసుకోవానే అంశంపై ప్రతిపాదనలు సిద్ధం చేయండి. ఈ మేరకు వివిధ కుల కార్పొరేషన్ల బై లాస్ మార్చే అంశాన్ని పరిశీలించండి. బ్రాహ్మణ కార్పొరేషన్ విధానాలను మిగిలిన కార్పొరేషన్లు కూడా అవలంభించేలా చర్యలు తీసుకోవాలి. జీ రామ్ జీ ద్వారా అంగన్వాడీ భవనాలను నిర్మించేలా చర్యలు తీసుకోవాలి. ఈ సమీక్ష సందర్భంగా సంక్షేమ శాఖల్లో తాము తీసుకున్న చర్యలను మంత్రులు, అధికారులు వివరించారు. కొందరు విద్యార్థులు హోం సిక్‌కు గురవుతున్నారని.. అలాంటి విద్యార్థుల కోసం తల్లిదండ్రులతో మాట్లాడేలా స్మార్ట్ కార్డ్ బేస్డ్ టెలిఫోన్ వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. తల్లిదండ్రులతో రోజులో 4 నిమిషాలు మాట్లాడుకునే సదుపాయం కల్పించామని తెలిపారు. సాస్కి కింద సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ స్కూళ్లలో రూ.120 కోట్లతో ఆర్వో పాంట్లు, టాయిలెట్స్ సహా ఇతర మోళిక వసతులను కల్పించే పనులు చేపట్టామని వివరించారు. ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు పూర్తి చేశామన్నారు.ఈ నెలాఖరు నాటికి టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేస్తామని సీఎంకు అధికారులు వివరించారు.

# కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా

>> మంత్రి కొల్లు రవీంద్ర దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లుపెద్ది రాజుతో కలిసి ఆరుగురి బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కులను ఒక్కొక్కరికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో వారు ఒంటరివారు కాదని, కూటమి ప్రభుత్వం వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు అవసరమైన ప్రతి సహాయ సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.అలాగే గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం గత మూడు రోజులుగా నిరంతరాయంగా గాలింపు చర్యలు చేపట్టిన నేవీ, కోస్ట్ గార్డ్, ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు అన్ని సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది చేసిన సేవలను ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, బోటు అసోసియేషన్ సభ్యులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# భారీగా పొగాకు కొనుగోళ్లు

>> తోడు ఎగుమతులు కూడా తగ్గాయని తెలిపారు. అయినప్పటికీ కొనుగోళ్లు కొనసాగిస్తామని కంపెనీల ప్రతినిధులు వెల్లడించారు. పొగాకు బహిరంగ మార్కెట్ లేకపోవడం సమస్యను తీవ్రం చేశాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే కంపెనీలు 142 మిలియన్ కేజీలకు ఇండెంట్ ఇవ్వగా, రైతులు 232 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి చేశారన్నారు. దీంతో ధర పతనం కావడం, కొనుగోళ్లు లేకపోవడం జరిగిందని తెలిపారు. ఈ సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిరంజన్ మృతి

>> ర్శించిన సంగతి తెలిసిందే. మంచానికే పరిమితమైన నిరంజన్ పక్కన కూర్చుని, అతడిని ఆత్మీయంగా హత్తుకుని పవన్ కళ్యాణ్ ధైర్యం చెప్పారు. నిరంజన్ గతంలో పవన్ కళ్యాణ్ పాటలకు వేసిన డాన్స్ వీడియోలను చూసి మురిసిపోయారు. అంతా తనను ప్రేమగా 'చోటా గబ్బర్ సింగ్' అని పిలుస్తారని నిరంజన్ చెప్పగా.. పవన్ ఎంతో సంతోషించారు. ఈ క్రమంలోనే తామిద్దరం కలిసి 'ఓజీ' సినిమా చూద్దాం.. నేను ఒకవేళ 'ఓజీ 2' తీస్తే అందులో నువ్వే నా స్పెషల్ గెస్ట్‌వి అంటూ పవన్ కళ్యాణ్ నిరంజన్ ప్రేమతో మాటిచ్చారు. అదేవిధంగా నిరంజన్ కు పవన్ కళ్యాణ్ పలు బహుమతులతో పాటు తిరుమల శ్రీవారి ప్రసాదాలను కూడా అందించారు. అయితే, ఆ తీపి జ్ఞాపకాలు జరిగి రోజులైనా గడవకముందే నిరంజన్ ఈ లోకాన్ని విడిచి వెళ్లడం అటు కుటుంబ సభ్యులను, పవన్ అభిమానులను తీవ్రంగా కలచివేసింది.

**నిరంజన్ మృతి కలచివేసింది: డి.సిఎం పవన్**

హనుమకొండకు చెందిన నిరంజన్ మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. కొద్ది రోజుల క్రితం నిరంజన్ ఇంటికి వెళ్లి కలిసిన క్షణాలు ఇంకా తన మదిలో సజీవంగా ఉన్నాయని పేర్కొన్నారు. అనారోగ్యంతో పోరాడుతూ తన కోసం ఎదురుచూసిన నిరంజన్ చిరునవ్వు ఎప్పటికీ మరువలేని జ్ఞాపకంగా నిలిచిపోతుందని పవన్ కళ్యాణ్ తెలిపారు.

**నిరంజన్ కుటుంబానికి సోనుసూద్ పరామర్శ:**

హ్యనుమకొండకు చెందిన నిరంజన్ కుటుంబ సభ్యులతో ప్రముఖ సినీ నటుడు, సామాజిక సేవకుడు సోనుసూద్ వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. నిరంజన్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించిన ఆయన, అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.

## వారం - వర్జ్యం

09-07-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, పునర్వసు కార్తె
నవమి ఉ.10.34
అశ్వని మ.2.51
వర్జ్యం : ఉ.11.02-మ.12.33, రా.11.47-రా.1.16
దు.ఉ.10.01-ఉ.10.53,
2)మ.3.15-సా.4.07
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. నూతన పెట్టుబడులలో తొందర పాటు వద్దు. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి.

**వృషభం:** బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు. కొన్ని వాయిదా పద్ధతులలో వస్తువులను కొనుగోలు చేస్తారు.

**మిథునం:** అమ్మకాలు కొనుగోలుకు సంబంధించిన వ్యవహారాలు స్తబ్ధతగా ఉంటాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కర్కాటకం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. తల్లిదండ్రుల విషయంలో ప్రత్యేక శ్రద్ధను వహిస్తారు.

**సింహం:** కళారంగాలలోని వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి వస్త్రలాభం.

**కన్య :** శ్రమించి అనుకున్న పనులు ఆలస్యంగానైనా పూర్తి చేసి నామమాత్రపు ఫలితాలు సాధిస్తారు. శుభకార్యాలు.

**తుల :** ఆర్థికంగా కొంత వెనుకబాటు కనబడిన కనీస అవసరాలకు లోటు ఉండదు. ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదు. వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ సహాయ సహకారాలు అందరికి అందిస్తారు. గృహనిర్మాణ యత్నాలు సాగిస్తారు.


**ధనుస్సు:** జీవితాశయాన్ని ఏ విధంగా నయినా సరే సాధించాలని దృఢ నిర్ణయానికి వస్తారు. వస్తు కొనుగోలు చేస్తారు.

**మకరం:** కోర్టు కేసుల నుండి బయట పడతారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు. స్పెక్యులేషన్ దూరంగా వుండండి.

**కుంభం:** ఎంతటి కార్యాన్నైనా దీక్ష పట్టుదలతో సాధిస్తారు. మానసిక ప్రశాంతత కొంత లోపిస్తుంది.

**మీనం:** ఉన్నతాధికారులతో మాట్లాడే టప్పుడు నహనాన్ని, ఓర్పును వహించడం చెప్పదగినది. వృత్తి సానుకూలంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బుధవారం సౌత్ కొరియా సియోల్ నుంచి రైలులో బుసాన్ ప్రయాణిస్తున్న మంత్రి నారా లోకేష్

# బిఎన్‌కె ఫైనాన్షియల్ శాఖ!

>> వెంచర్ క్యాపిటల్ అంతర్భాగాలుగా ఉన్నాయని చెప్పారు. కొరియాలో 398 దేశీయ శాఖలు, చైనా, భారత్, ఆగ్నేయ/మధ్య ఆసియాలలో 75అవుట్ లెట్లు కలిగి ఉన్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.దక్షిణ కొరియాలోని మూడు ప్రాంతీయ ఫైనాన్షియల్ హోల్డింగ్ గ్రూపులలో ఒకటిగా ఉన్న బిఎన్ కె ఫైనాన్షియల్ గ్రూప్ ఏకీకృత ఆస్తులు 101.9 బిలియన్లు (రూ.9.64 లక్షల కోట్లుగా ఉన్నాయి.)

**బుసాన్‌లో అపెక్స్ కొరియా పేరిట పెట్టుబడిదారుల సహాయ కేంద్రం..**

సౌత్ కొరియాలో ప్రముఖ వాణిజ్య కేంద్రమైన బుసాన్‌లో ఎపిఇడిబి ఆధ్వర్యాన అపెక్స్ - కొరియా పేరిట పెట్టుబడిదారుల సహాయక, అనుసంధాన విభాగంను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ ప్రారంభించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తిచూపే కొరియా సంస్థలకు, ఎపి ప్రభుత్వానికి మధ్య అపెక్స్ కొరియా అనుసంధానకర్తగా పనిచేస్తుందని మంత్రి లోకేష్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో యూనిట్లను ఏర్పాటుచేసిన సంస్థలకు అవసరమైన సేవలను కూడా అపెక్స్ కొరియా అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఎపిఇడిబి సీఈవో సగిలి షన్మోహన్, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య, పరిశ్రమలశాఖ కమిషనర్ శుభం బన్సాల్, సౌత్ కొరియాకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

**మెడికల్ డివైస్ సర్టిఫైడ్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్ తయారీ సంస్థ షూఆల్స్ ఫ్యాక్టరీని సందర్శించిన లోకేష్**

బుసాన్ లోని ప్రఖ్యాత మెడికల్ డివైస్ సర్టిఫైడ్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్ తయారీ సంస్థ షూఆల్స్ ఫ్యాక్టరీని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. రక్త ప్రసరణను ఉత్తేజపరచడం, కండరాల అలసటను తగ్గించడానికి మెడికల్ మాగ్నెటిక్ జనరేటర్లు, చిప్‌ల అంతర్నిర్మిత టెక్నాలజీతో షూస్ తయారీ విధానాన్ని మంత్రి లోకేష్ ఆసక్తిగా తిలకించారు.

**రైలులో బుసాన్ బయలుదేరిన మంత్రి నారా లోకేష్..**

పారిశ్రామికవేత్తలతో భేటీల అనంతరం తిరిగి సియోల్ రానున్న యువనేత. సౌత్ కొరియాలో ప్రముఖ వాణిజ్య కేంద్రమైన బుసాన్ నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సియోల్ నుంచి రైలులో బయలుదేరారు. బుసాన్ లో ఎపిఇడిబి ఆధ్వర్యాన ఈ ఉదయం అపెక్స్ - కొరియా పేరిట పెట్టుబడిదారుల సహాయక, అనుసంధాన విభాగంను మంత్రి లోకేష్ ప్రారంచారు. తర్వాత కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. అనంతరం బీఎన్‌కే ఫైనాన్షియల్, బూయాంగ్ గ్రూప్, హ్యుంగ్ సాంగ్ గ్రూప్ ఉన్నతస్థాయి బృందాలతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. పారిశ్రామికవేత్తలతో సమావేశాల అనంతరం సాయంత్రం షూఆల్స్ ఫుట్ వేర్ ఫ్యాక్టరీని సందర్శిస్తారు. అనంతరం బుసాన్ నుంచి రాత్రికి తిరిగి సియోల్ చేరుకుంటారు.

# 17 రోడ్లకు పచ్చజెండా

>> ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిని కలిసి విజ్ఞాపన పత్రాలు అందజేశారు,అయిన తమ సమస్య పరిష్కారం కాకపోవడంతో ఫిబ్రవరి 18న చింతూరు ఐటిడిఎ కార్యాలయాన్ని ముట్టడించారు. దాంతో స్పందించిన చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీని పూర్తి చేయడంతో పాటు రహదారుల నిర్మాణానికి కావలసిన అనుమతులు తీసుకోని రావడంలో ఆయన చేసిన కృషి అభినదనీయం. పోలవరం జిల్లా చింతూరు ఐటిడిఎ పరిధిలో 1.చింతూరు మండలం కనుసులూరు నుంచి లక్కవరం వరకు 9 కిలోమీటర్ల రహదారి నిర్మాణం,2. చింతూరు మండలం నరసింగ పేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి కుందులూరు మీదుగా గుల్లేటి వాడ వరకు 9 కిలోమీటర్ల రహదారి నిర్మాణం,3. చింతూరు మండలం సర్వేల నుంచి పేగ వరకు 9 కిలోమీటర్ల రహదారి నిర్మాణం. ఈ రహదారి నిర్మాణం కోసం నష్టపోతున్న అటవీ భూమికి బదులుగా 23.8 హెక్టర్ల భూమిని చింతూరు మండలంలోనే కేటాయించారు. 4.చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి నుంచి మల్లంపేట వరకు 13 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తి చేయాల్సి ఉండగా ఈ రహదారుల నిర్మాణం అటవీశాఖ అభ్యంతరాలతో నిలిచిపోయింది. కొన్ని రహదారులు 2019లో టెండర్లు పిలవగా మరికొన్ని రహదారులకు 2020లో టెండర్లు పిలిచారు. ఇవి గాక చింతూరు ఐటిడిఎ పరిధిలోని 5.కూనవరం మండలం భగవాన్ పురం నుంచి కొత్త కారుమానుకొండ వరకు మరో రహదారి,6. ఎటపాక మండలం ఆర్ అండ్ బి రహదారి నుంచి గొల్లగుప్ప వరకు మరో రహదారి,7. పోలవరం జిల్లా దేవి పట్నం మండలం ఆకూరు నుంచి మామిడివలస వరకు మరో రహదారి, ఈ రహదారి నేషనల్ పార్క్ పరిధిలో ఉంది.8. పోలవరం జిల్లా రంప చోడవరం ఐటిడిఎ పరిధిలోని మారేడిమిల్లి మండలం వేటుకూరు నుంచి సిరిపురం వరకు 8 కిలోమీటర్ల రహదారి,9. పల్నాడు జిల్లా ఎస్పీ అగ్రహారం నుంచి చిన్నయ్యపాలెం వరకు రహదారి,10. కాకినాడ జిల్లాలో వెల్లంగి నుంచి పెద్దూరు వరకు,11. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం గురుగుమిల్లి నుంచి పూచికగొంది వరకు, 12. ఏలూరు జిల్లా పోలవరం మండలం వింజరం నుండి ఉద్దసపల్లి వరకు రహదారి నిర్మాణం, 13. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం కెపి రోడ్డు నుండి వీరన్నపాలెం వరకు,14. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం చింతపల్లి నుంచి ఓరింక వరకు మరో రహదారి,15. ఏలూరు జిల్లా ఎల్ అండ్ డిపేట నుండి గుమ్మలూరు వరకు మరో రహదారి, 16. విజయనగర జిల్లా బొబ్బిలి మండలం కేశవయ్యవలస నుంచి ఎస్ఎం రోడ్ వరకు మరో రహదారి,17. విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం వీఎ రోడ్డు నుండి గుణపాడ్ వరకు రహదారి.మొత్తం ఈ రోడ్ల నిర్మాణానికి అటవీ శాఖ నుండి అభ్యంతరాలు ఉండడంతో ఈ రహదారుల నిర్మాణం కోసం అవసరమైన అటవీ భూములను మరో ప్రాంతంలో అటవీ శాఖకు కేటాయించాల్సి ఉంటుంది. ఈ రహదారుల నిర్మాణానికి ఆటంకం లేకుండా ఉండటం కోసం కాకినాడ జిల్లా సముద్ర తీరంలో మడ అడవుల్లో అటవీ శాఖకు భూములు కేటాయించిన ఆ భూములు సముద్రమట్టం వల్ల మునిగిపోతుండటంతో అక్కడ అడవుల పెంపకం కుదరని అటవీ శాఖ అభ్యంతరాలు పెట్టింది.దాంతో రహదారుల నిర్మాణం ఆగిపోయింది. రహదారుల నిర్మాణం ఆగిపోవడంతో సుమారు 25వేల కోట్ల రూపాయలు నిధులు రాష్ట్రం నుంచి కేంద్రానికి తిరిగి వెళ్లిపోయాయని సమాచారం.చివరకు చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారితో పాటు పోలవరం జిల్లా కలెక్టర్ వివిధ జిల్లా కలెక్టర్లతో పాటు వివిధ శాఖల అధికారులు రహదారుల నిర్మాణానికి అవసరమైన భూమిని అటవీ శాఖకు అప్పగించడం కోసం ఉన్నత స్థాయిలో ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లటంతో ఎట్టకేలకు సమస్యకు పరిష్కారం లభించింది.

# మళ్లీ మొదటికి!

>> వెనుకాడరు. అందుకే ఈ వ్యవహారం నా దృష్టిలో ముగిసిపోయిందని ట్రంప్ పేర్కొన్నారు.అమెరికా మంగళవారం నిర్వహించిన వైమానిక దాడులు గత పది రోజుల క్రితం జరిగిన దాడుల కంటే నాలుగు నుంచి ఐదు రెట్లు అధిక తీవ్రతతో జరిగినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. హోర్ముజ్ జలసంధి సమీపంలో వాణిజ్య నౌకలపై జరిగిన దాడులకు శిక్షగానే ఈ వైమానిక దాడులు నిర్వహించినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. ఇరాన్ అత్యున్నత నాయకుడు ఖొమైనీ అంత్యక్రియలు ముగిసిన అనంతరం ఇరు దేశాల మధ్య తుది ఒప్పంద చర్చలు ప్రారంభం కావాల్సి ఉంది.

**మళ్లీ భీకరదాడులుచేస్తాం: ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు**

ఇరాన్‌కు మరోసారి అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ రాత్రే మళ్లీ భారీ దాడులు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. అంతకముందే ఇరాన్‌తో ఒప్పందం ముగిసిందని వెల్లడించారు. అలా ప్రకటన వెలువడిన కొద్ది గంటలకే ట్రంప్ ఇరాన్‌ను హెచ్చరించారు. దీంతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు రేకెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే గురువారమే ఖమేనీ అంత్యక్రియలు జరగనున్నాయి.

టర్కీ రాజధాని అంకారాలో జరుగుతున్న నాటో శిఖరాగ్ర సమావేశం సందర్భంగా మీడియాతో మాట్లాడిన ట్రంప్ ఇరాన్‌పై అమెరికా మరింత కఠిన వైఖరితో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. గత రాత్రి మేము ఇరాన్‌పై చాలా తీవ్రంగా దాడి చేశాం. చాలా బలంగా దెబ్బ కొట్టాం. ఈరాత్రి కూడా మళ్లీ భారీదాడులు చేసే అవకాశంఉంది. ముందుగానే చిన్న హెచ్చరిక ఇస్తున్నా ఈరాత్రి వారిని గట్టిగా దెబ్బతీస్తామని అన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No. 12/2026-27/SE(South)/EE(South)/DB/GVMC / Dt : 06-07-2026
Number of Works - 4 Nos. Value of works : Rs. 239.93 Lakhs
Tender Opening Date : 08-07-2026
Closing Date : 23-07-2026
Note : Further details at http:// www.tender.apeprocurement.gov.in
O/o EE (South) Cell No. 8367780727
For COMMISSIONER, (GVMC)

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kurnool, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
9-7-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 159 పేజీలు: 8+4 వెల: 6.50



ఆదివారం గత వారం జిల్లాపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


ఎల్ నినో కట్టడికి ప్రత్యేక కార్యాచరణ 5లో

ఢిల్లీలో పెట్రోలు బాంబు దాడుల కుట్ర భగ్నం

# మళ్లీ మొదటికి!



## ఇరాన్‌తో ఇక చర్చల్లేవంటున్న ట్రంప్

## 'సీజ్‌ఫైర్' ముగిసిందంటూ ఫైర్

## అమెరికా, ఇరాన్ పరస్పర దాడులు

## పెద్ద సంఖ్యలో దూసుకువెళ్లిన క్షిపణులు

**అంకారా,జులై 8:** అమెరికాఇరాన్ మధ్య యుద్ధ విరమణకు ఉద్దేశించిన తాత్కాలిక అవగాహన ఒప్పందం ముగిసిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రకటించారు. ఇకపై ఇరాన్‌తో చర్చలు కొనసాగించడం సమయ వృథా తప్ప మరేమీ కాదని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా ప్రతినిధులు చర్చలు కొనసాగించవచ్చని, కానీ వాటి ద్వారా ఎలాంటి ఫలితం వస్తుందనే నమ్మకం తనకు లేదని స్పష్టం చేశారు.ఈ వ్యాఖ్యలు అమెరికా బలగాలు ఇరాన్‌కు చెందిన కీలక ప్రాంతాలైన బందర్ అబ్బాస్, సిరిక్ నౌకాశ్రయాలు, ఖెష్మ్ ద్వీపంపై భారీ వైమానిక దాడులు నిర్వహించిన కొన్ని గంటలకే వెలువడ్డాయి. ఈ మూడు ప్రాంతాలపై ఈ దాడులు జరిగినట్లు అమెరికా వెల్లడించింది. హార్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులకు ప్రతీకారంగానే ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొంది.అదే సమయంలో ఇరాన్ చమురు విక్రయాలకు అనుమతించిన లైసెన్స్‌ను అమెరికా ప్రభుత్వం రద్దుచేసింది. దీనికి ప్రతిస్పందనగా ఇరాన్ బహ్రెయిన్, కువైట్‌లపై క్షిపణి దాడులు జరపడంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. దీంతో యుద్ధ విరమణ ఒప్పందం పూర్తిగా కుప్పకూలే ప్రమాదం నెలకొంది. నాటో సదస్సు సందర్భంగా విలేకరులతో మాట్లాడినట్రంప్, "నాదృష్టిలో ఆ ఒప్పందం ముగిసిపోయింది. ఇక ఇరాన్‌తో వ్యవహరించాలని నాకు ఆసక్తి లేదు. వారితో మాట్లాడటం సమయ వృథాఅని అన్నారు. అంతేకాకుండా ఇరాన్ నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు."వారు అత్యంతప్రమాదకర వ్యక్తులు. అణ్వాయుధాలు వారి చేతికి వస్తే వాటిని వినియోగించడానికి >>2

## విజయవాడలో ఎన్ఐఎ సోదాలు

### ఉగ్రలింక్‌ల కేసు

### వివిధ రాష్ట్రాలలో 12 మంది అరెస్టు

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** ఉగ్రలింకుల కేసులో ఎన్ఐఎ విజయవాడ వించిపేటపై కీలక దృష్టి పెట్టింది.ఆ దిశలో మరో సారి విచారణ చేపట్టింది.ఈ క్రమంలోనే బుధవారం తెల్లవారు జాము నుంచి ఆన్‌లైన్ టెర్రర్ రాడికలైజేషన్‌నెట్‌వర్క్ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఎ) విచారణ వేగవంతం చేసింది. విజయవాడలోని వించిపేట పరిసర ప్రాంతాల్లో ఎన్ఐఎ ముమ్మర >>2

# హాస్టల్ విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంపు

### ఇక పెద్ద సంఖ్యలో గురుకులాల నిర్మాణం

### ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోని మెరిట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

### రూ. 100 కోట్లతో హాస్టళ్ల మరమ్మతులు

### సంక్షేమ శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు



బుధవారం సచివాలయంలో సంక్షేమశాఖలపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల జీవితాల్లో విద్య ద్వారానే మార్పు వస్తుందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.అందుకు తగినట్టుగానే వారికి అన్ని రకాల అవకాశాలు కల్పించాలన్నారు.మెరుగైన విద్య, మౌలిక సదుపాయాలతో పాటు పౌష్టికాహారాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు.బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం తీపి కబురు చెబుతున్నామన్నారు.. ప్రభుత్వ వసతిగృహాలు, గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థులకు చెల్లించే డైట్ ఛార్జీలను 10 శాతం పెంచాలని నిర్ణయించినట్లు వివరించారు.. ప్రస్తుతంఇస్తున్న డైట్ ఛార్జీల్లో 10శాతం పెంచాలని ఆదేశించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర సచివాలయంలో సంక్షేమ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సమీక్ష సందర్భంగా విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచాలని సిఎం అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని.. వచ్చే యేడాది నుంచి పెంచుదామని ఆర్థిక శాఖ అధికారులు సూచించినా... >>2



కొద్దిరోజుల క్రితం తన అభిమాని నిరంజన్‌ను పరామర్శించిన డి.సిఎం పవన్ (ఫైల్)

## పవన్ అభిమాని నిరంజన్ మృతి

### తీవ్రంగా విచారించిన డి.సిఎం పవన్, సోనుసూద్

**హన్మకొండ టౌన్ , జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి డిప్యూటీ సీఎం,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆత్మీయ వీరాభిమాని హనుమకొండ హనుమాన్ నగర్ కు చెందిన పొనుగంటి నిరంజన్ (17) బుధవారం హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారు జామున తుదిశ్వాస విడిచాడు. గత కొంతకాలంగా అరుదైన జన్యు సంబంధిత (న్యూరో మస్క్యులర్) వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ ఆరోగ్యం మరింతక్షీణించడంతో కన్నుమూశారు. నిరంజన్ మృతితో హనుమకొండలోని హనుమాన్ నగర్ తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. నిరంజన్ మృతితో తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగి పోయారు. ఆయన మృతి పలువురు ప్రముఖులు, వివిధ పార్టీలకుచెందిన నాయకులుసంతాపం ప్రకటించారు. పలు పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు హనుమాన్ నగర్‌లోని నిరంజన్ ఇంటికి వెళ్లి సంతాపం తెలిపారు.జూన్ 17న జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ నిరంజన్ నివాసానికి స్వయంగా వెళ్లి పరామ >>2

# అమరావతిలో బిఎన్‌కె ఫైనాన్షియల్ శాఖ!

### సంస్థ ఉన్నతస్థాయి బృందంతో మంత్రి లోకేష్ భేటీ

### ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్సింగ్ అవకాశాలు పరిశీలించాలి

### బుసాన్‌లో పెట్టుబడిదారుల సహాయ కేంద్రం ప్రారంభించిన మంత్రి




బుధవారం బూ యంగ్ గ్రూప్ సిఇఒ ప్రెసిడెంట్ ర్యాన్ కాంగ్‌తో భేటీ అయిన మంత్రి లోకేష్

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** బిఎన్‌కె ఫైనాన్షియల్ గ్రూప్ ఎండీ లీ క్వాంగ్ జున్, బిఎన్‌కె క్యాపిటల్ సిఇఒ సన్ డే జిన్, మేక్ ఇన్ ఇండియా కొరియా ఛైర్మన్ జంగ్ డియోక్ మిన్, ఎస్ బీ సన్ బో కంపెనీ ఛైర్మన్ డా.క్యూమ్ సిక్, హ్యుందయ్ మోటార్స్ వైస్ ప్రెసిడెంట్ (గ్లోబల్ కోఆపరేషన్) చోయ్ సియుంగ్ హూన్‌లతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బుసాన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. పెట్టుబడులు, నిధుల నిర్వహణ, కన్సల్టింగ్ సేవల ద్వారా స్టార్టప్‌లు, ఎస్ఎంఇలకు మద్దతు ఇచ్చేందుకు బిఎన్ కె వెంచర్ క్యాపిటల్ సంస్థ.. ఎపిలోని ఆర్‌టీఐహెచ్‌లో మెంబర్/మెంటర్‌గా చేరాల్సిందిగా ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి ప్రాజెక్టులైన అమరావతి, పారిశ్రామిక పార్కులు, విద్యుత్ మౌలిక సదుపాయాలు మొదలైన వాటికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్సింగ్ అందించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, నౌకా నిర్మాణం, ఇంధన పరిశ్రమలకు చెందిన క్లయింట్‌లను వారి పెట్టుబడి/ఉత్పత్తి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న అమరావతిలో బిఎన్‌కె ఫైనాన్షియల్ శాఖను ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు.

బిఎన్‌కె ఫైనాన్షియల్ గ్రూప్ ఎండీ లీ క్వాంగ్ జున్, బిఎన్‌కె క్యాపిటల్ సీఈవో సన్ డే జిన్ మాట్లాడుతూ.. బిఎన్‌కె ఫైనాన్షియల్ గ్రూప్‌లో మూడు బ్యాంకులు (బుసాన్, క్యోంగ్నామ్, సేవింగ్స్), బీఎన్‌కే సెక్యూరిటీస్, క్యాపిటల్, అసెట్ మేనేజ్‌మెంట్, క్రెడిట్‌ఇన్ఫర్మేషన్, సిస్టమ్, >>2

## భారత్ వృద్ధిరేటు 6.4%కే పరిమితం

### ఐఎంఎఫ్ వెల్లడి

**న్యూఢిల్లీ,జులై 8:** భారత్ ఆర్థిక వ్యవస్థ 2027 ఆర్థిక సంవత్సరంలో 6.4 శాతం వృద్ధిని నమోదు చేస్తుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఏప్రిల్‌లో ప్రకటించిన 6.5 శాతం అంచనాతో పోలిస్తే ఇది స్వల్పంగా తక్కువ.అయితే 2028 ఆర్థిక సంవత్సరానికి భారత్‌వృద్ధిరేటును 6.7 శాతంగా ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఇది ఏప్రిల్‌లో ప్రకటించిన 6.5 శాతం అంచనాతో పోలిస్తే 20 బేసిస్ పాయింట్లు అధికం.ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటిగా కొనసాగుతుందని ఐఎంఎఫ్ పేర్కొంది. ఈ సందర్భంగా ఐఎంఎఫ్ వరల్డ్ ఎకనామిక్ స్టడీస్ విభాగం చీఫ్ డెనిజ్ ఇగాన్ మాట్లాడుతూ, తాజా ఆర్థిక గణాంకాలు అంచనాలకు మించి మెరుగ్గా ఉండటంతో పాటు, ఏప్రిల్ వరకు నమోదైన హైఫ్రీక్వెన్సీ సూచీలు దేశ ఆర్థిక కార్యకలాపాలు ఆశించిన దానికంటే మెరుగైన స్థితిస్థాపకతను ప్రదర్శించాయని తెలిపారు.



గల్లంతైన మత్స్యకార కుటుంబాలను బుధవారం పరామర్శిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

## గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా

### రూ. 10 లక్షల చెక్కులు అందజేసిన మంత్రి కొల్లు రవీంద్ర

**విశాఖపట్నం, జులై 8 ప్రభాత వార్త:** విశాఖపట్నం తీరంలో జరిగిన బోటు ప్రమాదంలో గల్లంతైన మత్స్యకారులకోసం నేవీ, కోస్ట్ గార్డ్, ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు సంబంధిత శాఖలు గత 72 గంటలుగా నిరంతర గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ వారి ఆచూకీ లభించకపోవడంతో, బాధిత కుటుంబాల పట్ల మానవతా దృక్పథంతో కూటమి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది.ఈ నేపథ్యంలో బుధవారం రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ >>2

# భారీగా పొగాకు కొనుగోళ్లు

### రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాల్సిందే: సిఎం చంద్రబాబు

### టొబాకో బోర్డు వైఖరిపై సిఎం అసంతృప్తి



**అమరావతి, జులై 8,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల్లో నమ్మకం, ధైర్యం కల్పించేలా వెంటనే పొగాకు కొనుగోళ్లు పెద్దఎత్తున జరపాలని, ఇందుకోసం వేలం ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొగాకు కంపెనీలకు స్పష్టం చేశారు. ట్రేడర్లు కొనుగోళ్లు తగ్గించడం సరికాదని, కర్నాటకలో తలెత్తని సమస్య ఎపిలో ఎందుకు ఉత్పన్నం అవుతోందని సిఎం ప్రశ్నించారు. టొబాకో బోర్డు పనితీరుపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు.

రైతులను ఇబ్బందిపెట్టేలా నడుచుకుని కంపెనీలు గుడ్ విల్ పోగొట్టుకోవద్దని, కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలకు మళ్లితే... తలెత్తే పరిస్థితి గురించి పొగాకు కంపెనీలు ఆలోచన చేయాలన్నారు. సచివాలయంలో బుధవారం పొగాకు కొనుగోళ్ల ప్రస్తుత స్థితిపై అధికారులు, ట్రేడర్లతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మొత్తం 28 కంపెనీలు సమర్పించిన ఇండెంట్ వివరాలు, ప్రస్తుతం జరిపిన కొనుగోళ్ల శాతాన్ని సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ఇండెంట్ ఇచ్చి కొనుగోలు చేయకుండా ప్రభుత్వానికి సహకరించకపోతే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కిలోకు రూ.200 తగ్గకుండా, మొత్తం కొనుగోళ్లు జరిపితీరాలన్నారు. ముఖ్యంగా అతిపెద్ద మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు అయిన ఐటిసి లిమిటెడ్, గాడ్ ఫ్రే ఫిలిప్స్ (ఐ) లిమిటెడ్, వీఎస్టీ ఇండస్ట్రీస్ 95.50 మిలియన్ కేజీల పంట కొనుగోళ్లకు ఇండెంట్ ఇవ్వగా... ఇప్పటివరకు కేవలం 17.6 మిలియన్ కేజీల పొగాకు మాత్రమే కొనుగోలు చేయడాన్ని తప్పుబట్టారు. ఈ సీజన్లో ఐదవ సారి ఇదే అంశంపై సమీక్ష నిర్వహించాల్సి వచ్చిందంటే కంపెనీల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రైతులు డిమాండ్‌కు మించి పొగాకు సాగు చేయడం ప్రస్తుత సమస్యకు కారణమని ట్రేడర్లు సిఎంకు వివరించారు. ఇప్పటికే అవసరానికి మించి కొనుగోళ్లు చేశామని... దానికి >>2



# 17 రోడ్లకు పచ్చజెండా

### అటవీశాఖ అభ్యంతరాలతో నిలిచిపోయిన నిర్మాణం

### చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి చొరవతో కదిలిన అనుమతులు

**పోలవరం, జులై 8 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా అటవీ శాఖ అభ్యంతరాలతో 17 రోడ్ల నిర్మాణం నిలిచిపోయి దాదాపు 8 సంవత్సరాలు పూర్తి కావస్తుంది. మొత్తం 17 రోడ్లలో పోలవరం జిల్లాలోని చింతూరు ఐటిడిఎ పరిధిలో 6 రహదారులు ఉన్నాయి. ఈ రహదారుల నిర్మాణం ఆగిపోవడంతో అక్కడ గిరిజనులు పడుతున్న ఇబ్బందులను ప్రభాతవార్త ప్రచురించటంతో, ఆ రహదారుల పరిస్థితిని స్వయంగా పరిశీలించిన చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేయించడానికి ఉన్న ఆటంకాలను తొలగించడం కోసం అనేకసార్లు విశేష కృషి చేయడంతో రహదారుల నిర్మాణానికి కార్యాచరణ ప్రారంభమైంది. ఈ రహదారుల నిర్మాణం ఆవశ్యకత గురించి ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లటంతో రహదారుల నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఇవ్వటానికి అటవీశాఖ సుముఖత వ్యక్తం చేసింది. చింతూరు మండలం సర్వేల నుంచి పేగ వరకు 9 కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని పత్రికల్లో కథనాలు రావడంతో పాటు ఆ ప్రాంతానికి చెందిన గిరిజనులు అనేకసార్లు చింతూరు >>2

## 'సఖి' సెంటర్లతో మహిళలకు భరోసా

### మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

**నెల్లూరు, జులై 8, ప్రభాతవార్త:** సమాజంలో పలు రకాలుగా హింసకుగురైన మహిళలకు సఖి (వన్‌స్టాప్ సెంటర్లు) కేంద్రాలు భరోసాగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్, జాతీయ మహిళా కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరులోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాల లెక్చర్ గ్యాలరీలో 14 సఖి వన్ స్టాప్ కేంద్రాల సిబ్బందికి నిర్వహించిన ట్రామాఇన్‌ఫార్మ్ కేర్, మానసిక ఆరోగ్యం, స్వీయసంరక్షణ, హింసకు గురైన బాధితులకు సమర్థవంతమైన సేవలందించే విధానాలు తదితర అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సును ఆమె ప్రారంభించారు. డా. రాయపాటి శైలజ మాట్లాడుతూ .. ఆపదలో ఉన్న మహిళలకు సఖి (వన్ స్టాప్ సెంటర్)లు చివరి ఆశ్రయ కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఒకే చోట వైద్య సేవలు, న్యాయ సహాయం, పోలీసు సహకారం, ఎఫ్ఐఆర్ నమోదు, కౌన్సిలింగ్ వంటి సమగ్ర సేవలను అందిస్తూ బాధిత మహిళలకు భరోసా కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీలు 4 గ్రేడ్‌లుగా విభజన

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామపంచాయతీల పాలనా సంస్కరణల్లో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 13,351 గ్రామ పంచాయతీలను 4గ్రేడ్‌లుగా వర్గీకరించింది. రూర్బన్ పంచాయతీలు 359, గ్రేడ్1 పంచాయతీలు 3,082, గ్రేడ్2 పంచాయతీలు 3,163, గ్రేడ్3 పంచాయతీలు 6,747లుగా విభజించింది. పారిశుధ్య విభాగం, తాగునీటి సరఫరా విభాగాల ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయించింది. కొత్త సిబ్బంది వేతనాలను పంచాయతీనిధులనుంచే ఖర్చు చేసేలా నిర్ణయంతీసుకుంది. 13,351 గ్రామపంచాయతీలను 4 గ్రేడ్‌లుగా వర్గీకరణ రూర్బన్ పంచాయతీలు 359, గ్రేడ్1 పంచాయ తీలు 3,082 గ్రేడ్ 2 పంచాయతీలు 3,163, గ్రేడ్3 పంచాయతీలు 6,747 విభజిస్తూ నిర్ణయం తీసుకుంది.

వార్త

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.

- మార్షల్

# ప్రజాభిప్రాయానిదే పైచేయి!


ప్రజా జీవితాలను ప్రభావితం చేసే కీలక అంశాలపై తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే అవకాశం ప్రజలకు ఇస్తే అలాంటి సందర్భంలోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని చెప్పుకోవాలి. ఈ మధ్యనే స్విట్జర్లాండ్ ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి ప్రపంచానికే ఆదర్శంగా నిలబడింది. అదేదో సాదాసీదా విషయం కాదు. ఒకవేళ ప్రజలు ఔనన్నా కాదన్నా దాని అమలుకు బోలెడంత తతంగముంది. స్విట్జర్లాండ్ దేశ జనాభాను పది మిలియన్లకే పరిమితం చేయాలన్న ప్రతిపాదనను ప్రజలు తిరస్కరించారు. వలసలను నియంత్రించడం ద్వారా దేశంలోని గృహ సమస్య, రవాణా వ్యవస్థపై పెరుగుతున్న ఒత్తిడి నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల రీత్యా ఈ ప్రతిపాదనపై రిఫరెండం నిర్వహించారు. ఎన్నో అంశాలలో ముడిపడి ఉన్న జనాభా నియంత్రణ విషయంలో స్విస్ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారంటే వారి విజ్ఞతను మెచ్చుకోవాల్సిందే. వలసల నియంత్రణ, దేశీయ వనరుల పరిరక్షణ, మౌలిక సదుపాయాలపై పెరుగుతున్న ఒత్తిడి వంటి అంశాలపై ప్రభావితం చూపే ప్రతిపాదనను జనం గట్టిగా వ్యతిరేకించారు. 55 శాతం మంది వ్యతిరేకంగా 45 శాతం మంది అనుకూలంగా ఓటు వేశారు. ఆర్థికాభివృద్ధికి అవసరమైన నిపుణత కలిగిన విదేశీ కార్మికులు, యూరోపియన్ యూనియన్‌తో ఉన్న ఆర్థిక సంబంధాలు, అంతర్జాతీయ సహకారం వంటి అంశాలను కూడా ప్రజలు పరిగణనలోకి తీసుకుని ఉంటారు. ప్రస్తుతం స్విట్జర్లాండ్‌కు వలసలు ఆగిపోయినట్లు భావించలేము. గృహాల కొరత, పెరుగుతున్న జనాభా ఈ దేశంలో చర్చనీయాంశమే. వలసలపై సమతుల్య విధానాలు, పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి నిర్మాణాత్మక చర్యల ద్వారా పరిష్కారం సాధ్యమని స్విట్జర్లాండ్ ప్రభుత్వం ప్రజలకు సంకేతాలు పంపినట్లుయింది. తాజాగా రైట్‌వింగ్ పార్టీ ఆధ్వర్యంలో 'సస్టైయిన్‌బిలిటీ ఇనీషియేటివ్ ఆధ్వర్యంలో రిఫరెండమ్ నిర్వహించారు. ప్రజాభిప్రాయం స్పష్టంగా ఉన్నందున సరిపోయింది. లేకుంటే స్విట్జర్లాండ్ ప్రభుత్వం బాగా ఆపసోపాలు పడాల్సి ఉండేది. 2050 నాటికి దేశ జనాభా కోటి మార్కులను దాటకుండా రాజ్యాంగ సవరణ చేయాల్సి వచ్చేది. ప్రస్తుతం స్విట్జర్లాండ్ జనాభా సుమారు 91 లక్షలుగా. జనాభా క్రమేపీ పెరుగుతుండే కొద్దీ వలస నిబంధనలు కుటుంబ పునరేకీకరణ వంటి అంశాల్లో నిబంధనలు కఠినతరం చేయాల్సి ఉంటుంది. కోటి జనాభాకు చేరితే యూరోపియన్ యూనియన్‌తో ఉన్న ఆర్థిక స్వేచ్ఛా కదలికలను పునర్నిర్వచించుకోవాల్సి వస్తుంది. వలసల కారణంగా దేశంలో ఇళ్ల కొరత, రవాణా ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణంపై తీవ్ర ఒత్తిడి పెరుగుతున్నందన్న జీవన ప్రమాణాలను కాపాడుకోవడమూ ముఖ్యమే. ఆది నుంచి స్విట్జర్లాండ్ ప్రభుత్వం, పార్లమెంట్, వాణిజ్యవర్గాలు జనాభా పరిమితి ప్రతిపాదనను వ్యతిరేకించాయి. ఈ మార్పులన్నీ దేశ ఆర్థికవ్యవస్థకు భారీ నష్టం చేకూరుస్తుందని, ఫార్మా, టెక్, ఫైనాన్స్ వంటి రంగాల్లో నైపుణ్యం కలిగిన విదేశీ కార్మికులపైనే దేశంఆధారపడి ఉంటుంది. ఒకరకంగా 'స్విస్ బ్రెగ్జిట్'కు దారితీయవచ్చని వారి ఆందోళన. అభివృద్ధి, భద్రత, వలసలు, ఉపాధి వంటి సంక్లిష్ట అంశాలను భావోద్వేగాలతో కాకుండా దీర్ఘకాలిక జాతీయప్రయోజనాల దృష్టి లో కోరినట్లయితే ప్రజలే మంచి తీర్పుఇవ్వగలరని, ప్రస్తుత పరిణామం తేటతెల్లం చేసింది. కొన్ని సవాళ్లను ప్రజాస్వామ్యయుత చర్చలద్వారా సమగ్రంగా పరిష్కరించుకోగలరని స్విస్ ప్రజలు సంకేతమిచ్చారు. ప్రజాస్వామ్యంలో చర్చ, వాదన, విభిన్న అభిప్రాయాలు తప్పవు. ప్రపంచంలోని అనేక దేశాల్లో వలసల అంశం రాజకీయంగా అత్యంత సున్నితమైనదిగానే పరిగణించాలి. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ వంటి దేశాల్లో కూడా వలసలపై తీవ్రమైన ప్రభావితం జరుగుతోంది. భద్రత, ఉపాధి, సంస్కృతి, జాతీయ గుర్తింపు వంటి అంశాలతో ఈ చర్చలు ముడిపడి ఉంటాయి. వేటికైనా ప్రస్తుత పరిస్థితులలో విధాన నిర్ణయాల ద్వారానే సమస్య పరిష్కారం దొరుకుతుంది. ప్రజల్లో ప్రజాస్వామ్యంపై విశ్వాసం, రాజకీయ చైతన్యం, బాధ్యతాయుత నిర్ణయ సామర్థ్యం ఉన్న సందర్భాలలో దేశాలు మరింత బలపడతాయి. స్విట్జర్లాండ్ అంటేనే ఓ విభిన్నత గోచరిస్తుంది. ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఎన్నికలతో ముగిసిపోదు. కీలక విధానాలు, రాజ్యాంగ సవరణలు, పన్నులు, పర్యావరణం, సామాజిక సంక్షేమం, వలసలు వంటి అన్ని అంశాలపై నిర్ణయాలన్నీ ప్రజలే నేరుగా తీర్పు చెప్పడం అలవాటుపడ్డారు. ప్రపంచ రాజకీయాల్లో వలసల సమస్యఎక్కువగా ఉంది. స్విట్జర్లాండ్ జనాభా తక్కువ మందే అయినా అత్యంత అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలో ఒకటి. అందుచేతనే ఇలాంటి ఒత్తిడి తక్షణ మార్పును సూచించలేవు. నైపుణ్య ఆధారిత వలస విధానాన్ని అమలు అన్నిటికీ మేలు. స్విస్ ప్రజలు స్థానిక ప్రయోజనాలను కాపాడుకుంటూనే ప్రపంచీకరణ వలన కలిగిన ప్రయోజనాలను కూడా అంగీ కరించడం విశేషం. వలసలు, ఆర్థిక వ్యవస్థ, జాతీయ గుర్తింపు మధ్య నలిగిపోతున్న అన్ని అభివృద్ధి చెందిన దేశాలకూ ఈ తీర్పు వర్తిస్తుంది. 2002లో యూరోపియన్ యూనియన్‌లో ఒప్పందం తర్వాత జనాభా 25శాతం పెరిగింది. ఇందులో 28 శాతం విదేశీయులున్నారంటే వలసల ఒత్తిడి ఏమేరకు ఉన్నదో అర్థమౌతుంది. స్విట్జర్లాండ్ అనగానే వృద్ధుల దేశం. జనాభా ఇంకా పెరిగితే ప్రభుత్వం నుంచి తాము పొందే సౌకర్యాలపై వేటు పడుతుందనే భయంతో ఈ ఓటింగ్ ఈ మేరకు వచ్చిందనుకోవాలి. పట్టణ ప్రాంతాలు, ఫ్రెంచి కాంటన్లు 70 మంది ఈ ప్రతిపాదనను వ్యతిరేకించినవారిలో ఉన్నారు. కోటి జనాభా పరిమితితో యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందాన్ని తెంచుకోవడమంటే ఆత్మహత్యసదృశ్యమే అవుతుంది.

ఆత్మవిశ్వాసం లేకపోవడమే మన అపజయా లెన్నింటికో ప్రధాన కారణం.



సి.బావే

అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.



వి.జాన్సన్

# ప్రజావాక్కు



### గల్ఫ్ దేశాల్లో భారతీయ మహిళల ఇక్కట్లు!

ఈమధ్య కాలంలో ఉభయగోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర జిల్లాల నుండి పొట్ట కూటి కోసం, తమ కుటుంబాన్ని పోషించకోవడం కోసంఎందరో గ్రామీణ మహిళలు స్థానిక ఏజెంట్ల మాటలు నమ్మి, నకిలీవీసాలతో సౌదీ అరేబియా, దుబాయ్, బహ్రెయిన్ తదితర గల్ఫ్ దేశాలకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడి యజమానులు ఏ మాత్రం మానవత్వం చూపకుండా భారతీయ మహిళల చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నట్లు పత్రికల్లో ఎక్కువగా కథనాలువస్తున్నాయి. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతమంత్రినారా లోకేష్‌చొరవతో అక్కడ ఇబ్బందిపడుతున్న కొందరు మహిళలకువిముక్తి కలిగించి స్వదేశానికి తిరిగి వచ్చే ఏర్పాట్లు చేసినట్లుగా కూడా పత్రికల్లో కథనాలు వచ్చాయి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏజెంట్లను కట్టడిచేసి, సామాన్య ప్రజల జీవన, ఆర్థిక స్థితిగతులు మారేలా చర్యలు చేపట్టాలి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### మతోన్మాదం రెచ్చగొట్టే వారిపై చర్యలు తీసుకోవాలి

తాజ్ మహల్ కింద శివాలయం ఉందని ఎవరూ కోర్టులో కేసు వేశారు. అంటే దీన్ని పడగొట్టి మరల శివాలయం నిర్మించాలనా! బుద్ధిలేని ఆలోచన. దేశంలో 1947 ఆగస్టు 15 నాటికి పురాతన కట్టడాలు ఎలా ఉన్నాయో వాటిని అలాగే ఉంచాలని రాజ్యాంగం చెప్తుంది. వాటికింద ఏమి ఉన్నాయో అవసరంలేదు. శంకరాచార్యుడు ఆనాటి రాజులను ఆకట్టుకొని, బౌద్ధాన్ని నాశనంచేసి వాటి శిథిలాలపై హిందూ దేవుళ్ళ ఆలయాలు నిర్మించాడు. ఆపదమొక్కులవానిగా పేరుగాంచిన తిరుపతి వెంకన్న విగ్రహం ఒక ప్పటిజైనవిగ్రహమని, తరువాతవీరభద్రుని విగ్రహంగాను, రామానుజుని కాలంలో వేంకటేశ్వరుని గాను మారిందని " ది హిస్టరీ ఆఫ్ సౌత్ ఇండియన్ టెంపుల్స్ 'లో ప్రముఖ చరిత్ర కారుడు స్పష్టంగా వ్రాశాడు.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### ఫసల్ బీమా యోజన అమలు చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా అత్యల్ప వర్షపాత నమోదు, ఎల్నినో ప్రభావం దృశ్య వర్షా ఆధారిత పంట దిగుబడి చాలా తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉంది. రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాద ఉంది. కావున రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేస్తే రైతులకు కొంతైనా మేలు జరిగే అవకాశం ఉంది.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### ఇవి బస్సులతో ప్రమాదం

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) ఇటీవల మరోసారి అగ్నిప్రమాదానికి గురైన జేబీఎం ఎలక్ట్రిక్ బస్సులను తాత్కాలికంగాసేవల నుంచి ఉపసంహరించుకోవడం సమయోచిత నిర్ణయం. ప్రయాణికుల భద్రత కంటే ముఖ్యమైనది మరొకటి లేదు. విద్యుత్ బస్సులు పర్యావరణ పరిరక్షణకు, కాలుష్యనియంత్రణకు ఉపయోగపడుతున్నప్పటికీ, తరచూ చోటుచేసుకుంటున్న బ్యాటరీ సంబంధిత అగ్నిప్రమాదాలు ప్రజల్లోఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఘటనలు ఆధునిక సాంకేతికతలో నాణ్యతా ప్రమాణాలు, థర్మల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థల పనితీరు, భద్రతా పరీక్షల విశ్వసనీయతపై మరింత లోతైనపరిశీలన అవసరాన్ని సూచిస్తున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల్లో బ్యాటరీల నాణ్యత, ఉష్ణ నియంత్రణ వ్యవస్థ, అత్యవసర భద్రతా పరికరాలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. కేవలంఅగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేయడం మాత్రమే సరిపోదు. ప్రమాదాలకు దారితీసే మూల కారణాలను గుర్తించి వాటిని శాశ్వతంగా నివారించే చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం నిపుణుల కమిటీతో పాటు ప్రముఖశాస్త్రీయ సంస్థలసహకారంతో జరుగుతున్న విచారణను వేగవంతం చేసి, దాని ఫలితాలను ప్రజలకు పారదర్శకంగా వెల్లడించడం అవసరం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పెరుగుతున్న లింగ వివక్ష

భారతదేశంలో ఆర్థిక, సాంకేతిక రంగాలు వృద్ధి చెందుతున్నప్పటికీ లింగవివక్ష రూపం మార్చుకుని కొనసాగుతోంది. క్షేత్ర స్థాయి పరిశీలనలు భిన్నమైన వాస్తవాలను చూపుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో సాంప్రదాయక పురుషాధిక్య ధోరణులు, బాల్యవివాహాలు, చదువు ఆపివేయడం వంటి సమస్యలు ఉన్నాయి. వ్యవసాయరంగంలో సమానంగా శ్రమిస్తున్నప్పటికీ మహిళా కూలీలకు తక్కువ వేతనాలు ఇస్తున్నారు. భూమిపై యాజమాన్య హక్కులు లేకపోవడం వల్ల మహిళలు ఆర్థిక స్వయంప్రతిపత్తి సాధించలేకపోతున్నారు.

- ఎన్.రామారావు, నల్గొండజిల్లా

### రైతులకు ఆసరా కల్పించాలి

ఈ సీజన్లో తెలంగాణలో ఎక్కువ మొత్తంలో పూడిక తీత పనులు జరుగుతున్నాయి. తెలంగాణ గ్రామీణా ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణలోను తెలంగాణ వ్యవసాయంలో ఉత్పత్తి ఉత్పాదకతను పెంచడంలో పూడిక తీత పనులు ఉపయోగపడుతాయి. పభుత్వం దృష్టిపెట్టాలి. ఎక్కువ పంటలు ఉపాధి హామీ కింద వచ్చేట్టు చూసి రైతులకు ఎంతో కొంత ఆసరా కల్పించాలి.

- బి. అవినాష్, జనగామ

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విద్యార్థుల్లో విదేశీవిద్యపై తగ్గుతున్న మోజు

*విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, కఠినమైన వీసా నిబంధనలు, అధిక ఖర్చుల కారణంగా కోవిడ్19 తరువాత విదేశాలకు వెళ్లేవారి సంఖ్య తగ్గిందని ఇటీవలి గణాంకాలుసూచిస్తున్నాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, గత రెండేళ్లలో విదేశాలకువెళ్లే భారతీయ విద్యార్థులసంఖ్య 31శాతం తగ్గింది. 2023లో 9.08లక్షలుగా ఉన్న ఈ సంఖ్య 2025నాటికి 6.26లక్షలకు పడిపోయింది. కెనడా, ఆస్ట్రేలియా, యూకే, అమెరికాలో కఠినమైన వీసా నిబంధనలు, పెరుగుతున్న ఖర్చులే ఈ తగ్గుదలకు కారణం. అమెరికా, యూరో పియన్ యూనియన్ ఆర్థిక సవాళ్లు, ఏఐ కారణంగా ఏర్పడుతున్న ఉద్యోగాల అనిశ్చితి, వలస వ్యతిరేక ఉద్యమాలు మేధో వలసల తిరోగమనానికి ఉత్ప్రేరకంగా మారే అవకాశం లేకపోలేదు.*



యేచన్ చంద్ర శేఖర్

కొన్ని శతాబ్దాల క్రితం వరకు కూడా భారత్ ప్రపంచ జ్ఞాన కేంద్రంగా గుర్తింపు పొందింది. వాణిజ్యం, ఆధ్యాత్మికత, గణితం, తత్వశాస్త్రం వంటి రంగాలలో దీని చారిత్రక ప్రభావం బాగా విస్తరించడంతో ప్రపంచవ్యాప్తంగా పండితులు ఇక్కడి ప్రాచీన విద్యా కేంద్రాలకు ఆకర్షితులయ్యారు. ఐరోపాలో ఆధునిక విశ్వవిద్యాలయాలు స్థాపించబడటానికి చాలా ముందు, ప్రాచీన భారతదేశం ప్రపంచ విజ్ఞాన కేంద్రంగా విలసిల్లడంతో వేలాది మంది విదేశీయులు భారత ఉపఖండంలో చదువుకోవడానికి వచ్చేవారు. ప్రత్యేకించి తత్వశాస్త్రం, వైద్యం, ఖగోళ శాస్త్రాలను నేర్చుకోవడానికి పండితులు ప్రమాదకరమైన భూ, సముద్ర మార్గాల గుండా ఇక్కడికి వచ్చేవారు. మారిన కాలమాన పరిస్థితుల కారణంగా 1990ల చివరి నుండి 2010ల మధ్య వరకు భారతదేశం నుండి మేధో వలసలు (బ్రెయిన్ డ్రైన్) అధికమయ్యాయి. స్వదేశంలో అవకాశాల లేమితో భారీ సంఖ్యలో ఇంజనీర్లు, వైద్యులు, ఐటీ నిపుణులు విదేశాలకు తరలివెళ్లారు. అమెరికాలో సరళీకృత హెచ్1బి వీసా విధానాలు, ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగం విస్తరించడం ఈ వలసలకు ప్రధాన కారణం. అయితే 'వికసిత్ భారత్' లక్ష్యంగా భారతదేశాన్ని మరోసారి తిరిగివిశ్వగురువు స్థానంలో నిలబెట్టాలన్న కృతనిశ్చయంతో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం విదేశాల్లో ఉన్న అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులు, వృత్తి నిపుణులను తిరిగి భారతదేశానికి రప్పించేందుకు ప్రత్యేక కృషి చేస్తోంది. భారతదేశం నుండి మేధో వలస 1960, 1970వ దశాబ్దాలలో బాగా ఊపందుకుంది. మొదట్లో స్వల్ప సంఖ్యలో శాస్త్రవేత్తలు, వైద్యులు, ఇంజినీర్లతో మొదలైన వలసలు, తరువాత ప్రపంచవ్యాప్తంగా అత్యంత నైపుణ్యంగల శ్రామికులకు డిమాండ్ పెరగడంతో మరింత వేగవంతమైంది. ఈ సామూహిక వలసలకు కారణాలు విదేశీ అవకాశాలు ప్రధానంగా దోహదమయ్యాయి. 1960 నుండి 1980 దశకాలలో భారతదేశంలో జటిలమైన లైసెన్స్ విధానాలు, నియంత్రణతో పాటు పెట్టుబడిదారుల అనుకూల విధానాలు లేకపోవడంతో ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో, పరిమిత దేశీయ ఉద్యోగావకాశాలు ఉండేవి. ఆ సమయంలో మౌలిక సదుపాయాల కొరత కూడా ఉండేది. పరిశోధన, అభివృద్ధి కోసం తక్కువ బడ్జెట్ కేటాయింపులు, అగ్రశ్రేణి సౌకర్యాల కొరత స్వదేశానికి తిరిగిరావాలనుకునే పారిశ్రామికవేత్తలను, శాస్త్రవేత్తలను తీవ్రంగా నిరాశపరిచింది. అదే సమయంలో సబ్సిడీ విద్యలో అసమతుల్యత కారణంగా ఐఐటీలు, ఎయిమ్స్ వంటి అత్యంత పోటీతత్వ సంస్థలు ప్రపంచ స్థాయి నిపుణులను తయారు చేసినప్పటికీ, వారి సేవలను దేశీయంగా వినియోగించుకోవడంలో మాత్రంచతికిలబడ్డాయి. సహజంగానే నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులు మెరుగైన జీతం, విలాసవంతమైన జీవనశైలి కోసం అభివృద్ధి చెందిన దేశాలు, ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్‌కింగ్‌డమ్ కెనడాకు వలసపోయారు. అంతేకాకుండా, పాశ్చాత్య దేశాలలోని అనుకూలమైన వలస చట్టాలు, దేశీయ కొరతను పూరించడానికి విద్యావంతులైన, ఆంగ్లం మాట్లాడడంతో పాటు కష్టపడేతత్తం గల భారతీయ నిపుణులకు అవకాశాలు మెండుగా ఉండడం, కూడా వలసలను బాగా ప్రోత్సహించాయి. గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల ప్రయాణాలు, అనాదిగా కొనసాగుతున్న మేధో వలస ధోరణికి చక్కటి ఉదాహరణలు. భారతీయ నిపుణులు ప్రపంచ ప్రతిభా రంగంలో ఆధిపత్యం చెలాయిస్తూ కీలక



ఆర్థిక వ్యవస్థలలో స్థానిక ఉద్యోగుల కంటే అధిక మధ్యస్థ జీతాలను పొందుతున్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్, ఫైనాన్స్, ఆరోగ్య సంరక్షణ రంగాలలో భారీ ప్రతిభ కొరత కారణంగా, ప్రపంచ ప్రధాన కేంద్రాలలో భారతీయ నైపుణ్యంపై ఎక్కువగా ఆధారపడుతోంది. అమెరికాలో అధిక వేతనాలకు అవకాశంగల స్టెమ్, కార్పొరేట్ ఉద్యోగాలలో భారతీయులు ఆధిపత్యం చెలాయిస్తూ అమెరికా పౌరులకంటే 10 వేలు అధికంగా సగటున లక్షా నలభై వేల డాలర్లు సంపాదిస్తున్నారు. టెక్, సెమీకండక్టర్లు, ఏఐ రంగాలలో భారతీయులు విశేషంగా రాణిస్తున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లో కూడా భారతదేశానికి చెందిన స్కిల్డ్ వర్కర్ వీసా హోల్డర్లు స్థానికుల కంటే గణనీయంగా యేడాదికి సగటున 96,000 పౌండ్లు సంపాదిస్తున్నారు. జర్మనీలో ఆపర్చునిటీ కార్డ్ (ఛాన్సెన్‌కార్టె) వంటి కార్యక్రమాల ద్వారా భారీగా ప్రయోజనం పొందుతూ, భారతీయులు ఆటోమోటివ్, మెకానికల్ ఇంజినీరింగ్‌తో పాటు డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాలలో కీలకంగా రాణిస్తున్నారు. పన్ను రహిత సంపాదన సామీప్యత కారణంగా యుఏఇలో భారతీయులు ఫైనాన్స్, టెలికమ్యూనికేషన్స్, క్లౌడ్ టెక్నాలజీస్ రంగాలలో రాణిస్తున్నారు. కెనడా, ఆస్ట్రేలియాలో నిరంతరం కొరత ఉండే హెల్త్‌కేర్, ఐటి రంగాలలో భారతీయులు పాయింట్ల ఆధారిత ఎక్స్‌ప్రెస్ ఎంట్రీ, స్కిల్డ్ పిఆర్ కార్యక్రమాల ద్వారా వలసపోతున్నారు. భారతదేశాన్ని దీర్ఘకాలంగా పీడిస్తున్న ఈ మేధో వలసను అరికట్టడంతో పాటు దానిని దేశాభివృద్ధికి దోహదపడే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోంది. ప్రపంచంలోని ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలు, ప్రయోగశాలలు, పరిశోధనా సంస్థలలో సేవలందిస్తున్న భారతీయ సంతతికి చెందిన ప్రతిభావంతులైన పరిశోధకులు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులువృత్తి నిపుణులను, భారతదేశంలోని కీలకప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలు, జాతీయ ప్రయోగశాలలుపరిశోధనా కేంద్రాలతో కలిసి పరిశోధనలు చేయడానికి ఆహ్వానిస్తోంది. ఈ ప్రత్యేక చొరవకింద, విద్యా మంత్రిత్వ శాఖ ప్రధాన మంత్రి పరిశోధన పీఠం పథకం 2026" (ప్రైమ్ మినిస్టర్ రీసెర్చ్ ఛైర్ స్కీం 2026) కోసం 13 ప్రాధాన్యతా రంగాలను గుర్తించి దరఖాస్తులను ఆహ్వానించింది. 2026-27 నుండి 2030-31 వరకు 5సంవత్సరాల పాటు రూపొందించబడిన ఈ కార్యక్రమానికి రూ.200 కోట్ల బడ్జెట్ కేటాయించబడింది. ఫెలోషిప్‌లు, పరిశోధన గ్రాంట్లు, పునరావాస ఖర్చులుసంస్థాగత నిర్వహణ ఖర్చులను భరించడానికి ఈ ప్యాకేజీలు మూడు శ్రేణుల వర్గాలుగా రూపొందించబడ్డాయి. యంగ్ రీసెర్చ్ ఫెలోస్ రూ.4 కోట్ల వరకు, సీనియర్‌రీసెర్చ్ ఫెలోస్ రూ.6.50 కోట్ల వరకు, రీసెర్చ్ చైర్స్ రూ.14 కోట్ల వరకు పొందవచ్చు. స్వదేశానికి తిరిగివచ్చే నిపుణులకుఇక్కడ జీతభత్యాలు, పరిశోధనా మౌలిక సదుపాయాలు, పని చేసే స్వేచ్ఛ వంటివి ఏమి లభిస్తున్నాయనేది కీలకంగా మారనుంది. ప్రపంచ శాస్త్రీయ ప్రతిభకు భారతదేశం ఎంత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుతుందో ఈ అంశాలు నిర్ణయిస్తాయి. విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, కఠినమైన వీసా నిబంధనలు, అధిక ఖర్చుల కారణంగా కోవిడ్19 తరువాత విదేశాలకు వెళ్లేవారి సంఖ్య తగ్గిందని ఇటీవలి గణాంకాలుసూచిస్తున్నాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, గత రెండేళ్లలో విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థులసంఖ్య 31శాతం తగ్గింది. 2023లో 9.08 లక్షలుగా ఉన్న ఈసంఖ్య 2025 నాటికి 6.26 లక్షలకు పడిపోయింది. కెనడా, ఆస్ట్రేలియా, యూకే, అమెరికాలో కఠినమైన వీసా నిబంధనలు, పెరుగుతున్న ఖర్చులే ఈ తగ్గుదలకు కారణం. అమెరికా, యూరోపియన్ యూనియన్ ఆర్థిక సవాళ్లు, ఏఐ కారణంగా ఏర్పడుతున్న ఉద్యోగాల అనిశ్చితి, వలస వ్యతిరేక ఉద్యమాలు మేధో వలసల తిరోగమనానికి ఉత్ప్రేరకంగా మారే అవకాశం లేకపోలేదు. ●

# ఎల్‌నినో ప్రభావం ఆహార ధాన్యాల ఉత్పత్తిపై పడనుందా?

జి. సత్యనారాయణరాజు

ప్రస్తుతం వాతావరణ శాస్త్రవేత్తలు, అంతర్జాతీయ వాతావరణ సంస్థలు ఎల్‌నినో గురించే తీవ్రంగా ఆందోళన చెందుతున్నాయి. 2026మధ్య నాటికి పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు చాలా వేగంగా పెరుగుతుండటంతో, ఈ ఏడాది సాధారణ ఎల్‌నినో కంటే ప్రమాదకరమైన 'సూపర్ ఎల్‌నినో'అంటే అత్యంత బలమైన ఎల్‌నినో ఏర్పడే అవకాశాలు 60శాతం పైగా ఉన్నాయని ప్రపంచ వాతావరణ సంస్థ, అమెరికాకు చెందిన ఎన్ఒఎఎ హెచ్చరిస్తున్నాయి. పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రత సగటు కంటే 2లేదా అంతకంటే ఎక్కువ పెరిగితే దానిని 'సూపర్ ఎల్‌నినో' లేదా 'వెరీ స్ట్రాంగ్ ఎల్‌నినో' అని పిలుస్తారు. గత 140 ఏళ్లలోనే ఇది అత్యంత శక్తివంతమైనదిగా మారే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. సూపర్ ఎల్‌నినో వల్ల ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయి వేడి రానుంది. ఇప్పటికే గ్లోబల్ వార్మింగ్ వల్ల భూమి వేడెక్కుతోంది. దీనికి సూపర్ ఎల్‌నినో తోడైతే, 2026 ద్వితీయార్థం, 2027 ప్రారంభంలో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు మునుపెన్నడూ లేని విధంగా పెరిగిపోయి, తీవ్రమైన హీట్‌వేవ్స్ వీస్తాయి. సాధారణ ఎల్‌నినో వస్తేనే భారత్‌లో వర్షాలు తగ్గుతాయి. అదే సూపర్ ఎల్‌నినో వస్తే రుతుపవనాలు పూర్తిగా బలహీనపడి, దేశంలోని కేంద్ర, ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో తీవ్రమైన కరువు ఏర్పడే ప్రమాదం ఉంది. ఆస్ట్రేలియా, ఇండోనేషియా, అమెజాన్ అడవుల్లో పిడుగులు, అడవి మంటలు పెరిగే అవకాశం ఉంది. అలాగే భారత్‌తోపాటు ఆసియాదేశాలలో వ్యవసాయ దిగుబడులు దారుణంగా పడిపోయి ఆహారకొరత ఏర్పడవచ్చు. ఎల్‌నినోవల్ల ఒకవైపు కరవువస్తే, మరోవైపు తూర్పుఆఫ్రికా, అమెరికాలోని కొన్ని ప్రాంతాలు, పెరూ, ఈక్వెడార్ వంటి దేశాలలో అసాధారణ భారీవర్షాలు, వినాశకరమైన వరదలు ముంచెత్తుతుంటాయి. పసిఫిక్ మహాసముద్రంలో గాలి దిశలు వేగంగా మారుతున్నాయి. అక్కడ ఏర్పడిన కొన్ని అసాధారణ తుఫానుల వల్ల వేడి నీరు తూర్పు వైపునకు నెట్టబడుతోంది. దీనివల్ల ఎల్‌నినో తీవ్రత రోజురోజుకూ బలపడుతోంది. వాతావరణ నిపుణుల ప్రకారం రాబోయే ఆగస్టు, నవంబర్ అత్యంత కీలకంగా భావిస్తున్నారు. ఈ సూపర్ ఎల్‌నినో గనుక పూర్తిస్థాయిలో విజృంభిస్తేప్రపంచ ఆర్థికవ్యవస్థ, వ్యవసాయ రంగంపై దీని ప్రభావం చాలా కాలం పాటు ఉంటుందని ఆహార నిపుణులు ఆందోళనకు గురవుతున్నారు. ఎల్‌నినో ప్రభావం భారత ఆహార ఉత్పత్తి రంగంపై ఖచ్చితంగా పడనుంది. భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం అంటే దాదాపు 92శాతం వరకూ నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తం ఆహారఉత్పత్తిలో దాదాపు 40ఖరీఫ్ సీజన్ నుంచే వస్తుంది. వర్షాలు సకాలంలో పడకపోతే, లేదా తక్కువగా ఉంటే ప్రధాన ఖరీఫ్‌పంటలైన వరి, పప్పుధాన్యాలు, సోయాబీన్, జొన్నలు, మొక్కజొన్న, పత్తిసాగుపై తీవ్రప్రభావం పడుతుంది. అదిరాబోయే రోజుల్లో ఆహార సంక్షోభానికి కారణం అవుతుంది. వర్షాలు తక్కువగా పడటంవల్ల నదులు, డ్యామ్‌లలో నీటి మట్టాలు పడిపోతాయి. ఇప్పుడు వర్షాలు పడకపోతే చాలామటుకు రిజర్వాయర్లు డెడ్ స్టోరేజీకి చేరవచ్చు. రిజర్వాయర్ల నుంచి ఉత్పత్తిఅయ్యే విద్యుత్ కూడా తగ్గుతుంది. ఖరీఫ్ ముగిసిన తర్వాత వచ్చే రబీ సీజన్‌లో పండించే గోధుమలు, శనగలు, ఆవాలు వంటి పంటలకు జలాశయాల్లోని నీరే ప్రధాన ఆధారం. ఎల్‌నినో ప్రభావంతో జలాశయాలు ఎండిపోతే రబీ పంటల దిగుబడి కూడా తగ్గుతుంది. వర్షాలు కురవకుండా, ఎండలు ఎక్కువగా ఉంటే భూగర్భ జలమట్టం వేగంగా పడిపోతుంది. ఆహార ఉత్పత్తి తగ్గితే మార్కెట్‌లో డిమాండ్‌కు సరిపడా సరఫరా ఉండదు. దీనివల్ల బియ్యం, పప్పులు, వంటనూనెల ధరలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉంది. ఇది సామాన్యుల బడ్జెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. భారతదేశం పెట్రోల్‌లో ఇథనాల్ బ్లెండింగ్ లక్ష్యాల కోసం చెరకు, మొక్కజొన్న, విరిగిన బియ్యాన్ని ఎక్కువగా ఉపయోగిస్తోంది. ఎల్‌నినో వల్ల చెరకు, మొక్కజొన్న దిగుబడి తగ్గితే, ప్రభుత్వం ఇంధనం కంటే దేశ ఆహార భద్రతకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. దీనివల్ల ఇథనాల్ ఉత్పత్తి వ్యూహాలు మారవచ్చు. తక్కువ నీటితో పండే చిరుధాన్యాల సాగు, బిందు సేద్యం ముందస్తు నీటి యాజమాన్య పద్ధతుల ద్వారా ఈ నష్టాన్ని కొంతవరకు తగ్గించవచ్చు. ●

# బాల్య వివాహాలు సమాజానికి సవాళ్లు!

మేకిరి దామోదర్

సమాజం ఎంత ఆధునికమవుతున్నా, విద్యా ప్రమాణాలు పెరుగుతున్నా, సాంకేతికంగా ప్రపంచంతో పోటీ పడుతున్నా కుటుంబ వ్యవస్థను ప్రభావితం చేసే రెండు విరుద్ధ ధోరణులు ఇంకా మన ముందే నిలిచి ఉన్నాయి. ఒకవైపు చట్టాన్ని ధిక్కరించి జరుగుతున్న బాల్య వివాహాలు, మరోవైపు కెరీర్, ఆర్థిక స్థిరత్వం, వ్యక్తిగత లక్ష్యాల పేరుతో వివాహాలు, సంతానాన్ని మితిమీరిన స్థాయిలో వాయిదా వేయడం. ఈరెండు ధోరణులు వ్యక్తిగత జీవితాలనే కాదు, రేపటి తరాల ఆరోగ్యం, కుటుంబ బంధాలు, జనాభా నిర్మాణం, సామాజిక స్థిరత్వంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అందుకే ఈ సమస్యను భావోద్వేగాలతో కాకుండా శాస్త్రీయ, సామాజిక, ఆరోగ్యపరమైన దృక్పథంతో చూడాల్సిన అవసరం ఉంది. చట్టం ప్రకారం అమ్మాయికి కనీస వివాహ వయస్సు 18సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు. అయినప్పటికీ దేశంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ బాల్య వివాహాలు కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర గణాంకాల శాఖ విడుదల చేసిన 2019-21 సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా 23.3 శాతం మంది బాలికలు 18సం॥రాలు నిండక ముందే వివాహ బంధంలోకి అడుగు పెడుతున్నారు. పశ్చిమ బెంగాల్ (41.6 ), బీహార్ (40.8) అత్యధిక శాతంతో ముందుండగా, ఆంధ్రప్రదేశ్ (29.3) ఏడు, తెలంగాణ (23.5 ) ఎనిమిదో స్థానాల్లో ఉన్నాయి. జమ్మూ-కాశ్మీర్‌లో ఈ శాతం అత్యల్పంగా నమోదైంది. అబ్బాయిల పరిస్థితి కూడా భిన్నంగా లేదు. దేశవ్యాప్తంగా 17.7 శాతం మంది అబ్బాయిలు 21 సంవత్సరాలు నిండక ముందే వివాహం చేసుకుంటున్నారు. బీహార్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ అగ్రస్థానాల్లో ఉండగా తెలంగాణలో 16.3 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 14.5 శాతం నమోదైంది. ఈ గణాంకాలు అభివృద్ధి చెందుతున్న దేశానికి ఏమాత్రం శుభసూచకాలు కావు. బాల్య వివాహాల వెనుక అనేక సామాజిక, ఆర్థిక కారణాలున్నాయి. పేదరికం, ఆర్థిక ఇబ్బందులు, అమ్మాయి భద్రతపై తల్లిదండ్రుల ఆందోళన చదువు మధ్యలో మానేయడం, సంప్రదాయాలు, మూఢనమ్మకాలు, కట్న భయం, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపం. ప్రేమ వ్యవహారాల భయంతో తొందరపాటు నిర్ణయాలు. ఈ కారణాలన్నీ కలిసొచ్చి బాల్య వివాహాలకు దారితీస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. బాల్య వివాహాలు అధికంగా జరిగే గ్రామాల్లో వేలాది అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. 2025-26 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,600 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, 1,299 బాల్య వివాహాలను అధికారులు అడ్డుకున్నారు. అంటే రోజుకు సగటున ముగ్గురు చిన్నారులను బాల్య వివాహాలబారిన పడకుండా రక్షించినట్లే. కొన్ని జిల్లాల్లో బాల్య వివాహాల



శాతం తక్కువగా ఉన్నప్పటికీ, హెల్ప్‌లైన్‌కు ఎక్కువ ఫిర్యాదులు రావడం ప్రజల్లో అవగాహన పెరుగుతోందనే సానుకూల సంకేతం. బాల్య వివాహం కేవలం చట్టవిరుద్ధ చర్య మాత్రమే కాదు; అది ఒక చిన్నారి జీవితాన్ని అనేక కోణాల్లో ప్రభావితం చేస్తుంది. చదువు మధ్యలో ఆగిపోవడం, ఉపాధి అవకాశాలు కోల్పోవడం, ఆర్థికంగా ఆధారపడే పరిస్థితి, చిన్న వయసులో గర్భధారణ, రక్తహీనత, పోషకాహార లోపం, ప్రసవ సమయంలో ప్రాణాపాయం, శిశు మరణాల ప్రమాదం, కుటుంబ హింసకు గురయ్యే అవకాశాలు పెరగడం వంటి అనేక సమస్యలు ఎదురవుతాయి. ఒక బాల్య వివాహం..ఒక తరం భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయంగా మారుతుంది. ఇప్పటి యువతలో మరో కొత్త సామాజిక ధోరణి వేగంగా పెరుగుతోంది. ఉన్నత చదువులు, విదేశీ ఉద్యోగాలు, కెరీర్, ఆర్థిక స్థిరత్వం, స్వేచ్ఛాయుత జీవనం వంటి కారణాలతో వివాహాలను సంవత్సరాల తరబడి వాయిదా వేస్తున్నారు. వివాహం అయిన తర్వాత కూడా పిల్లలను కనడానికి చాలాకాలం వేచి చూస్తున్నారు. 'ఇంకా సమయం ఉంది' అనే భావనతో తీసుకునే నిర్ణయాలు కొన్నిసార్లు జీవితాంతం బాధను మిగులుస్తున్నాయి. నేడు దేశ వ్యాప్తంగా సంతానలేమి చికిత్సా కేంద్రాలు, ఐవీఎఫ్ కేంద్రాల సంఖ్య వేగంగా పెరుగుతోంది. దీనికి ఆధునిక వైద్యం అభివృద్ధి ఒక కారణమైతే, ఆలస్య వివాహాలు, ఆలస్య గర్భధారణలు మరో ప్రధానకారణమని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా మహిళల్లో 35సంవత్సరాల తర్వాత గర్భధారణ అవకాశాలు తగ్గడం, గర్భస్రావాల ప్రమాదం పెరగడం, ఇతర ఆరోగ్య సమస్యలు రావడం శాస్త్రీయంగా నిరూపితమైన అంశాలు. పురుషుల్లో కూడా వయస్సు, ఒత్తిడి, జీవనశైలి ప్రభావం సంతానోత్పత్తిపై ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. ఆధునిక జీవనశైలి కూడా కుటుంబ జీవితాన్ని ప్రభావితం చేస్తోంది. అధిక ఒత్తిడి, నిద్రలేమి, జంక్‌ఫుడ్, వ్యాయామం, లేకపోవడం, ఊబకాయం, ధూమపానం, మద్యపానం, వాయు కాలుష్యం, డిజిటల్ జీవనశైలి, ఇవన్నీ కలిసి యువత ఆరోగ్యాన్ని, భవిష్యత్ సంతాన అవకాశాలను ప్రభావితం చేస్తున్నాయి. సమతుల్య జీవన ప్రణాళిక అవసరం కెరీర్ అవసరం. ఆర్థిక స్వావలంబన అవసరం. జీవితంలో ప్రతి దశకు ఒక ప్రాధాన్యం ఉంటుంది. చదువు, ఉద్యోగం, వివాహం, కుటుంబం వీటన్నింటి మధ్య సమతుల్యత ఉండాలి. బాల్య వివాహాలను నిర్మూలించడంలో ప్రభుత్వయంత్రాంగం మాత్రమే కాదు, గ్రామపంచాయతీలు, పాఠశాలలు, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, మీడియా, ముఖ్యంగా తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి. ప్రతి బాలిక పాఠశాలలో ఉండాలి. ప్రతి యువకుడు, యువతి వివాహంపై శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలి. కుటుంబ ప్రణాళికపై సరైన సమాచారం అందుబాటులో ఉండాలి. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దేశం ఎన్నో విజయాలు సాధిస్తున్న ఈ కాలంలో, ఒకవైపు బాల్య వివాహాలు, మరోవైపు అతిగా ఆలస్యమయ్యే వివాహాలు సమాజానికి రెండు విభిన్న దిశలనుంచి సవాళ్లు విసురుతు న్నాయి. బాల్య వివాహం జీవితాన్ని దెబ్బతీస్తే, అతిగా ఆలస్యమయ్యే వివాహం కూడా అనేక సందర్భాల్లో కుటుంబ ఆశయాలను సంక్లిష్టం చేయగలదు. సమతుల్యమైన నిర్ణయాలే ఆరోగ్యకరమైన కుటుంబాలకు, బలమైన సమాజానికి, భవిష్యత్ తరాలకు నిజమైన భరోసా. ●

# దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ క్లస్టర్‌లో పెట్టుబడులు పెట్టండి



- ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుతో కలిసి పనిచేసేందుకు ముందుకు రండి
- కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత తూర్పుతీరంలో మారిటైమ్ వ్యాపారానికి ఆంధ్రప్రదేశ్ అత్యంత అనుకూలమైన ప్రాంతం. 1053 కి.మీ.ల సుదూర తీరప్రాంతం కలిగి ఉంది. ఒక మేజర్, 5 నాన్ మేజర్ ఆపరేషనల్ పోర్టుల ద్వారా ప్రతిఏటా 330 మిలియన్ టన్నులకు పైగా సరుకుల రవాణా జరుగుతోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. కొరియా మెరైన్ ఎక్విప్ మెంట్ అసోసియేషన్ (కోమియా) ఆధ్వర్యాన బుసాన్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎపిలో మరో 4 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు నిర్మాణంలో ఉన్నాయి. 1.10 లక్షల ఎకరాలకు పైగా ఇండస్ట్రియల్ ల్యాండ్ బ్యాంక్ అందుబాటులో ఉంది. ప్రతి 50 కి.మీ.లకు ఒక ఓడరేవు/ షిప్ యార్డ్/ ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

భారత్‌లో మొట్టమొదటి స్టేట్ అప్రూవ్డ్ షిప్ బిల్డింగ్ క్లస్టర్ దుగరాజపట్నంలో రూ.30వేల కోట్లతో 3,488 ఎకరాల్లో నిర్మితమవుతోంది. దీనిని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సంయుక్తంగా విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (విసిఐసి)లో అభివృద్ధి చేస్తున్న ఈ క్లస్టర్ శ్రీసిటీ, కృష్ణపట్నం పోర్టులకు సమీపంలో ఉండటంతోపాటు కనెక్టివిటీ కలిగి ఉంది. భారతీయ ఎగుమతి మార్కెట్ల కోసం కొరియన్ పరికరాలను స్థానికీకరించడానికి, ప్లగ్అండ్‌ప్లే మౌలిక సదుపాయాలు, ఉమ్మడి సౌకర్యాల ఏర్పాటుకు కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులకు ఆహ్వానం పలుకుతున్నాం. దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ క్లస్టర్‌లో టెస్టింగ్/ సర్టిఫికేషన్ ల్యాబ్‌లతో పాటు ఇంజన్లు, ప్రొపల్షన్, నావిగేషన్, డెక్ మెషినరీ, ఎలక్ట్రికల్స్, అవుట్‌ఫిట్టింగ్, ప్రత్యేక మెరైన్ పరికరాల తయారీ, అనుబంధ పార్కును ఏర్పాటు చేయాల్సిందిగా కోమియా సభ్యులను స్వాగతిస్తున్నట్లు లోకేష్ పేర్కొన్నారు.

భారతదేశంలో సుమారు యుఎస్ 12.3 బిలియన్ల నౌకా నిర్మాణ ఆర్డర్లు ఉన్నాయి. ఇప్పటికీ 93శాతం అంతర్జాతీయ సరుకు రవాణా విదేశీ నౌకల ద్వారానే జరుగుతోంది. తీరప్రాంత నౌకలలో 50శాతం 20 ఏళ్లకు పైబడినవి, ఎంవోపిఎస్‌జి పరిధిలోని 112 నౌకలు, విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్‌లో నౌకల మరమ్మతులకు డిమాండ్ ఉంది. భారత ప్రభుత్వం రూ.70 వేల కోట్ల మారిటైమ్ ప్యాకేజీ ప్రకటించింది. ఇందులో భాగంగా ఒక్కొక్క నౌకా నిర్మాణానికి 15నుంచి 25 శాతం ఆర్థిక సాయం అందుతోంది. రూ.25 వేల కోట్ల మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా కొత్త యార్డులకు మూలధన వ్యయంలో 25శాతం వరకు గ్రాంట్ల రూపంలో అందుతోంది. నౌకా నిర్మాణానికి మౌలిక సదుపాయాల హోదా లభిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలను చేతల్లో అమలు చేసి చూపిస్తున్నాం. కియా (యుఎస్ 2 బిలియన్లు, సుమారు 24 నెలల్లో ట్రయల్ ప్రొడక్షన్), ఎల్జీ ఎలక్ట్రానిక్స్ (శ్రీసిటీ, ఒక సంవత్సరంలోపే శంకుస్థాపన), ఎఎన్/ ఎన్ఎస్ (యుఎస్ఎస్ 15.3 బిలియన్లు, 17 నెలల్లో శంకుస్థాపన) ప్రాజెక్టులు ఇందుకు నిదర్శనం. కొరియన్ కంపెనీలు ఇప్పటికే శ్రీసిటీలో పనిచేస్తున్నాయి, చెన్నై రీజియన్‌లో మరో 50 కంపెనీల వరకు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ డెస్క్, ఇండియా షిప్ టెక్నాలజీ సెంటర్, ఉమ్మడి నైపుణ్య శిక్షణ, ఆర్‌డి సంస్థల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుతో భాగస్వామ్యం వహించాల్సిందిగా కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులకు మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో హాన్లా ఐఎంఎస్, హ్యుందయ్ వెల్డింగ్, డేసన్ షిప్ యార్డు, సన్ బో ఇండస్ట్రీస్, ఓరియంటల్ ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఫైన్ కొరియా, జెఒ ఇంజనీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### హ్యోసంగ్ గ్రూప్ బృందంతో మంత్రి లోకేష్ భేటీ

ఫుట్ వేర్, మెటీరియల్స్, ఆటోమోటివ్ కాంపొనెంట్స్, ఓడిఎం స్పోర్ట్ ఫ్యాషన్ పరికరాల తయారీలో పేరెన్నికగన్న హ్యోసంగ్ గ్రూప్ ఉన్నతస్థాయి బృందంతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బుసాన్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ కుప్పంలో హ్యోసంగ్ పాదరక్షల తయారీ యూనిట్ ఏర్పాటుకు ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. దిగుమతులపై ఆధారపడటం తగ్గించి, ఖర్చులను తగ్గించుకోవడానికి, సరఫరాదారులతో అనుసంధానానికి ఇంటిగ్రేటెడ్ ఫుట్ వేర్ కాంపొనెంట్ మెటీరియల్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని కూడా కుప్పంలోనే ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రీమియం బ్రాండ్ల కోసం పెర్ఫార్మెన్స్ టెక్నాలజీ, ఏఐ ఫిట్టెడ్ కస్టమైజేషన్, సస్టయినబుల్ మెటీరియల్స్‌ను కవర్ చేస్తూ నెక్స్ట్ జెన్ అథ్లెటిక్స్ ఫుట్ వేర్ ఆర్‌డి, ఆసియా-పసిఫిక్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయండి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు సేవలందించేలా, ఒక సమగ్ర దక్షిణ భారత తయారీ క్లస్టర్‌ను (కుప్పంలో ప్రధాన కార్యాలయం, తిరుపతిలో విడిభాగాల తయారీ, విశాఖపట్నంలో డిజైన్, కార్పొరేట్/ లాజిస్టిక్స్ విభాగాలు) అభివృద్ధి చేయండి. టైర్2 స్థాయి విక్రేతలతో ఒక సప్లయర్ సమావేశాన్ని ఎపిలో నిర్వహించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. హ్యోసంగ్ కార్పొరేషన్ అఫ్లియేటెడ్ బిజినెస్ సిఇఒ హెయో సియోంగ్ రియోంగ్ మాట్లాడుతూ హ్యోసంగ్ ఫుట్‌వేర్, కుప్పంలో రూ.900 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ నాన్‌లెదర్ ఫుట్‌వేర్ ప్లాంట్‌ను ఇప్పటికే ప్రకటించిందని తెలిపారు. అడిడాస్‌తో సహా గ్లోబల్ బ్రాండ్‌లకు ప్రముఖ ఒఇఎం సరఫరాదారు అయిన ఈ ప్లాంట్, సంవత్సరానికి 20 మిలియన్ల జతల స్పోర్ట్స్ షూలను తయారుచేస్తుందని అన్నారు. ప్రారంభంలో ప్రధానంగా ఎగుమతి కోసం, ఆ తర్వాత దేశీయ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. హ్యోసంగ్ కార్పొరేషన్ ఆటో విడిభాగాల విభాగం పూణే, చెన్నై, అనంతపురం జిల్లా గూడపల్లిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని అన్నారు. ఈ సమావేశంలో హ్యోసంగ్ ఆటో బిజినెస్ డివిజన్ హెడ్ జియోన్ హ్యాన్ హో, మెటీరియల్ బిజినెస్ డివిజన్ హెడ్ లీ మూ జంగ్, ఇండస్ట్రియల్ ప్రొడక్ట్ బిజినెస్ హెడ్ యూన్ జిన్ మిన్, క్వాక్ మ్యుంగ్ చుల్, స్ట్రాటజీ ప్లానింగ్ డైరెక్టర్ లీ జిన్ సియోక్ (మార్క్ లీ), కాన్స్టాంటిన్ వాసిలీవ్ పాల్గొన్నారు.

### బూ యంగ్ గ్రూప్ సిఇఒ ర్యాన్ కాంగ్‌తో..


పాదరక్షలు, షూ లేసులు, మెటల్ హార్డ్‌వేర్, అనుబంధ పరికరాల తయారీలో పేరెన్నికగన్న బూ యంగ్ గ్రూప్ సిఇఒ ప్రెసిడెంట్ డైరెక్టర్ ర్యాన్ కాంగ్, బిజినెస్ స్ట్రాటజీ ప్లానింగ్ మేనేజర్ మిల్లీ రిచర్డ్‌సన్‌లతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బుసాన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బూ యంగ్ గ్రూప్ పాదరక్షలు, విడిభాగాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బూ యంగ్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌కి వస్తే సింగిల్ విండో విధానంలో అనుమతులతోపాటు రాష్ట్రంలో ప్రధాన పారిశ్రామిక జోన్లలో కంపెనీ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కనెక్టివిటీ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అమలు చేస్తున్నామని అన్నారు. బూ యంగ్ గ్రూప్ సిఇఒ ర్యాన్ కాంగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బూ యంగ్ పాదరక్షల తయారీ, విడిభాగాల యూనిట్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేస్తూ, రెడీ బిల్ట్ షెడ్ల కోసం అన్వేషిస్తున్నట్లు చెప్పారు. స్కైకార్ప్ గ్రూప్ అంతర్భాగంగా ఉన్న తమ సంస్థ అంతర్జాతీయ నెట్‌వర్క్‌తోపాటు 4,300 గ్లోబల్ కస్టమర్లు, 1.10లక్షలకుపైగా అంతర్జాతీయ షిప్‌మెంట్లు కలిగి ఉన్నట్లు తెలిపారు. తమకున్న గ్లోబల్ నెట్‌వర్క్ భారతీయ తయారీరంగాన్ని ప్రపంచ పంపిణీ వ్యవస్థతో అనుసంధానిస్తుందని అన్నారు.

---

## దేవుడిపై భక్తిని రాజకీయాలకు బలిచేయొద్దు

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవుడిపై భక్తిని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం మంచి విధానం కాదని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆలయాలపై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయడం, కోట్లాది మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం అత్యంత బాధ్యతారా హిత్యమని వ్యాఖ్యానించారు. భక్తుల మనోభావాలను దెబ్బ తీసే ఎలాంటి కుట్రలనైనా రాష్ట్ర ప్రభుత్వం సహించబోదని ఆయన స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ హిందూ ధార్మిక సంస్థలపై అనుమానాలు సృష్టించడం, భక్తుల్లో అపోహాలు కల్పించడం, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడం అనే రాజకీయ ఉద్దేశంతో నిరాధారమైన అభియోగాలు కొన్ని మాధ్యమాల్లో వస్తున్నాయన్నారు.ఇలా వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం అత్యంత దురదృష్టకరమైన విషయం అన్నారు. దేవాలయాలు కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకలని, వాటిని రాజకీయ ప్రయోగాలకు వేదికలుగా మార్చే ప్రయత్నాలను ప్రజలు ఎన్నటికీ అంగీకరించరని మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణ, భక్తులకు మెరుగైన సేవల కల్పనను అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని పనిచేస్తోందని మంత్రి తెలిపారు. దేవాలయాలపై ఆవేదన వ్యక్తం చేస్తున్న వారు, గత పాలనలో రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకున్న దేవాలయాలపై దాడులు, విగ్రహాల విధ్వంసాలు, రథాల దహన ఘటనల సమయంలో ఎందుకు మౌనంగా ఉన్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి ప్రశ్నించారు. గత ప్రభుత్వం నిర్ణయించిన



రుసుములనే కొనసాగిస్తున్నామని, అదనపు భారం మోపకుండా కోట్లాది రూపాయలతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. భక్తులను హుండీలు నింపే వారిగా కాకుండా ధర్మ సంరక్షకులుగా చూస్తున్నామని అన్నారు. ఆలయాల పనితీరును కేవలం నికర ఆదాయం ఆధారంగా అంచనా వేయడం సరైన పద్ధతి కాదన్నారు. భక్తుల సంఖ్య, హుండీ ఆదాయం, సేవల విస్తరణ, దాతల విరాళాలు, అన్నప్రసాద కార్యక్రమాలు, డిజిటల్ సేవలు, ఇతర ఆదాయ వనరులు వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించినప్పుడే వాస్తవ పరిస్థితి తెలుస్తుందని అన్నారు. హుండీ లెక్కింపును పూర్తిగా సిసిటివి పర్యవేక్షణలో, అధికారులూ, బ్యాంకు ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎక్కడైనా ఫిర్యాదు అందితే వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ సలహాదారులు సీతారామాంజనేయ ప్రసాద్, కమినషర్ రామచంద్రమోహన్ పాల్గొన్నారు.

---

## కుల వృత్తిదారులకు ఆధునిక పరికరాలు

- మంత్రులు డోలా బాలవీరంజనేయ స్వామి, సవిత
- రాష్ట్ర సచివాలయంలో లిడ్ క్యాప్ అవుట్ ప్రారంభించిన మంత్రులు
- 10 శాతం డిసౌంట్లపై ఉద్యోగులకు లెదర్ ఉత్పత్తుల అమ్మకాలు
- లెదర్ ఉత్పత్తులు కొనుగోలు చేసిన మంత్రులు

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** కుల వృత్తుదారులకు ఆర్థిక భరోసా కల్పించేలా ఆధునిక పరికరాలను కూటమి ప్రభుత్వం అందజేస్తోందని మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, సవిత తెలిపారు. చర్మకారుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

వెలగపూడి సచివాలయంలోని నాలుగో బ్లాక్‌లో లిడ్ క్యాప్ లెదర్ షోరూమ్‌ను మంత్రులు డిఎస్ బివి స్వామి, సవిత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా మంత్రులు విలేకరులతో మాట్లాడారు.

లెడ్ క్యాప్ ద్వారా చర్మకారుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి బాలవీరాంజ నేయస్వామి తెలిపారు. చర్మకారులకు ఉపాధి కల్పనకు మార్కాపురం జిల్లా యడవల్లి, కృష్ణా జిల్లా జి. కొండూరులో లెదర్ మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక లిడ్ క్యాప్‌కి పూర్వ వైభవం తీసుకొస్తున్నామన్నారు.

మంత్రి సవిత మాట్లాడుతూ, కుల వృత్తిదారులకు ఏడాది పాటు ఉపాధి కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. శాశ్వత ఉపాధితో పాటు ఆర్థిక భరోసా కలిగేలా కుల వృత్తిదారులకు ఆధునిక పరికరాలు అందజేస్తున్నామన్నారు.

సచివాలయంలో లెడ్ క్యాప్ అవుట్ లెట్ ఏర్పాటుతో నాణ్యమైన లెదర్ ఉత్పత్తులు సచివాలయ ఉద్యోగులకు, సందర్శకులకు లభించే అవకాశం కలిగిందన్నారు. పది శాతం డిస్కౌంట్లపై సచివాలయ సిబ్బంది లెదర్ ఉత్పత్తులు విక్రయిస్తారన్నారు.



చర్మ ఉత్పత్తులను పరిశీలిస్తున్న మంత్రులు డోలా బాలవీరంజనేయ స్వామి, సవిత

లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాల వరప్రసాద్ రావు మాట్లాడుతూ, చర్మకారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైసీపీ కబ్జా కోరుల నుంచి లిడ్ క్యాప్ సంస్థ భూముల్ని కాపాడామన్నారు. సచివాలయంలో లిడ్ క్యాప్ అవుట్ లెట్ ప్రారంభం సందర్భంగా మంత్రులు డోలా బాలవీరాంజనేయ స్వామి, సవిత లెదర్ ఉత్పత్తులు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ ఎండీ ప్రసన్న వెంకటేశ్, కార్యదర్శి ఎంఎం నాయక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

---

## మావిగన్ అంటేనే ఏ బస్సెక్కాలంటూ ప్రజలు నవ్వుకుంటున్నారు

- మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** మావిగన్ అంటే ఏ బస్సెక్కాలంటూ ప్రజలు నవ్వుకుంటున్నారని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వ్యాఖ్యానించారు. ప్రజలకు పరిపాలన సులభతరం చేసేందుకు అన్ని వ్యవస్థలు ఒక చోటకు తీసుకొస్తే, అవగాహన లేకుండా మావిగన్ అంటూ మాట్లాడుతున్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా, అనుకున్న సమయానికి అమరావతి తొలిదశ పనులు పూర్తవుతాయి. అమరావతి నిర్మాణాలపై గొడ్డలి పార్టీ పోలికలు పొంతనలేనివి అని కొట్టిపారేశారు. అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు, రోడ్లు, లేఔట్ పనుల పురోగతిపై చర్చించారు. ప్రాజెక్టుల వారీగా పనులు ఎంత మేరకు పూర్తయ్యాయి అనే దానిపై కాంట్రాక్ట్ సంస్థలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో పనులకు ఆటంకం లేకుండా తీసుకున్న చర్యలను ఇంజినీర్లు మంత్రికి వివరించారు. నిర్దేశిత లక్ష్యం మేరకు పనులు పూర్తి చేసేలా తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి నారాయణ దిశానిర్దేశం చేశారు. దోమలు లేని నగరంగా అమరావతిని అభివృద్ధి చేసేందుకు భూగర్భ వ్యవస్థకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. అమరావతిలో ఎమ్మెల్యే క్వార్టర్స్ పూర్తయ్యాయన్న మంత్రి, ఈ నెలాఖరుకు ఎమ్మెల్సీ, ఏఐఎస్ టవర్లు పూర్తవుతాయని వెల్లడించారు. పూర్తయినవి జీఏడికి అప్పగిస్తున్నాం, వారి నిబంధనలకు తగ్గట్టుగా కేటాయింపులు జరుగుతాయన్నారు. ఐకానిక్ భవనాలతో సాధారణ భవన నిర్మాణాల ఖర్చు పోల్చుతూ ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని నారాయణ మండిపడ్డారు. మావిగన్ వర్సెస్ అమరావతితో ఎన్నికలకు వెళ్తానంటున్న జగన్ మాటలకు వైఎస్సార్సీపీ నేతలే ఛీ కొడుతున్నారన్నారు. జగన్ మావిగన్ రాజకీయ ఎత్తుగడను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఎల్పీఎస్ లే అవుట్ పనుల పురోగతిపై చర్చించారు.

---

## కొడుకు ఆకస్మిక మృతితో ఆగిన తల్లి గుండె

**కొయ్యూరు, జులై 8 ప్రభాతవార్త:** కొడుకు ఆకస్మిక మరణ వార్త విన్న మాతృమూర్తి కూడా మృతి చెందిన సంఘటన అల్లూరు జిల్లా కొయ్యూరు మండలంలో చోటుచేసుకుంది. నడింపాలెం పంచాయితీ శివారు గ్రామమైన గాంకొండకు చెందిన పోత్తూరు సత్యనారాయణ(46) బంధువులు శుభకార్యానికి జీకే వీధి మండలం గండేపల్లి వెళ్లి వారం రోజులు పాటు అక్కడే ఉండడంతో మలేరియా టైఫాయిడ్ జ్వరంతో రావడంతో మంగళవారం పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొంది ఇంటికి తిరిగి వచ్చారు. అదే సమయంలో తల్లి పోత్తూరు రాజులమ్మ(70) గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉంది. దీంతో ఆమెను చూస్తూ ఒక్కసారిగా అపస్మారక స్థితికి చేరుకొని మంగళవారం రాత్రి 11 గంటలు సమయంలో సత్యనారాయణ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కొడుకు మరణవార్త విన్న తల్లి కుప్పకూలి వెంటనే రాజులమ్మ కూడా ఒక్కసారిగా గుండె ఆగిపోయి మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. పోత్తూరు సత్యనారాయణకు పెళ్లి కాకపోవడంతో తనకంటే తన కొడుకు ముందు చనిపోతే ఎవరు చూసేవారు ఉండరని తాను వెంటనే చనిపోతానని ఎప్పుడు చెబుతూ ఉండేదని, అదేవిధంగా కొడుకు మరణ వార్త విన్న తల్లి మృతి చెందడంతో గ్రామస్తులంతా షాకుకు గురయ్యారు. దీంతో ఒకే కుటుంబానికి చెందిన తల్లి కొడుకు మృత్యువాత పడడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకుంది.

---

## మావిగన్‌పై వైసిపిలో ఎలాంటి భేదాభిప్రాయాల్లేవు

- మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి




**తిరుపతి రూరల్, జులై 8 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్రవేసిన మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని బుధవారం వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమపాలన అందించిన నేత వైయస్సార్ అని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి పథకాలతో కోట్లాది కుటుంబాలకు ఊరటనిచ్చారు. జలయజ్ఞం ద్వారా నిర్మించిన ప్రాజెక్టులు ఇప్పటికీ రాష్ట్రాలకు జీవనాడులు అని పేర్కొన్నారు. వైయస్సార్ మరణించి ఎన్నేళ్ళు గడిచినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. మావిగన్ అంశంపై వస్తున్న ప్రచారాన్ని పెద్దిరెడ్డి ఖండించారు. 'వైసిపి సీనియర్లలో అసంతృప్తి అన్నది పూర్తిగా అవాస్తవం' నాయకులు, ప్రజలు అందరూ మావిగన్‌కు అండగా ఉన్నారన్నారు. కృష్ణ, గుంటూరు జిల్లాల అభివృద్ధికి ఇది దోహదపడుతుందని పెద్దిరెడ్డి స్పష్టం చేశారు. వైసిపిపై వస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా తిప్పికొట్టారు. 'క్రిమినల్స్‌కు మద్దతు ఇస్తున్నామనడం దుష్ప్రచారం. అన్యాయం ఎక్కడ జరిగినా తాము బాధితుల పక్షాన నిలుస్తాం' అని చెప్పారు. అలాగే పవన్ కల్యాణ్‌పై పరోక్షంగా స్పందిస్తూ ప్రశ్నలు అడిగిన వారిని వైసిపితో అనుసంధానం చేయడం సరికాదన్నారు. పోలీసు స్టేషన్‌లో గాదె సాయికృష్ణ మృతి ఘటనను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై మండిపడ్డారు. 'మనిషి చనిపోయాక కనీసం బూడద కూడా ఇవ్వలేని పరిస్థితి వచ్చింది. ఇది పాలన వైఫల్యానికి నిదర్శనం' అని విమర్శించారు.

---

## సీమకు కృష్ణా జలాలు వైఎస్ఆర్ చలవే

- వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి వెల్లడి



**అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో:** మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను అనంతపురంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలు చేపట్టాయి. ముందుగా నగరంలోని వైఎస్ఆర్‌సిపి జిల్లా కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వైసిపి ఇంటెలెక్చువల్ విభాగం నాయకుడు కట్టుబడి తానీషా రూపొందించిన 'జననేత' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజనాస్పత్రి వద్ద అన్నదానం చేశారు. వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలోని గైనిక్ వార్డులో గర్భిణులు, బాలింతలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతపురం రూరల్ మండలం తపోవనం సర్కిల్‌లో యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అదేవిధంగా వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి ఆధ్వర్యంలో రంగస్వామినగర్‌లో ఉన్న స్పందన ఫౌండేషన్‌లో బుద్ధిమాంద్య పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ భౌతికంగా లేకున్నా ప్రజల గుండెల్లో పదిలం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నారని తెలిపారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డిదని చెప్పారు. కరువుకు నిలయంగా ఉన్న రాయలసీమకు నేడు కృష్ణా జలాలు వస్తున్నాయంటే అది వైఎస్ఆర్ చలవేనని అన్నారు. జలయజ్ఞం ద్వారా ఉమ్మడి ఎపిలో అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.

---

## విబి జి రామ్‌జి అమలుపై కేంద్ర బృందం సమీక్ష



**ఒంగోలు (కలెక్టరేట్), జులై 8 ప్రభాతవార్త:** జిల్లాలో కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతస్థాయి బృందం బుధవారం పర్యటించి 'విబి జి రామ్‌జి' పథకం అమలు తీరును సమీక్షించింది. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధ్యక్షతన కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో కేంద్ర బృందం డైరెక్టర్ రాజేశ్వరి ఎస్.ఎమ్., డిప్యూటీ డైరెక్టర్ ఇషా, సెక్షన్ ఆఫీసర్ ఆశా వహానే పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. జోసెఫ్ కుమార్ జిల్లాలో పథకాల అమలు, శాఖల సమన్వయం, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, సమాచార అనుసంధానంపై ప్రదర్శన ద్వారా సమగ్ర నివేదికను సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'జలధార-జలాహారత్ని' కార్యక్రమంలో జిల్లాలో 2,443 పనులకు గాను ఇప్పటికే 2,418 పనులు పూర్తయ్యాయని వివరించారు. ఈ పనుల ద్వారా భూగర్భ జలాల నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరిగి అదనంగా 26.4 టిఎంసిల నీటి లభ్యత ఏర్పడిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో 22.6 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం పెరగనున్నట్లు తెలిపారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి 5.5 రెట్లు సమానమైన అదనపు నీటి లభ్యత ఈ కార్యక్రమం ద్వారా సాధ్యమవుతుందని వివరించారు. ఉపాధి హామీ పథకం కింద 2026-27 ఆర్థిక సంవత్సరంలో 519 గ్రామ పంచాయతీల పరిధిలో 4.05 లక్షల మంది క్రియాశీల కూలీలకు లక్ష్యానికి మించి 55.76 లక్షల పనిదినాలు కల్పించి రూ.205.20 కోట్ల వేతనాలు చెల్లించినట్లు తెలిపారు. కూలీలకు సగటున రోజుకు రూ.241.10 వేతనం అందించడంతో పాటు నిధుల బదిలీ ప్రక్రియను మూడు రోజుల్లోనే వంద శాతం పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 88.18 శాతం మంది కూలీలకు ఇకెవైసి పూర్తి చేసి ముఖ గుర్తింపు ఆధారిత హాజరు విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు కేంద్ర బృందానికి వివరించారు. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ పారదర్శకతను పెంచుతున్నట్లు అధికారులు తెలిపారు. ఉపాధి హామీ, జల సంరక్షణ కార్యక్రమాల అమలులో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందని సమావేశంలో వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూరే పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. అనంతరం కేంద్ర బృందం మాట్లాడుతూ కొత్తగా అమల్లోకి వచ్చిన విబి జి రామ్‌జి పథకం కింద కూలీలకు 125 రోజుల ఉపాధి కల్పించనున్నట్లు పేర్కొంది. పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్యశాఖ, పట్టుపరిశ్రమ, సాంఘిక సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను పూర్తిచేయాలని సూచించింది. కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణం, పాఠశాలలు, వసతిగృహాల్లో దట్టమైన మొక్కల పెంపకం, పొలాలకు వెళ్లే రహదారులు, ఉద్యానవనాల అభివృద్ధి, నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన అభివృద్ధి, ఉపాధి విస్తరణ, సహజ వనరుల పరిరక్షణకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని కేంద్ర బృందం సూచించింది. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సహాయ ప్రాజెక్టు డైరెక్టర్లు, అదనపు కార్యక్రమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రుషికొండ భవనాల వినియోగంపై హైకోర్టులో విచారణ

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రుషికొండ భవనాల వినియోగంపై హైకోర్టులో దాఖలైన పిల్‌పై విచారణ జరిగింది. న్యాయస్థానంలో పిర్యాది, ప్రభుత్వం తరపున న్యాయవాదుల వాదోప.వాదనలు జరిగాయి. విశాఖకు చెందిన మాజీ కార్పొరేటర్ మూర్తియాదవ్ ఈ పిల్ దాఖలు చేశారు. భవనాలను పర్యాటక వినియోగానికి ప్రతిపాదనలు ఆహ్వానించామని ప్రభుత్వం తరఫు న్యాయవాది ధర్మాసనానికి తెలిపింది. ప్రతిపాదనలు వచ్చాక మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. భవనాలను ఏ సంస్థకు కేటాయించ లేదని హైకోర్టుకు నివేదించారు. ప్రస్తుతానికి అలాంటి ప్రతిపాదన కూడా లేదని వివరించారు. పిటిషనర్ అనుబంధ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు హైకోర్టు ఆదేశించింది. విచారణను నమోదు చేసిన ధర్మాసనం, విచారణ వాయిదా వేసింది.

## రావణ్‌కు మద్దతివ్వడమంటే దేశ ద్రోహమే: విజయసాయిరెడ్డి

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** జోసెఫ్ రావణ్‌కు మద్దతును ఇవ్వడమంటే దేశ ద్రోహం కింద పరిగణించవల్సిందేనని మాజీ ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు. జోసెఫ్ రావణ్ వ్యవహారంపై మాజీ ఎంపి విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జోసెఫ్ రావణ్, సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌కు మద్దతు ఎవరిస్తున్నారు? అని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. వారిద్దరు ఏ సంస్కృతికి వారసులు? అని నిలదీశారు. వారి తండ్రులు, తాతలు ఎవరు? మూలాలు ఎక్కడ? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తప్పుగా మాట్లాడినవారికి చట్టం, సమాజం బుద్ధి చెప్పాలని విజయసాయి రెడ్డి పిలుపునిచ్చారు. అలాంటి వారికి యావజ్జీవ శిక్ష ఉరిశిక్ష వేసినా తప్పులేదని విజయసాయి రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. అభ్యంతర వ్యాఖ్యలతో దాడి చేయడం ఫ్యాషన్ అయిపోయిందని విమర్శించారు. మతం మారిన కొన్ని కులాల్లోని కుటుంబాలు హిందుత్వంపై విషం చిమ్ముతున్నాయని ధ్వజమెత్తారు. జోసెఫ్ రావణ్, సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌ను వైసిపి సమర్థించడంతో దేశంపై చేస్తున్న దాడిగానే పరిగణించాలని అన్నారు. దేశద్రోహ కుట్రలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని విజయసాయి రెడ్డి సూచించారు.

# విద్రోహ శక్తుల కుట్రలను తిప్పికొట్టాలి

- హిందూ దేవతలను దూషిస్తే అరెస్టు చేయరా?: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపిని మరింత విస్తృత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో కార్యాచరణ రూపొందిస్తున్నామని, అధికార ప్రతినిధులు పదునైన పదజాలంతో పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. బిజెపి అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టుల కోసం నిర్వహించిన రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి కిలారు దిలీప్, రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్, తెలుగు-సంస్కృత భాషా కార్పొరేషన్ చైర్మన్ ఆర్.డి. విల్సన్ హాజరయ్యారు. వర్క్‌షాప్‌కు వల్లూరు జయప్రకాశ్ అధ్యక్షత వహించారు. మాధవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్రోహ శక్తులు వివిధ రూపాల్లో పనిచేస్తున్నాయని, దళితవాదం పేరుతో కొత్త ముసుగులు ధరించి హిందూ దేవతలను కించపరిచే వ్యాఖ్యలు చేస్తూ సమాజంలో వైషమ్యాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. మతాల పేరుతో చిచ్చు పెట్టడం, బలవంతపు మత మార్పిడులకు ప్రోత్సాహం ఇవ్వడం వంటి చర్యలను సమాజం ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో అన్ని మతాలను గౌరవించి, రక్షణ కల్పించిన దేశం భారతదేశమేనని, అయినప్పటికీ దేశంపై కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. విమర్శలు చేయడం వేరు, వాక్ స్వాతంత్రం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టడం వేరని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ధర్మాన్ని కాపాడుకుంటూనే పరమతాలను గౌరవించాలని, కుట్రపూరితంగా మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. చైనాలో భావ ప్రకటనా స్వేచ్ఛ లేదని పేర్కొంటూ కమ్యూనిస్టు విధానాలను విమర్శించారు. అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను ప్రజలంతా కలిసి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సానుకూల వాతావరణాన్ని దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు కుల, మత విద్వేషాలను ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. చట్ట పరిధిలో విద్వేషాలు రెచ్చగొట్టేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వీడియో సందేశాల ద్వారా కూడా విద్వేష ప్రచారం జరుగుతోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కూటమి పార్టీలు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాయని, త్వరలో మూడు పార్టీల సమన్వయ సమావేశం నిర్వహించి అభ్యర్థుల ఎంపికపై నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ అధికార ప్రతినిధులు ప్రజా సమస్యలపై వాస్తవాధారితంగా స్పందించాలని, పార్టీ సిద్ధాంతాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

**హిందూ దేవతలను దూషిస్తే అరెస్టు చేయరా?:** ఉద్దేశపూర్వకంగా హిందువుల మనోభావాలను దెబ్బతీయాలనే ఆలోచన వ్యవహరించే వారు రాజ్యాంగ పరంగా నేరస్తులుగా పరిగణించవలసిన అవసరం ఉందని మాధవ్ వ్యాఖ్యానించారు. ఇతర మతాల వారిని కించపర్చడాన్ని ఎందుకు తప్పుపట్టకూడదన్నారు. వాక్ స్వేచ్ఛ రాజ్యాంగ పరిధిని దాటితే వారిపై నేరం ఆపాదించాల్సిందేన్నారు. హిందూ దేవతలను దూషిస్తే అరెస్టు చేయరా? దూషిస్తారు. అరెస్ట్ చేస్తే హక్కుల ఉల్లంఘన అంటున్నారు. సినీ తారలు, యూట్యూబర్లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే దేశద్రోహం కేసులు ఎందుకు పెట్టకూడదు. ఉపా చట్టం కింద కేసులు ఎందుకు పెట్టకూడదో చెప్పాలి. జోసెఫ్ తన పేరును రావణ్ అని మార్చుకున్నారు. హిందువులపై జోసెఫ్ విషం కక్కుతున్నారు. సంఘ విద్రోహశక్తులను రాష్ట్రంలో తిరగనివ్వకూడదన్నారు.

సనాతన ధర్మాన్ని బిజెపి గౌరవిస్తుందన్నారు. ఇతర మతాలను రెచ్చగొట్టే ప్రసంగాలు ఆక్షేపణీయమన్నారు. వ్యక్తులను ఉద్దేశించి, మతాలను అగౌరవపరుస్తారా అని మాధవ్ ప్రశ్నించారు.

# టెట్ నిబంధనలతో టీచర్లు ఇబ్బందులు ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయం

- వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ మండిపాటు



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో ప్రభుత్వం ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వైసిపి నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. టెట్ నిబంధనలతో టీచర్లు చాలా ఇబ్బందులు పడుతున్నా మీరు పట్టించుకోకపోవడం అన్యాయమంటూ సిఎం చంద్రబాబును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదిగా జగన్ టెట్ నిర్వహణపై ప్రభుత్వ విధానాన్ని తప్పుపట్టారు. 2011 ముందు నుంచి టీచర్లుగా ఇప్పటికీ పనిచేస్తున్న వారు కూడా టెట్ పరీక్ష తప్పనిసరిగా పాస్ కావాలన్న నిబంధన పెట్టడంతో దాదాపు లక్షమందికి పైగా టీచర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 20 నుంచి 25 ఏళ్లకు పైబడి సబ్జెక్టు టీచర్లుగా కొనసాగుతున్న వీళ్లు, ఇప్పుడు అన్ని సబ్జెక్టుల సిలబస్‌తో ఉన్న టెట్ పరీక్ష పాస్‌కావాలని, అందులో కూడా గరిష్టంగా 60శాతం మార్కులు రావాలని చెప్పడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. పైగా వీళ్లంతా అప్పట్లో డిఎస్సీ ఎలిజిబిలిటీ టెస్టులో ఉత్తీర్ణులు కాబట్టేకదా ఉద్యోగాలు వచ్చాయి? వారికి ఉద్యోగాలు ఇచ్చేటప్పుడు అప్పట్లో 'టెట్' అనే పరీక్షే లేనప్పుడు, ఇప్పుడు వీళ్లు కూడా టెట్ పరీక్షలో పాస్ కావాలని రూల్ పెట్టడం ఎంతవరకు కరెక్టు? టీచర్లందరికీ టెట్‌ను తప్పనిసరి చేస్తూ జాతీయ విద్యాహక్కు చట్టం ప్రకారం 2011 నుంచి టెట్‌ను తప్పనిసరి చేస్తే, ఈ చట్టం రాకముందు నుంచే టీచర్ ఉద్యోగాలు చేస్తున్న వారికి 'టెట్' పరీక్షను ఎందుకు తప్పనిసరి చేస్తున్నారంటూ వాళ్లు చేస్తున్న వాదనలో న్యాయం ఉంది కదా? అప్పట్లో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పాస్ అయిన తర్వాతే వారికి ఉద్యోగం ఇవ్వడం జరిగింది కదా? టెట్ పరీక్ష నిబంధన కారణంగా ప్రమోషన్ల సమస్యే కాకుండా, చివరకు ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్నారని, మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని టీచర్లంతా వాపోతున్నారు. కాని, చంద్రబాబు ఈ టీచర్ల ఇబ్బందుల గురించి పట్టించుకోవడంలేదు. చట్టాన్ని సవరించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపాలన్న ధ్యాస కూడా ఆయనకు లేకుండా పోయింది. టెట్ రాకముందు అంటే 2011కు ముందు సర్వీసులో ఉన్న టీచర్లందరికీ, టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి, ఉపశమనం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## హిందుత్వ మూలాలను దెబ్బతీసేలా జగన్ వ్యాఖ్యలు: మంత్రి సత్యకుమార్



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మంచి సుస్థిర పాలన, ప్రజా సానుకూల వాతావరణం ఉన్నప్పుడు లబ్ధి పొందాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. ఇందుకోసం ప్రత్యర్థి పార్టీలు కుల, మత విద్వేషాలు పెంచేలా చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ చట్టపరిధిలో మత విద్వేషాలు రేకెత్తిస్తున్న వారిపై చర్యలు తప్పవన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వీడియో మెసేజ్‌లు పంపుతూ విద్వేషాలు రేకిస్తున్నారని ఆరోపించారు. హిందుత్వ మూలాలు దెబ్బతీసేలా కుట్రపూరితంగా జగన్ మాట్లాడారంటూ విరుచుకుపడ్డారు. విద్వేషాలకు ఊతమిచ్చేలా నటుడు ప్రకాశ్‌రాజ్ వ్యాఖ్యలున్నాయన్నారు. జగన్ హయాంలో మూడు ప్రాంతాలనూ అభివృద్ధి చేయలేదని మంత్రి విమర్శించారు. మావిగన్ అనే అసంబద్ధమైన వాదన తీసుకొచ్చారన్నారు. పొంతన లేకుండా మాట్లాడుతున్న మాటలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. స్థానిక ఎన్నికల కోసం ప్రత్యేక ఆలోచనలు జరుగుతున్నాయని, స్థానిక ఎన్నికల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధిపై ముందుకెళతామని చెప్పారు. త్వరలోనే స్థానిక ఎన్నికల్లో ఎవరు? ఎక్కడ? పోటీ చేయాలనే దానిపై పార్టీ అధినాయకత్వాలు నిర్ణయిస్తాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## 14న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం పురస్కరించుకుని 14వ తేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞులా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధ పరిమళ ద్రవ్యంతో శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞులో అర్చకులు, ఉద్యోగులు పాల్గొని ఆలయం లోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహద్వారం వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంద ద్రవ్యాలు కలగలిపిన పరిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేస్తారు. మధ్యాహ్నం 12గంటలకు సర్వదర్శనం భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరగాల్సిన అష్టదళపాద పద్మారాధన సేవ, విఐపి బ్రేక్ రద్దయ్యింది.

## 14, 17 తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆణిమాసంలో కలియుగ వైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఎంతో విశిష్టత ఉన్న ఆణివార ఆస్థానం నిర్వహించడం ఆనవాయితీ. ఈ పర్వదినం ముందు మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఈనెల 14వ తేదీ మంగళవారం వెంకన్న ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 17వ తేదీ శుక్రవారం ఆణివార ఆస్థానం జరగనుంది. ఈ రెండు ప్రత్యేక రోజుల్లో ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. దీనికి ముందు సోమవారం 13వ తేదీ విఐపి బ్రేక్ దర్శనాల సిఫార్సు లేఖలు తీసుకురావద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. అలాగే 16వ తేదీ గురువారం కూడా 17వ తేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని టిటిడి వెల్లడించింది. భక్తులు ఈ విషయాలను గమనించి టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

# తిరుమల సమాచారం

## నిండిన కంపార్టుమెంట్లు.. కొండంతా జనం



**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవి సెలవులు ముగిసి నెలరోజులు కావస్తున్నా వారాంతం సెలవులకు మూడు రోజుల ముందే తమ మొక్కులు తీర్చుకునేందుకు పిల్లలతో కలిసి పెద్ద ఎత్తున తిరుమలకు భక్తులు చేరుకుంటున్నారు. సాధారణ రోజుల్లోనూ తిరుమలకొండ భక్తులతో కిటకిటలాడుతోంది. బుధవారం ఉదయానికి తిరుమలలో భక్తుల రద్దీ మునుపెన్నడూ లేని విధంగా కొనసాగుతోంది. శ్రీవారి దర్శనార్థం దేశం నలుమూలల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఏడుకొండలు జన సందోహంగా మారాయి. స్వామి వారి దర్శనం కోసం భక్తులు క్యూ కాంప్లెక్స్ వెలుపల కిలోమీటర్ల మేర క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఎలాంటి దర్శనం టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం (శీఘ్రదర్శనం కానిది) లభించడానికి సుమారు 24 గంటల సమయం పడుతోంది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా టిటిడి అధికారులు సేవలందిస్తున్నారు. నిరంతరాయంగా మంచినీరు, పాలు, మజ్జిగ, అన్నప్రసాదాల పంపిణీ చేస్తున్నారు. మంగళవారం రాత్రి వరకు స్వామివారిని 80,706మంది భక్తులు దర్శించుకోగా, హుండీ కానుకల ద్వారా రూ.4.63 కోట్ల ఆదాయం లభించింది. భక్తుల రద్దీ రానున్న శుక్ర, శని, ఆదివారాల్లో మరింత పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు మరిన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

# సెప్టెంబర్ వరకు విఐపి బ్రేక్ దర్శనాలపై ఆంక్షలు

- ఉత్సవాలు, పర్వదినాల కారణంగా టిటిడి కీలక నిర్ణయం



**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా దర్శించుకునేందుకు కల్పించే వెసలూబాటులో విఐపిల సిఫార్సు లేఖల ద్వారా బ్రేక్ దర్శనాలు అవకాశం ఉంది. ఈ దర్శనాలను జులై నుండి సెప్టెంబర్ వరకు కొన్ని రోజులు రద్దు చేసినట్లు టిటిడి వెల్లడించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఎక్కువ రోజులు సిఫార్సు లేఖలు స్వీకరించబోమని స్పష్టం చేసిన తిరుమల దేవస్థానం, అందుకు అనుగుణంగా భక్తులు ఆయా తేదీలు చూసుకుని ప్రయాణం ప్లాన్ చేసుకోవాలని సూచించింది. తిరుమల శ్రీవారి దర్శనానికి రాబోయే మూడు నెలల్లో ప్రయాణ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్న భక్తులకు టిటిడి ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో పలు పర్వదినాలు, ప్రత్యేక ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఆయా తేదీలలో విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. సామాన్య భక్తులకు పెద్దపీట వేసే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు టిటిడి పేర్కొంది. ముఖ్యంగా సిఫార్సు లేఖలపై ఆధారపడి దర్శనానికి వచ్చే భక్తులు, ఈ మార్పులను గమనించి తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని సూచించింది.

జులై నెలలో నాలుగు రోజుల పాటు 14వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా, 17న శుక్రవారం ఆణివార ఆస్థానం పర్వదినం కారణంగా, జులై 19 ఆదివారం ఆండవన్ ఆశ్రమ స్వామీజీకి పెద్ద మర్యాద కార్యక్రమం నేపథ్యంలో. జులై 29 బుధవారం జీయర్ స్వాముల చాతుర్మాస సంకల్పం సందర్భంగా విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేశారు. ఇక ఆగస్టు నెలలో శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ కారణంగా రెండు రోజుల పాటు విఐపి దర్శనాలను నిలిపివేస్తున్నట్లు టిటిడి తెలిపింది. ఆగస్టు 22 శనివారం పవిత్రోత్సవాలకు అంకురార్పణ సందర్భంగా. ఆగస్టు 24 సోమవారం పవిత్రాల సమర్పణ కార్యక్రమం ఉన్నందున విఐపి బ్రేక్ దర్శనం ఉండదు. సెప్టెంబర్ నెలలో ఏటా అంగరంగ వైభవంగా శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. దీంతో ఈ నెలలో ఎక్కువ రోజుల పాటు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు కానున్నాయి. సెప్టెంబర్ 15 మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 16నుండి 23వరకు బ్రహ్మోత్సవాలు జరిగే 9 రోజుల సెప్టెంబర్ పాటు బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేశారు. సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన తేదీలకు ముందు రోజులలో, ఎలాంటి సిఫార్సు లేఖలను స్వీకరించబోమని టిటిడి స్పష్టం చేసింది. ప్రోటోకాల్ పరిధిలోకి వచ్చే అత్యంత ప్రముఖులకు మాత్రమే ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉంటుందని పేర్కొంది. పర్వదినాల సమయంలో తిరుమలకు భక్తుల రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నందున, సామాన్య భక్తుల దర్శనానికి ప్రాధాన్యత ఇచ్చేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వివరించారు.

# ఉచిత బస్సులు తిరుగుతున్నా.. ఆగని ట్యాక్సీవాలాల దోపిడీ

## తిరుమలలో భక్తులకు కలగని ఊరట!



**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** సరాసరి 80వేల మంది వరకు తిరుమలలో ఉంటున్న భక్తుల్లో 50వేల మంది వరకు భక్తులు ఒక ప్రాంతం నుండి మరోచోటుకు వెళ్ళడానికి టిటిడి ఉచిత విద్యుత్ బస్సులు(ధర్మరథాలు) నడుపుతున్నా ప్రైవేట్ ట్యాక్సీలపై ఆధారపడవలసి వస్తోంది. రోజుకు సరాసరి 40వేలమంది వరకు యాత్రికులు తిరుమలలో సిఆర్‌ఒ నుండి పద్మావతి విచారణ కార్యాలయం, ఎంబిసి, గోగర్భమ్ డ్యామ్ సమీపంలోని మఠాల వద్దకు, చివరకు పాపవినాశనం, ఆకాశగంగ తీర్థాలకు చేరుకోవాలన్నా భక్తులు ప్రైవేట్ ట్యాక్సీలపై ఆధారపడుతున్నారు. ఇదే సమయంలో ట్యాక్సీవాలాలు భక్తులను అధిక ధరల పేరుతో వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తిరుమలలో ప్రస్తుతం 15 వరకు ఉచిత విద్యుత్ బస్సులు తిరుగుతున్నాయి. ఈ బస్సులు జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద నుండి సన్నిదానం, పద్మావతి విచారణ కార్యాలయం, ఎస్ఎంసి, ఎటిసి, ఎంబిసి, ఎస్వీ మ్యూజియం, మేదర మిట్ట, ఉచిత అన్నదాన భవనం, రాంభగీచా విశ్రాంతి గృహాలు మీదుగా సిఆర్‌ఒ, ఆర్టీసి బస్టాండ్ వరకు తిరుగుతుంటాయి. ఉదయం 4గంటల నుండి అర్ధరాత్రి వరకు ఈ బస్సులు తిరుమలకొండంతా తిరుగుతున్నాయి. సరాసరి 20వేల మంది వరకు యాత్రికులను చేరవేస్తున్నట్లు టిటిడి వర్గాల సమాచారం. మిగిలిన యాత్రికుల్లో 10వేల మంది వరకు వారివారి సొంత వాహనాల్లో వచ్చి అవసరమైన చోటుకు చేరుకుంటున్నారు. మరో 30వేల మంది వరకు యాత్రికులు ట్యాక్సీలపై ఆధారపడక తప్పడం లేదు. యాత్రికులను అధిక ఛార్జీల దోపిడీకి గురిచేస్తున్న ప్రైవేట్ ట్యాక్సీల నుండి కాపాడేందుకు గతంలోనే టిటిడి అధికారులు, తిరుపతి జిల్లా పోలీసులు సంయుక్తంగా ప్రీ పెయిడ్ ట్యాక్సీ విధానం అమలుచేయాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలు కేవలం స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సమయంలోనే గుర్తుకు వస్తాయి. ఆ తరువాత ఇవి ఎక్కడవేసిన గొంగడి అన్నట్లు మారుతుంది. దేశం నలుమూలల నుండి భక్తులు సహజంగానే తమ కష్టాలు తీరితే కోరిన కోర్కెలు తీరితే ఏడుకొండలకు వచ్చి నీ మొక్కుతీర్చుకుంటామని వేంకటేశ్వరస్వామిని వేడుకునే లక్షలాది మంది సామాన్యభక్తులు ఉన్నంతలో తిరుమల యాత్ర చేస్తుంటారు. భక్తులు తిరుమలకు చేరుకోవడానికి, తిరుమలలో పలు ప్రాంతాల సందర్శనకు ప్రైవేట్ ట్యాక్సీ డ్రైవర్ల చేతిలో దగాపడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తమ చేతిలోని డబ్బులు ట్యాక్సీలకు ఖర్చయితే తిరుగు ప్రయాణం ఎలా అనే ఆవేదన కూడా అధికశాతం మంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. పలు రకాలుగా తిరుమలకు చేరుకున్న భక్తులు బాలాజీ ప్రధాన ఆర్టీసి బస్టాండ్, ఆలయం సమీపంలోని రాంభగీచా బస్టాండ్‌ల నుంచి అద్దె గదుల కోసం సిఆర్‌ఒ, పద్మావతి విచారణ కార్యాలయం, ఎంబిసి విచారణ కార్యాలయాలకు చేరుకోవాలంటే ఉచిత బస్సులు నడుస్తున్నా ప్రైవేట్ ట్యాక్సీలను వినియోగిస్తుంటారు. ఇక బసచేసిన కాటేజీ ప్రాంతాల నుంచి ఇష్టదైవమ్ గోవిందుని దర్శనానికి వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఏటిజిహెచ్ క్యూలైన్, వైకుంఠమ్ 2 క్యూలైన్‌ల వద్దకు చేరుకోవడానికి ట్యాక్సీలే శరణ్యం. ఈ నేపథ్యంలో తిరుమలలో ఏకంగా ఒక భక్తునికి రూ.50లు లెక్కన జీపు, కార్లు, ఇతరత్రా వాహనాల్లో రూ.200ల నుండి 500ల వరకు డిమాండ్ చేస్తున్నారనేది భక్తుల ఫిర్యాదులు. ఉచిత బస్సులు (ధర్మరథాలు) తిరుగుతున్నా భక్తులకు అనువుగా లేవనేది వినిపిస్తోంది. భక్తులకు సేవల పేరుతో, బయటి ప్రాంతాలనుంచి వస్తున్న యాత్రికులపై ఆధారపడి దాదాపుగా వెయ్యి వరకు ట్యాక్సీలు ఉన్నాయి. తిరుమలలో స్థానిక ఆలయాలు పాపవినాశనం, జాపాలి, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి ఆలయం, శిలాతోరణం, శ్రీవారి పాదాలు ఇలా భక్తులు సందర్శించడానికి సుముఖత చూపుతున్నారు. ఆర్టీసి బస్సుల్లో ఈ ప్యాకేజీ రూ.120లుగా నిర్ణయించారు. ట్యాక్సీడ్రైవర్లు వాహనాలను బట్టి భక్తులకు సౌకర్యంగా ఒక్కొక్కరికి రూ.150 వసూలు చేస్తుంటారు. పదిమంది వరకు భక్తులు ఉంటే ప్యాకేజీగా 1,500 నుండి 2వేల వరకు అద్దె వసూలు చేస్తుంటారు. ఇదీ భక్తుల కు భారంగానే మారిందనే ఫిర్యాదులు టిటిడి కాల్ సెంటర్‌కు, జిల్లా పోలీసు అధికారులకు అందాయి. కొండపై ప్రీ పెయిడ్ ట్యాక్సీలు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా కార్యాచరణ సిద్ధం చేశారు. అయితే ఆచరణలో మూడేళ్ళుగా ఎక్కడి ప్రతిపాదనలు అక్కడే నిలిచిపోయాయి.



## భక్తులకు మెరుగైన సేవల దిశగా కార్యాచరణ

**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేస్తున్న భక్తులకు మెరుగైన సేవలందించేందుకు తన వంతు కృషి చేస్తానని టిటిడి ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యుడు, దేవాదాయ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు తెలిపారు. భక్తులకు అంకిత భావంతో సేవలందించేందుకు తగని శక్తిని ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా నియమితులైన ఆయన బుధవారం ఉదయం తిరుమలకు వచ్చారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ వర్గాలు స్వాగతం పలికాయి. ఆలయంలోపల రంగనాయకుల మండపంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కన్నబాబు దంపతులు శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఇఒ అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఒ మురళీకృష్ణ, డిప్యూటీ ఇఒ లుభాస్కర్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## 21 నుండి సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని కడప జిల్లా నందలూరులో వెలసిన సౌమ్యనాథ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రికలను టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర ఆవిష్కరించారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశం మందిరంలో బుధవారం ఉదయం ఈ కార్యక్రమం జరిగింది. ఈనెల 21 నుండి 31 వరకు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. 14న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 21వ తేదీన అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 22న ధ్వజారోహణం, 26న గరుడసేవ, 28న ఉదయం కల్యాణోత్సవం, 29న రథోత్సవం, 30న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, క్యూలైన్లు, ఫ్లెక్సీలు, ఆర్చీలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతిరోజు వాహన సేవల సందర్భంగా భజనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని ఇఒ రవిచంద్ర అధికారులను ఆదేశించారు. అదనంగా మొబైల్ మరుగుదొడ్లు, పారిశుద్ధ్య కార్మికులు, ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, అగ్నిమాపక సిబ్బంది, వాహన పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెఇఒ డాక్టర్ ఎ.శరత్, సిఇ టి.వి. సత్యనారాయణ, డిప్యూటీ ఇఒ ప్రశాంతి, ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు. 28వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించే ఆర్జిత కల్యాణోత్సవంలో గృహస్తులు (ఇద్దరు) రూ.500లు చెల్లించి పాల్గొనవచ్చు. పాల్గొనే దంపతులకు ఒక ఉత్తరీయం, ఒక రవికెతో పాటు అన్నప్రసాదాలు బహుమానంగా అందజేస్తారు.

**ప్రతిరోజూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు:** బ్రహ్మోత్సవాల సందర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత, హరికథ, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తనున్నారు. ఈ ఆలయంలో 2 చెరువులు ఉన్నాయి ఒకటి ఆలయ ప్రాంగణం లోపల, మరొకటి ఆలయం వెలుపల. భక్తుడు అన్నమయ్య తన 16 సంకీర్తనలతో సౌమ్యనాథ స్వామిని స్తుతించాడు.




శాకంబరి ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన చేస్తున్న అధికారులు

## దుర్గ గుడిలో ముమ్మరంగా శాకంబరి, ఆషాఢ ఉత్సవాల ఏర్పాట్లు

**ఇంద్రకీలాద్రి, జులై 8 ప్రభాతవార్త:** దుర్గమ్మ శాకంబరి మాతగా ఈనెల 27 నుండి 29 వరకు మూడు రోజుల పాటు భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ సందర్భంగా ఇఒ వికె సీనా నాయక్ ఆదేశాలు మేరకు రానున్న ఆషాడ మాస ఉత్సవములు, శాకంబరి ఉత్సవములు ఘనంగా నిర్వహించడానికి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషోర్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఇఇ రమాదేవి, డిఇఇలు రవీంద్ర అశోక్ కుమార్, ఏఇఇ చంద్రశేఖర్ ఇతర ఇంజనీరింగ్ సిబ్బందితో క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. క్యూలైన్లు ఏర్పాటు, పలు సౌకర్యాల కల్పనకు చర్చించారు. రానున్న వారం పది రోజుల్లో మరొసారి పనులపై సమీక్షించి పనులు పూర్తిచేస్తామని కిషోర్ కుమార్, రంగారావులు తెలిపారు.

**భక్తుల విరాళాలు:** దుర్గమ్మ భక్తులు బుధవారం మొత్తం ముగ్గురు విరాళాలు అందించారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి బుధవారం విజయవాడకు చెందిన కె.కిషోర్ కుమార్ కుటుంబీకులు రు.1,25,000ల విరాళం చైర్మన్ బొర్రా రాధాకృష్ణకు అందించారు. విశాఖపట్నంకు చెందిన ఎం.యుగంధర్ సీతారామయ్య సావిత్రి దేవి దంపతులు రు.1,01,116ల విరాళం ఆలయాధికారులకు అందించారు. తాడేపల్లిగూడెంకు చెందిన ఎన్ గాంధిరెడ్డి రూ.1,11,116/ విరాళము నిత్యాన్నదాన పథకానికి అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు అనంతరం వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.


ఎరువుల సరఫరా యాప్ గురించి రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

## రైతులకు ఎరువులు అందించేందుకు యాప్

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త:** పంటలు సాగుచేస్తున్న రైతులకు సకాలంలో సరిపడినన్ని ఎరువులు అందించేందుకు వ్యవసాయశాఖ ఏపి వ్యవసాయ సమాచార నిర్వహణా వ్యవస్థ (ఏపి ఎయిమ్స్) యాప్ ఉపయోగపడుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ తెలిపారు. బుధవారం పెనుగంచిప్రోలులోని పిఏసిఎస్, ప్రయివేటు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎరువులు కొనుగోలు చేసేందుకు వచ్చిన రైతుల నుండి యాప్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దుకాణాల్లో స్టాకు వివరాలను తనిఖీ చేసిన కలెక్టర్ యాప్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల బ్లాక్మార్కెట్కు తరలిపోకుండా అత్యంత పారదర్శకంగా రైతులకు అందించేందుకు యాప్ ఉపయోగ పడుతుందన్నారు. ఈ ఈయాప్ ద్వారా సమగ్ర వ్యవసాయ సాంకేతిక సమాచారం రైతుల మొబైల్లో అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతిరైతు ఈయాప్ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఎరువుల సరఫరాకు సంబంధించి సమస్యలు ఎదురైతే కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ నంబర్- 91549 70454కు తెలియచేయాలని సూచించారు.

**పోషకాహారంతోనే విద్యార్థులకు ఆరోగ్యం:** విద్యార్థులకు అందించే పౌష్టికాహారమే వారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. పెనుగంచిప్రోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల్లో బుధవారం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును కలెక్టర్ తనిఖీ చేశారు. భోజనం సరుకుల నాణ్యతను పరిశీలించిన ఆయన భోజనాన్ని రుచిచూశారు.

## రాజధాని రైతులతో ఘర్షణ కేసులో వైసిపి నేతల పిటిషన్పై హైకోర్టులో విచారణ

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని రైతులతో ఘర్షణ, దూషించిన కేసులో వైసిపి నేతలు దాఖలు చేసిన పిటిషన్ పై హైకోర్టు విచారణ చేసింది. దర్యాప్తునకు సహకరించాలని వైసిపి నేతలు పేర్ని నాని, అంబటి, తదితరులకు న్యాయస్థానం ఆదేశించింది. పిటిషనర్లకు నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలని పివోకు ఆదేశించింది. రాజధాని రైతులతో ఘర్షణ పడిన ఘటనలో వైసిపి నేతలపై తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

## సాయికృష్ణ కేసును సిబిఐకి అప్పగించాలి హైకోర్టులో పిటిషన్.. విచారణ

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** సాయికృష్ణ మృతి కేసును సిబిఐకి అప్పగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ పై హైకోర్టు విచారించింది. కేసులో దర్యాప్తు పురోగతిపై నివేదిక ఇవ్వాలని సిట్ను హైకోర్టు ఆదేశించింది. డిజిపి, విజయవాడ పోలీసులు హైకోర్టును తప్పుదోవపట్టించారని పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. అన్ని కేసులు డిజిపికి తెలియక పోవచ్చు, ఈ కేసులో దురుద్దేశాలు ఆపాదించడం సరికాదని న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ కేసులో ఆరుగుర్ని నిందితులుగా చేర్చి, ఐదుగుర్ని అరెస్ట్ చేశామని ఏజి తెలిపారు. విచారణను 3వారాలకు వాయిదా వేసింది.

## శ్రీవారి భక్తుడికి బెదిరింపు... తిరుపతిలో నిందితుడిపై కేసు

**తిరుమల, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చే భక్తులతో అసభ్యంగా ప్రవర్తించడం, అదనపు డబ్బులు డిమాండ్ చేయడం, బెదిరింపులకు పాల్పడడం వంటి వేధింపులకు గురిచేయడం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని తిరుపతి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎల్. సుబ్బరాయుడు స్పష్టం చేశారు. తిరుమల టూ టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన ఒక కేసులో నిందితుడిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సికింద్రాబాద్కు చెందిన ఒ భక్తుడు తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. అనంతరం అరుణాచలం వెళ్లేందుకు ఇన్నోవా వాహనాన్ని నడిపే స్థానిక ట్యాక్సీ డ్రైవర్ కుమార్తో రూ.12 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. కుటుంబ సభ్యుల సామాను ఎక్కువగా ఉండటంతో వాహనానికి క్యారియర్ అమర్చాలని కోరగా డ్రైవర్ అంగీకరించాడు. అయితే మరుసటి రోజు ఉదయం నిర్దిష్ట సమయానికి క్యారియర్ అమర్చకపోవడంతో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు బాధిత కుటుంబం మరో వాహనాన్ని ఏర్పాటు చేసుకుంది. దీనిపై ఆగ్రహం చెందిన డ్రైవర్ కుమార్, భక్తుల కుటుంబం మరో వాహనం ఎక్కకుండా అడ్డుకోవడమే కాకుండా, భక్తుడు ఆయన కుటుంబ సభ్యులు బహిరంగంగా దుర్భాషలాడి తీవ్రంగా బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తిరుపతి పోలీసులు నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, సంబంధిత వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.

# కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శితో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భేటీ

● రూ.1000 కోట్ల ప్రతిపాదనలు మంజూరు చేయాలని వినతి ● అన్నమయ్య జిల్లాలో స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు చేయండి



**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి వినీల్ కృష్ణతో ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమావేశమయ్యారు. ఏపీలో క్రీడా రంగ అభివృద్ధిని కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందించారు. ఆంధ్రప్రదేశ్కు సంబంధించిన 'ఖేలో ఇండియా' ద్వారా రూ.1000 కోట్ల నిర్మాణ పనుల ప్రతిపాదిత స్పోర్ట్స్ కాంప్లెక్స్లు, మల్టీపర్పస్ హాల్, అథ్లెటిక్స్ ట్రాక్, ఫుట్బాల్ మైదానం, స్విమ్మింగ్ పూల్తో పాటు ఇతర ఆధునిక క్రీడా సదుపాయాలు ఏర్పాటు. ఈ ప్రాజెక్టులు ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి క్రీడా మౌలిక వసతులు గణనీయంగా మెరుగుపడటంతో పాటు గ్రామీణ యువతకు నాణ్యమైన శిక్షణ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు లభిస్తాయని మంత్రి వివరించారు. అదేవిధంగా అన్నమయ్య జిల్లాలో ఆధునిక ఫుట్బాల్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి వినీల్ కృష్ణకు మంత్రి లేఖ రాశారు. రాయచోటిలో ఆధునిక క్రీడా మైదానం నిర్మాణానికి రూ.42.62 కోట్ల కేంద్ర నిధులు కోరిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కేంద్ర సహకారంతో అన్నమయ్య జిల్లాలో స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు దిశగా అడుగులు వేయాలన్నారు.

**బాక్సింగ్ అకాడమీ ఏర్పాటుకు అడుగులు:** ఆంధ్రప్రదేశ్లో అంతర్జాతీయ ప్రమాణాలతో బాక్సింగ్ అకాడమీ ఏర్పాటు లక్ష్యంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఢిల్లీలో ప్రముఖ భారత మాజీ బాక్సర్ విజేందర్ సింగ్ బనీవాల్ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో బాక్సింగ్ క్రీడాభివృద్ధి, యువతకు ప్రపంచస్థాయి శిక్షణా అవకాశాలు కల్పించడం, అకాడమీ స్థాపనకు సంబంధించిన అంశాలపై ఈ సందర్భంగా వారు చర్చించారు.



# రిమ్స్ విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలందించండి

● కడప కలెక్టర్, డిఎంహెచ్ఒకు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆదేశం

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** కలుషిత ఆహారం కారణంగా రిమ్స్ మెడికల్ హాస్టల్ విద్యార్థినులు అస్వస్థత గురికావడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆందోళన వ్యక్తంచేశారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ఆరా తీస్తూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ చెరకూరి శ్రీధర్, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్లను ఫోన్లో ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థినులు అస్వస్థతకు గురికావడంపై నివేదికివ్వాలని ఆదేశించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని, రిమ్స్లో ఉంచే వైద్య సేవలు అందిస్తున్నామని మంత్రి సవితకు జిల్లా కలెక్టర్ చెరకూరి శ్రీధర్, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్ వివరించారు. ఈ సందర్భంగా మంత్ర సవిత స్పందిస్తూ, విద్యార్థినులకు నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో



ఉంచి, మెరుగైన వైద్య సేవలందించాలని మంత్రి సవిత ఆదేశించారు. విద్యార్థినుల పట్ల నిరక్ష్యం చూపితే సహించేది లేదన్నారు. హాస్టల్లో మిగిలిన విద్యార్థినులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించాలని, తాజా ఆహారంతో పాటు వేడి చేసి చల్లార్చిన నీటి మాత్రమే అందించాలని స్పష్టం చేశారు. వాతావరణంలో మార్పులు దృష్ట్యా మరింత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సవిత దిశానిర్దేశం చేశారు.

**డైట్ ఛార్జీల పెంపుపై మంత్రి సవిత హర్షం**

అన్ని సంక్షేమ గురుకులాలు, హాస్టళ్లలో విద్య నభ్యసించే విద్యార్థుల డైట్ బిల్లులు పెంచుతూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోడంపై రాష్ట్ర బిసి, ఇడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. ఎంజెపి స్కూళ్ల శాశ్వత భవన నిర్మాణాలకు రూ.500 కోట్ల సాస్కి నిధులు మంజూరు చేస్తూ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీచేశారు. బీసీ బిడ్డల విద్య పట్ల సీఎం చంద్రబాబుకున్న చిత్తశుద్ధికి డైట్ ఛార్జీల పెంపుతో పాటు సాస్కి నిధులు మంజూరే నిదర్శనమన్నారు. ఈ మేరకు మంత్రి సవిత ప్రకటన చేశారు.

# సత్యవేడు టిడిపిలో అంతర్గత పోరు

● ఎమ్మెల్యే ఆదిమూలం, కో-ఆర్డినేటర్ శంకర్రెడ్డిలపై శ్రేణుల్లో అసంతృప్తి

**సత్యవేడు, జులై 8 ప్రభాతవార్త:** సత్యవేడు నియోజకవర్గంలో టిడిపి అంతర్గత పోరు రాజకీయాలు రోజు రోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఒక వైపు సస్పెన్షన్కు గురైన ఎమ్మెల్యేపై చర్యలు ఎత్తివేస్తారనే ప్రచారం జరుగుతుండగా, మరో వైపు పార్టీ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ కూర పాటి శంకర్రెడ్డి పార్టీ కోసం కష్టకాలంలో శ్రమించిన సీనియర్ నాయకులు, కరుడుగట్టిన కార్యకర్తలను సమన్వయం చేయడంలో విఫలమవుతున్నారనే అసంతృప్తి కేడర్లో వ్యక్తమవుతోందనే చర్చ సాగుతోంది. పార్టీ అధికారంలో లేని సమయంలో జెండాను భుజాన వేసుకుని పనిచేసిన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత దక్కకపోగా, ఇటీవల ఇతర పార్టీల నుంచి ముఖ్యంగా వైసిపి నుంచి వచ్చిన నాయకులకు అధిక ప్రాధాన్యం లభిస్తోందనే భావన కేడర్లో పెరుగుతోందని పలువురు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. దీంతో ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి అండగా నిలిచిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు నిరాశకు గురై తిరిగి సస్పెన్షన్కు గురైన ఎమ్మెల్యే వర్గం వైపు మొగ్గు చూపుతున్నారనే రాజకీయ విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉందనే ఆందోళన కూడా పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. కేడర్ని ఏకతాటిపైకి తీసుకురావాల్సిన సమయంలో అంతర్గత విబేధాలు మరింత పెరిగితే పార్టీకి నష్టం కలిగే అవకాశం ఉందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

ఈ పరిణామాలపై పార్టీ అధిష్టానం ఎప్పుడు దృష్టి సారిస్తుంది? కేడర్ అసంతృప్తికి ఎప్పుడు చెక్ పెడుతుంది? పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు న్యాయం జరిగేలా ఎలాంటి చర్యలు తీసుకుంటుంది అనే ప్రశ్నలు ప్రస్తుతం టిడిపి శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారాయి. అదేవిధంగా సస్పెన్షన్కు గురైన ఎమ్మెల్యేపై పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది. సస్పెన్షన్ను ఎత్తివేస్తుందా? లేక ప్రస్తుత పార్టీ ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ అందరిని సమన్వయం చేసుకుంటూ కేడర్ని ఒకే తాటిపైకి తీసుకు వెళ్ళగలరా? అనే ప్రశ్నలు కూడా కార్యకర్తల్లో చర్చకు దారితీస్తున్నాయి. ఈ సందిగ్ధ పరిస్థితికి పార్టీ అధిష్టానం త్వరలోనే స్పష్టత ఇచ్చి, సత్యవేడు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసే నిర్ణయం తీసుకోవాలని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పారిశ్రామిక హబ్గా ప్రకాశం

● పెట్టుబడులకు ఇండస్ట్రియల్ పార్కులు సిద్ధం

● పారిశ్రామికవేత్తలకు కలెక్టర్ ఆహ్వానం

**ఒంగోలు, జులై 8 ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లాను పారిశ్రామిక హబ్గా తీర్చిదిద్దడంపై జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రత్యేక దృష్టి పెట్టారు. అందుబాటులో ఉన్న సహజ వనరులు, మానవ నవరులను సమర్థంగా వినియోగించడం ద్వారా జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేలా చర్యలను వేగవంతం చేశారు. గత నెలలో బిజినెస్ ఎలైట్ మీట్ను విజయవంతంగా నిర్వహించడం ద్వారా పెట్టుబడిదారుల దృష్టిని జిల్లా వైపు ఆయన మరల్చారు. ఇదే క్రమంలో జిల్లాలోని ఎంఎస్ఎంఈ పార్కులలో కాళీగా ఉన్న ప్లాట్లలో పరిశ్రమల యూనిట్లు



స్థాపించేందుకు ఐత్సాహిక పారిశ్రామికవేత్తలకు జిల్లా యంత్రాంగం రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానిస్తోంది. జిల్లాలో పారిశ్రామిక ప్రగతిపై ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో జిల్లాలోని పరిస్థితిని కలెక్టర్ వివరించారు. ఇప్పటికే పారిశ్రామిక పార్కులు, పారిశ్రామిక వాడలు, ఎంఎస్ఎంఈ పార్కులు, ఆటో నగర్లు వంటివి అభివృద్ధి చేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కేటాయించింది. కందుకూరు నియోజక వర్గంలోని బిపిసిఎల్, ఇండోసోల్, రామాయపట్నం పోర్టు, జిందాల్ స్టీల్ వంటి భారీ పరిశ్రమలకు భూములను కేటాయించి మెగా ఇండస్ట్రియల్ హబ్గా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది. మరో వైపు దొనకొండలో రక్షణ రంగానికి చెందిన బిడిఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థకు కూడా భూములను కేటాయించింది. ఈ నేపథ్యంలో ఈ భారీ పరిశ్రమలకు అనుబంధ పరిశ్రమలు రావడానికి ఆస్కారం కలిగింది. దీని వలన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు నెలకొల్పుటకు అవకాశం లభించింది. సదరు పరిశ్రమలు నెలకొల్పుటకు ఎపిఐఐసి తమ పారిశ్రామిక పార్కులు, ఎంఎస్ఎంఇ పార్కులలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్లాట్లను, మౌలిక సదుపాయాలను కల్పించి అందుబాటులో ఉంచింది.

# తీగ లాగారు.. డొంక కదిలింది! పైసల కోసం పైశాచికం

● హంతకులను పట్టించిన అప్పడాలు ● ఇద్దరు మూగ, చెవిటి నిందితులు అరెస్ట్

**అనంతపురం(క్రైమ్), జులై 8 ప్రభాతవార్త:** పైసల కోసం పైశాచికంగా హత్య చేశారు. హంతకులిద్దరూ మూగ, చెవిటి కావడం గమనార్హం. తమకు సన్నిహితంగా వున్న ఓ వ్యక్తిపై పెట్రోల్ పోసి కిరాతకంగా హత మార్చారు. ఆధారాలు లేకుండా మాయం చేశారు. చివరకు అప్పడాల ప్యాకెట్ హంతకులను పట్టించింది. పోలీసులు చిన్న అప్పడాల ప్యాకెట్లు ఆధారంగా హత్య కేసును చాకచక్యంగా ఛేదించారు. దీంతో నిందితులు కటకటాల పాలయ్యారు. నిర్మానుష్య ప్రాంతంలో పెట్రోల్ పోసి తగులబెట్టిన ఓ గుర్తు తెలియని వ్యక్తి డెడ్ బాడీ క్లూస్ టీమ్కు కూడా సవాల్ విసిరిన క్రైమ్ సీన్.. అక్కడ దొరికిన ఒకే ఒక్క 'అప్పడాల ప్యాకెట్' ఆధారంగా దర్యాప్తును తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల వరకు తీసుకెళ్లి కేసును రాయదుర్గం రూరల్ సర్కిల్ పోలీసులు ఛేదించారు. నిందితులు ఇద్దరూ మూగ, చెవిటి వారు కావడం ఈ కేసులో మరో సంచలనంగా మారింది. వివరాల మేరకు 23.06.2026 తేదీన డి. హిరేహాల్ మండలం, పులకుర్తి గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల్లో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. హంతకులు ఆ వ్యక్తిని దారుణంగా హత్య చేసి, ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు శవాన్ని పెట్రోల్ పోసి పూర్తిగా తగులబెట్టారు. విఆర్ఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డి. హిరేహాల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. కేసును సవాల్గా తీసుకున్న ఎస్పీ జగదీష్ సూచనలతో డాగ్ స్క్వాడ్, వేలిముద్రల నిపుణులు, ఫోరెన్సిక్ బృందాలు రంగంలోకి దిగాయి. కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబు నేరస్థలాన్ని పరిశీలించి కీలక సూచనలు చేశారు. రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ నేతృత్వంలో హిరేహాల్, బొమ్మనహాల్, కనేకల్ ఎస్ఐలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. సగం కాలిన కన్నడ వార్తాపత్రిక, ఒక అప్పడాల ప్యాకెట్, కాలిన దుస్తుల అవశేషాలు, జంధ్యం లభించాయి. వీటిని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపారు.

**'అప్పడాల ప్యాకెట్'తో మృతుడి గుర్తింపు:** క్రైమ్ సీన్ వద్ద దొరికిన అప్పడాల ప్యాకెట్ తయారీ సంస్థ తమిళనాడులోని చెన్నైలో ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. ఆ సరుకు ఎక్కడెక్కడికి సరఫరా అవుతుందో ఆరా తీశారు. ఆ సమాచారంతో కర్ణాటకలోని బళ్లారి డిస్ట్రిబ్యూటర్లను విచారించారు. బళ్లారి పట్టణంలో అప్పడాలు విక్రయించే ఓ మూగ, చెవిటి వ్యక్తి గురురాజు రావు కొన్ని రోజులుగా కనిపించడం లేదని తెలిసింది. గురురాజు రావు కుటుంబ సభ్యులను సంప్రదించి, సంఘటనా స్థలంలో దొరికిన ఆనవాళ్లతో మృతుడు గురురాజు రావు అని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. గురురాజు రావు మరణించిన తర్వాత కూడా అతని ఎటిఎం కార్డు ద్వారా బళ్లారిలోని వివిధ ఎటిఎంలలో నగదు డ్రా అయినట్లు పోలీసులు గుర్తించారు. ఎటిఎంల సిసిటివి ఫుటేజీలను పరిశీలించగా నగదు డ్రా చేసిన వ్యక్తి శారీరక కదలికలు, సైగల ఆధారంగా అతడు బళ్లారి రూరల్ సంజీవరాయణకోట గ్రామానికి చెందిన బసవరాజుగా గుర్తించారు. టెక్నికల్ టీమ్, కాల్ డేటా విశ్లేషణతో ఈ నేరంలో మించేరి గ్రామానికి చెందిన కొట్రేష్ ప్రమేయం కూడా ఉన్నట్లు తేలింది. నిందితులు బసవరాజు (మూగ చెవిటి వ్యక్తి), కొట్రేష్ (మూగచెవిటి వ్యక్తి) బుధవారం డి. హిరేహాల్ మండలం ఓబులాపురం క్రాస్ వద్ద రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ బృందం అరెస్ట్ చేశారు. నిందితులిద్దరూ ఇద్దరూ మూగ, చెవిటి వారు కావడంతో, సైగలు తెలిసిన స్పెషల్ ఎక్స్పర్ట్స్ సాయంతో వారి శైలిలోనే విచారించి నిజాన్ని రాబట్టారు. గురురాజు రావు అప్పడాల వ్యాపారం, పూజారి వృత్తి



ద్వారా బాగా డబ్బు సంపాదిస్తున్నాడని, ఆ డబ్బు దోచుకోవడానికే ఈ కుట్ర పన్నామని నిందితులు అంగీకరించారు. గత నెల 22న గురురాజు రావును నమ్మించి టివిఎస్ ఎక్స్ఎల్ వాహనంపై నేమకల్ రోడ్డు నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ మద్యం తాగించి, మత్తులోకి వెళ్లాక కళ్లలో కారంపొడి చల్లి, తాడుతో గొంతు బిగించి హత్య చేశారు. ఆపై శవాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టి, అతని బైక్, మొబైల్, ఎటిఎం కార్డుతో పరారయ్యారు. మృతుడికి చెందిన టివిఎస్ ఎక్స్ఎల్ బైక్, ఎటిఎం కార్డు, సెల్ఫోన్, మృతుడు అమ్మకానికి తెచ్చుకున్న అప్పడాల మూటను స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి ప్రత్యక్ష సాక్ష్యాలు లేని ఈ ఆనవాళ్లు లేని కేసును శాస్త్రీయ దర్యాప్తు, ఫోరెన్సిక్ నివేదికలు, సిసిటివి విశ్లేషణల ద్వారా విజయవంతంగా ఛేదించిన దర్యాప్తు బృందాన్ని ఎస్పీ అభినందించారు. సమర్థవంతంగా పర్యవేక్షించిన కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబును, దర్యాప్తు అధికారి రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణను, ప్రత్యేక బృందాలలను, ఐటీ కోర్ ఫోరెన్సిక్ సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

# కారుణ్య మరణాలకు మార్గం సుగమం

● సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

**విజయవాడ, జులై 8 ప్రభాతవార్త ప్రతినిధి:** తీవ్రమైన వ్యాధులతో బాధపడుతూ, ప్రాణాపాయ స్థితిలో నరకయాతన అనుభవించే రోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. ఇకపై వారికి కారుణ్య మరణం ప్రసాదించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధివిధానాలను రూపొందించింది. ఎపి వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదించారు. అందుకు సంబంధిత విధి, విధానాలను మీడియాకు విడుదల చేసారు.

**కళ్లెదుటే నరకయాతన:** కొందరు రోగులు తీవ్రమైన వ్యాధుల బారిన పడతారు. వైద్య చికిత్సలకు ఏమాత్రం లొంగని స్థితికి చేరుకుంటారు. తిరిగి కోలుకునే అవకాశం అస్సలు ఉండదు. కేవలం వెంటిలేటర్ సహాయంతోనే కృత్రిమంగా ఊపిరి పీల్చుకుంటారు. మరణానికి చేరువై, ఆస్పత్రి పడకలపై వారు పడే నరకయాతన వర్ణనాతీతం. ఇలాంటి వారికి తాజా నిర్ణయం ఎంతో ఊరటనివ్వనుంది. వ్యాధి నుంచి కోలుకునే అవకాశం లేక చికిత్స పేరిట నానా ఇబ్బందులు పడేవారికి ఇది విముక్తిని ప్రసాదించనుంది. కొత్త మార్గదర్శకాలతో అందరికీ మేలు జరగనుంది. రోగుల స్వయం నిర్ణయాధికారాన్ని ఈ నిబంధనలు గౌరవిస్తాయి. ప్రాణాపాయ స్థితిలో చికిత్సను అందించే వైద్యులకు చట్టపరమైన రక్షణ లభిస్తుంది. అలాగే కారుణ్య మరణానికి సంబంధించి కఠిన నిర్ణయాలు తీసుకునే రోగుల కుటుంబ సభ్యులకు కూడా ఇబ్బందులు తప్పుతాయి. వారికి న్యాయపరమైన రక్షణ కవచంలా ఈ మార్గదర్శకాలు ఉపయోగపడతాయి. కారుణ్య మరణం ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది. దీనికోసం ప్రత్యేకంగా ఉన్నతాధికారులకు బాధ్యతలు అప్పగించింది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తారు. జిల్లా స్థాయిలో డిఎంహెచ్వోలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యులను చేసింది. వీరు మార్గదర్శకాల అమలును నిశితంగా పరిశీలిస్తారు.

# మంత్రిపై అసభ్యకర పోస్ట్... నిందితుడు అరెస్ట్



**సాలూరు, జులై 8 ప్రభాతవార్త:** రాష్ట్రమంత్రి సంధ్యారాణిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన యువకుడ్ని అరెస్టు చేశామని రూరల్ సిఐ అప్పలనాయుడు తెలిపారు. బుధవారం సర్కిల్ ఆఫీస్లో మీడియాతో ఆయన మాట్లాడుతూ, గత నెల 16న మంత్రి సంధ్యారాణి పిపిఎం వెళుతుండగా మధ్యలో అస్వస్థకు గురయ్యారని తక్షణమే విజెడ్ఎంలో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అలాగే దీనిపై సోషల్ మీడియా వేటున్యూస్ లో మంత్రి సంధ్యారాణికి అస్వస్థత అనే వార్త వచ్చిందన్నారు. దీనిని ఆసరాగా తీసుకుని బొబ్బిలి పరిధి పోలవాని వలసకు చెందిన ముంగి వేణు అసభ్యకర అనుచిత వ్యాఖ్యలు మంత్రి సంధ్యారాణి గురించి కామెంట్ పోస్ట్ చేసాడన్నారు. ఈనెల 2వ తేదీన రూరల్ పోలీస్ స్టేషన్లో మక్కువ మండలం గుళ్లా వేణు ఫిర్యాదు చేయగా కేసునమోదు చేశామన్నారు. ఈ మేరకు దర్యాప్తులో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం (టెక్నాలజీ) ఉపయోగించి ఆ యువకుడిని ఐడి గుర్తించి వెంటనే అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధులపై ఇలాంటి తప్పుడు పోస్టులు పెడితే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. రూరల్ ఎస్.ఐ. రవీంద్రరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరులో 7వేల మంది విద్యార్థులకు 14న మంత్రి నారాయణ సైకిళ్ల పంపిణీ

● డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ వెల్లడి



**నెల్లూరు(వైద్యం), జులై 8 ప్రభాతవార్త:** పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అద్భుతమైన నిర్ణయం తీసుకున్నారని నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ కొనియాడారు. బుధవారం స్థానిక వి.ఆర్.సి గ్రౌండ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి నారాయణ తాను చిన్నతనంలో హరినాథపురంలో నుంచి విఆర్సి గ్రౌండ్కు నడిచి వచ్చి చదువుకుంటూ పడిన ఇబ్బందులను గుర్తుచేసుకుంటూ, ఏ పేద విద్యార్థి కూడా దూరం భారం వల్ల ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం వైపు నుంచి ఒక్క రూపాయి కూడా ఆశించకుండా, తన సొంత డబ్బులు, కుటుంబ సంపాదనతో ఒక్కొక్కటి దాదాపు 6,000 విలువ చేసే సైకిళ్లను విద్యార్థినులకు, విద్యార్థులకు విడివిడిగా ప్రత్యేకంగా డిజైన్ చేయించారని రూప్ కుమార్ యాదవ్ తెలిపారు. నెల్లూరు నగర పరిధిలోని 15 హైస్కూళ్లు, రూరల్ పరిధిలోని 8 హైస్కూళ్లు కలిపి మొత్తం 23 హైస్కూళ్లకు చెందిన 8, 9, 10 తరగతుల చదువుతున్న సుమారు 7వేల మంది విద్యార్థులకు వీటిని అందజేస్తున్నారని వివరించారు. 14న జరిగే ఈ సైకిళ్ల పంపిణీ మహోత్సవ కార్యక్రమానికి మంత్రి నారాయణతో పాటు నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సెమీ ఫైనల్‌కు జోకోవిచ్

**న్యూఢిల్లీ:** ది ఛాంపియన్‌షిప్స్‌లో అత్యంత సుదీర్ఘమైన క్వార్టర్‌ఫైనల్‌ను గెలిచిన తర్వాత, నోవాక్ జొకోవిచ్ తీవ్రంగా పోరాడి తన 55వ గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్‌కు, వింబుల్డన్‌లో వరుసగా ఎనిమిదవ సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. ఫెలిక్స్ ఆగర్‌అలియాసిమ్ నుండి గట్టి పోటీని తట్టుకుని, ఐదు గంటల పదిహేను నిమిషాల పోరులో 7-6(10), 3-6, 6-3, 6-7(4), 7-6(104) తేడాతో నాటకీయ విజయాన్ని సాధించడం ద్వారా జొకోవిచ్ రికార్డు స్థాయిలో 15వ సారి వింబుల్డన్ సెమీఫైనల్స్‌కు తిరిగి వచ్చాడు.

జొకోవిచ్ తన మొదటి వింబుల్డన్ సెమీఫైనల్ చేరిన 19 సంవత్సరాల తర్వాత, 39 సంవత్సరాల 51 రోజుల వయస్సులో తన 15వ సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. 1974లో ది ఛాంపియన్‌షిప్స్ ఫైనల్‌కు 39 సంవత్సరాల 246 రోజుల వయస్సులో చేరుకున్న ఆస్ట్రేలియాకు చెందిన కెన్ రోజ్‌వాల్ తర్వాత, ఓపెన్ శకంలో చివరి నలుగురిలోకి చేరిన రెండవ అత్యంత వయస్సు గల ఆటగాడిగా కూడా అతను నిలిచాడు. 24 సార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ అయిన 39 ఏళ్ల అతను, గత 50 ఏళ్లలో అత్యంత వయసున్న సెమీఫైనలిస్ట్‌గా నిలిచాడు. ఓపెన్ ఎరాలో 39 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉండి వింబుల్డన్ సెమీఫైనల్స్‌కు చేరిన కెన్ రోజ్‌వాల్ తర్వాత ఇతను కేవలం రెండవ వ్యక్తి మాత్రమే. అతను ఇప్పుడు ది ఛాంపియన్‌షిప్స్‌లో 107 మ్యాచ్ విజయాలు సాధించాడు. గత ఏడాది జరిగిన సెమీఫైనల్ పునరావృతంలో, జొకోవిచ్ ఇప్పుడు శుక్రవారం సిన్నర్‌ను ఎదుర్కోనున్నాడు.



ఆట

# వింబుల్డన్ జూ. క్వార్టర్స్‌కు అర్నవ్

**న్యూఢిల్లీ:** వింబుల్డన్ జూనియర్స్ 2026లో అర్నవ్ పాపర్కర్ బాలుర సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్ లోకి దూసుకెళ్లి, గత 36 ఏళ్లలో ఈ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా నిలిచాడు. 1990లో వింబుల్డన్ జూనియర్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన చివరి భారత బాలుర సింగిల్స్ ఆటగాడు లియాండర్ పేస్. ఆ తర్వాత పేస్, ఫైనల్‌లో మార్కోస్ ఒండ్రుస్కాను 7-5, 2-6, 6-4 తేడాతో ఓడించి బాలుర సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. 18 ఏళ్ల పాపర్కర్ బుధవారం జరిగిన రౌండ్ ఆఫ్ 16లో జపాన్‌కు చెందిన ర్యో తబటాను ఓడించాడు. ఈ భారత ఆటగాడు కేవలం 52 నిమిషాల్లోనే వరుస సెట్లలో 6-2, 6-1 తేడాతో సునాయాస విజయాన్ని నమోదు చేశాడు.

అంతకుముందు, రౌండ్ ఆఫ్ 32లో అమెరికాకు చెందిన ప్రపంచ నంబర్ 3 కీటన్ హాన్స్‌ను 6-2, 6-3 తేడాతో ఓడించి పాపర్కర్ టెన్నిస్ వర్గాలను ఆశ్చర్యపరిచాడు. అతను గ్రేట్ బ్రిటన్‌కు చెందిన జోషువా క్రేజ్‌పై 6-2, 6-2 తేడాతో గెలిచి తన 2026 వింబుల్డన్ జూనియర్స్ ప్రచారాన్ని ప్రారంభించాడు. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఒక్క సెట్‌ను కూడా కోల్పోలేదు. క్వార్టర్ ఫైనల్స్‌లో పాపర్కర్ తదుపరి అమెరికాకు చెందిన జోర్డాన్ లీ లేదా తనిష్క్ కొండూరిలలో ఒకరిని ఎదుర్కోనున్నాడు. వింబుల్డన్ జూనియర్స్‌లో బాలుర సింగిల్స్ టైటిల్‌ను కేవలం ముగ్గురు భారతీయులు రామనాథన్ కృష్ణన్ (1954), రమేష్ కృష్ణన్ (1979), పేస్ (1990) మాత్రమే గెలుచుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఫామ్‌తో పాపర్కర్ ఇప్పుడు ఆ వరుసలో తర్వాతి స్థానం కోసం బరిలోకి దిగాడు.



## వరల్డ్ నం.3 స్థానానికి
# మానవ్-మనుష్

**న్యూఢిల్లీ:** టేబుల్ టెన్నిస్‌లో భారత్ జోడీ మానవ్ థక్కర్-మనుష్ షా ప్రపంచ నెం. 3 స్థానానికి ఎగబాకారు. తాజా ర్యాంకింగ్‌లలో ఠక్కర్, షా ఒక స్థానం మెరుగుపడి, ఈ క్రీడా చరిత్రలోనే అత్యధిక ర్యాంకు సాధించిన భారతీయ ప్యాడ్లర్లుగా నిలిచారు. మొత్తం 3560 పాయింట్లతో ఠక్కర్, షా ఇప్పుడు ర్యాంకింగ్స్‌లో చైనాకు చెందిన లిన్ షిడాంగ్‌హువాంగ్ యుజెంగ్ (5510), ఫ్రాన్స్‌కు చెందిన అలెక్సిస్ లెబ్రూన్‌ఫెలిక్స్ లెబ్రూన్ (4058)ల తర్వాత స్థానంలో ఉన్నారు. ఇప్పటివరకు ప్రపంచ నెం.4 ర్యాంకుతో అత్యధిక ర్యాంకు సాధించిన భారతీయులుగా రికార్డు సృష్టించిన మణికా బాత్రా, అర్చన కామత్‌ల మాజీ మహిళల డబుల్స్ జోడీని అధిగమించి, గుజరాత్‌కు చెందిన ఈ ద్వయం ఇప్పుడు భారత టేబుల్ టెన్నిస్‌లో ఒక సరికొత్త స్థాయికి చేరుకుంది. నాలుగేళ్ల క్రితం 2022లో వారు ఈ ఘనతను సాధించారు. మరోవైపు, బాత్రా సత్యన్ జ్ఞానశేఖరన్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్‌లో ప్రపంచ నెం.5 ర్యాంకును కూడా సాధించాడు. ఠక్కర్ మరియు షా యొక్క ర్యాంకింగ్ పాయింట్లలో అధిక భాగం 2026 సింగపూర్ స్మాష్ నుండి వచ్చాయి, అక్కడ వారు సెమీఫైనల్‌కు చేరుకుని 900 పాయింట్లను సాధించారు. వారు ఇటీవల జరిగిన 2026 యూఎస్ స్మాష్ టోర్నమెంట్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు కూడా చేరుకున్నారు, దీనివల్ల వారికి అదనంగా 580 పాయింట్లు లభించి ప్రపంచ ర్యాంకుకు ఎగబాకారు. వారి ఇతర ముఖ్యమైన ఫలితాలలో 2025 డబ్ల్యూటిటి స్టార్ కంటెండర్ ఫోజ్ డో ఇగువాకులో రన్నరప్ స్థానం (420 పాయింట్లు), మరియు 2026 కంటెండర్ లాగోస్‌లో టైటిల్ విజయం (400 పాయింట్లు) ఉన్నాయి.

# శాంసన్‌కు కీలక బాధ్యతలు
## అర్ధరాత్రి బిసిసిఐ సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత జట్టు చారిత్రాత్మక పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ ఘోర ఓటమి క్రికెట్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడిన తర్వాత భారత జట్టు ప్రదర్శన నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌లు, ఆ తర్వాత ఇంగ్లండ్‌తో జరిగిన మొదటి మూడు మ్యాచ్‌లు, ఇలా వరుసగా ఐదు పోరాటాల్లో కనీసం ఒక్క విజయాన్ని కూడా నమోదు చేయలేక చతికిలపడింది.

ముఖ్యంగా ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టీ20లో కేవలం 76 పరుగులకే కుప్పకూలి, 125 పరుగుల భారీ తేడాతో అవమాన పాలవడం భారత క్రికెట్ చరిత్రలోనే ఒక చేరని మచ్చగా మిగిలిపోయింది. ఈ ఘోర వైఫల్యంపై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ప్రస్తుత టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ల వ్యూహాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. మూడో టీ20 ఓటమి వెంటనే, బీసీసీఐ అర్ధరాత్రి ఆన్‌లైన్ వేదికగా అత్యవసరంగా సమావేశమయ్యారు. జట్టును మళ్లీ విజయాల బాట పట్టించడం ఎలా అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించి జట్టులో పెను మార్పులకు శ్రీకారం చుట్టారు. ప్రపంచకప్ లాంటి ఒత్తిడితో కూడిన టోర్నీలో అద్భుతంగా రాణించి, భారత్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన సంజూ శాంసన్‌ను అసలు జట్టు నుంచి ఎందుకు పక్కన పెట్టారంటూ సెలెక్టర్లను గట్టిగా ప్రశ్నించినట్లు సమాచారం.

దీంతో పాటు, ప్రస్తుత ఓపెనర్లు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీలు కనీసం సింగిల్స్, డబుల్స్ తీస్తూ స్ట్రైక్ రొటేట్ చేయలేకపోతున్నారని, కేవలం భారీ షాట్లకే పరిమితమవుతున్నారని విమర్శలు వచ్చాయి. అలాగే జట్టులో శ్రేయస్ అయ్యర్ మినహా మిగిలిన ప్రధాన బ్యాటర్లంతా ఎడమచేతి వాటం వారే కావడం కూడా జట్టు సమతుల్యతను దెబ్బతీస్తోందని బోర్డు అభిప్రాయపడింది.

దీంతో సంజూ శాంసన్‌కు ఇకపై టీ20 తుది జట్టులో (ప్లేయింగ్ 11) నిరంతరం అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. మూడో స్థానం (వన్ డౌన్) నుంచి ఇషాన్ కిషన్‌ను తప్పించి, ఆస్థానంలో సంజూను బరిలోకి దించనున్నారు.



శాంసన్ పిచ్ పరిస్థితిని బట్టి అటు క్లాస్ ఇన్నింగ్స్, ఇటు మాస్ హిట్టింగ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పగల సమర్థుడు. అంతేకాకుండా, బ్యాటింగ్ ఆర్డర్‌లో కుడి, ఎడమచేతి వాటం కలయిక (రైట్‌లెఫ్ట్ కాంబినేషన్) కుదురుతుందని బీసీసీఐ భావిస్తోంది. ఇకపై టీ20 జట్టు ఎంపికలో ప్రధాన కోచ్, కెప్టెన్ల జోక్యం అస్సలు ఉండకూడదని బీసీసీఐ కరాఖండిగా తేల్చిచెప్పింది.



# ఐసిసి ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాల్లో ఇషాన్, అభిషేక్



**న్యూఢిల్లీ:** భారత్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్ ఆధిపత్యం ప్రదర్శించడంతో పలువురు ఆటగాళ్లు గణనీయంగా పురోగతి సాధించినప్పటికీ, తాజా ఐసీసీ పురుషుల టీ20ఐ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ అగ్ర రెండు స్థానాలను నిలబెట్టుకున్నారు.

ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో రెండో టీ20లో 46 బంతుల్లో అజేయంగా 76 పరుగులు చేసి ఇంగ్లండ్‌ను విజయపథంలో నడిపించిన జాకబ్ బెథెల్, టీ20ఐ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏడు స్థానాలు ఎగబాకి 8వ స్థానానికి చేరుకున్నాడు. దీంతో అతను అత్యంత వేగంగా పురోగమించిన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. రెండో మ్యాచ్‌లో 3/33తో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత, మూడో మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఘనవిజయంలో అజేయంగా 41 పరుగులు చేయడంతో సామ్ కర్రన్ మూడు విభాగాల్లోనూ పురోగతి సాధించాడు. అతను టీ20ఐ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో 12 స్థానాలు ఎగబాకి 108వ స్థానానికి, బౌలర్లలో మరో 12 స్థానాలు ఎగబాకి సంయుక్తంగా 71వ స్థానానికి, మరియు ఆల్‌రౌండర్ల జాబితాలో ఆరు స్థానాలు ముందుకు వెళ్లి సంయుక్తంగా 13వ స్థానానికి చేరుకున్నాడు.

మూడో టీ20లో 2/14 గణాంకాలు నమోదు చేసిన సీనియర్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్, టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం పైకి ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు. ఈ సిరీస్‌లో బంతితో రాణించిన విల్ జాక్స్ కూడా పురోగతి సాధించి, ఆరు స్థానాలు ఎగబాకి 7వ స్థానంతో టాప్ 10లోకి ప్రవేశించాడు. టెస్టుల్లో ఏకైక ఐదు వికెట్ల ప్రదర్శనను నమోదు చేసిన ఫాస్ట్ బౌలర్ అసితా ఫెర్నాండో, బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ఎగబాకి 20వ స్థానానికి చేరుకున్నాడు.

## ఇపిఎఫ్ చందాదారులకు
# వడ్డీచెల్లింపులు

**న్యూఢిల్లీ,జులై 8:** ఈపీఎఫ్‌వో ఖాతాదారులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వడ్డీ చెల్లింపుప్రారంభించింది. ఈపీఎఫ్ లబ్ధిదారులకు 8.25 శాతం వడ్డీని సంస్థ చెల్లిస్తోంది. ఈ పాటికే కొందరి ఖాతాల్లోకి వడ్డీ జమ అయింది. దశలవారీగా ఈ వడ్డీ చెల్లింపు జరుగుతున్నట్లు ఈపీఎఫ్‌వో సంస్థ తెలిపింది. దాదాపు 8 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ వడ్డీ జమకానుంది. ఖాతాదారులకు



దీనికి సంబంధి జమ అయిన నగదును తమ ఖాతాల్లో చూసుకోవచ్చు. అందరికీ జమ కావడానికి కాస్త సమయం పడుతుందని సంస్థ తెలిపింది. వార్షిక వడ్డీ 8.25 శాతం చెల్లించాలని సంస్థ క్షేత్రస్థాయి ఆఫీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ ఎవరి ఖాతాలో అయినా వడ్డీ జమకాకుంటే కంగారు పడాల్సిన అవసరం లేదని, దశలవారీగా వడ్డీ జమ అవుతుందని వివరించింది. వడ్డీ జమ అయిన తర్వాత తమ కార్డ్స్‌లో పెరిగిన నగదును చూసుకోవచ్చు. ఖాతాదారులు తమవడ్డీ, బ్యాలెన్స్ వివరాల్ని ఇలా చెక్‌చేసుకోవచ్చు. యూఏఎన్ నెంబర్, పాస్‌వర్డ్ ద్వారా ఈపీఎఫ్‌వో మెంబర్ పాస్‌బుక్ పోర్టల్‌లోకి లాగిన్ అయ్యి వివరాలు తెలుసుకోవచ్చు. అలాగే, ఉమాంగ్ యాప్ ద్వారా పాస్‌బుక్ సెక్షన్‌లోకి వెళ్లి బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. ఈపీఎఫ్‌వో బ్యాలెన్స్ చెక్ చేసుకోవడానికి మిస్డ్ కాల్ అలర్ట్ కూడా ఉంది. ఖాతాదారులు తమ రిజిస్టర్డ్ మొబైల్ ద్వారా 9966044425 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా ఎస్ఎంఎస్ రూపంలో బ్యాలెన్స్ సమాచారం అందుతుంది.

అలాగే, 77382 99899 నెంబర్‌కు రిజిస్టర్డ్ మొబైల్ నుంచి మెసేజ్ పంపడం ద్వారా కూడా బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. అయితే, దీనికోసం ముందుగా యూఏఎన్ నెంబర్‌ను పాన్, ఆధార్, బ్యాంక్ అకౌంట్ వంటి వివరాలతో లింక్ చేసుకుని ఉండాలి.



వాణిజ్యం

## అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం:
# స్టాక్ మార్కెట్లలో భారీ పతనం
## ఇన్వెస్టర్లకు రూ.7.89 లక్షల కోట్ల నష్టం

**ముంబయి,జులై 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికాఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిందని ప్రకటించిన వెనువెంటనే ప్రపంచ మార్కెట్లపై ఒత్తిడిపెరిగింది. భారతీయ స్టాక్ మార్కెట్లపైనా తీవ్ర ప్రభావం చూపాయి. బుధవారం దేశీయ ఈక్విటీ సూచీలు మార్చి 30 తర్వాత అత్యంత భారీ ఒక్కరోజు పతనాన్ని నమోదు చేయగా, పెట్టుబడిదారుల సంపద సుమారు రూ.7.89 లక్షల కోట్లు ఆవిరైంది.బీఎస్ఈ గణాంకాల ప్రకారం, బుధవారం ట్రేడింగ్ సెషన్‌లో ఇన్వెస్టర్ల మార్కెట్ విలువ రూ.7.89 లక్షల కోట్లు తగ్గింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ50 సూచీ 516.65 పాయింట్లు కోల్పోయి 23,882.05 వద్ద ముగిసింది. అదే సమయంలో బీఎస్ఈ సెన్సెక్స్ 1,677.12 పాయింట్లు క్షీణించి 76,503.60 వద్ద స్థిరపడింది. మార్కెట్ పతనంలో ప్రధానంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగాల షేర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నిఫ్టీ పతనానికి అత్యధికంగా కారణమైన షేర్లలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్ అండ్ టీ), భారతి ఎయిర్‌టెల్ ఉన్నాయి.హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఒక్కటే నిఫ్టీ సూచీ నుంచి 66.38 పాయింట్లు తగ్గించగా, ఐసీఐసీఐ బ్యాంక్ 55.64 పాయింట్లు, రిలయన్స్ ఇండస్ట్రీస్ 50.30 పాయింట్లు, ఎల్ అండ్ టీ 26.79 పాయింట్లు, భారతి ఎయిర్‌టెల్ 23.53 పాయింట్లు తగ్గించాయి.మధ్యప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతాయన్న ఆందోళనలతో పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలకు దిగడంతో సూచీలు ఒక్కరోజులోనే భారీ నష్టాలను చవిచూశాయి. బుధవారం ట్రేడింగ్‌లో దాదాపు అన్ని రంగాల సూచీలు నష్టాలతో ముగిశాయి.నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీ అత్యధికంగా 2.72 శాతం క్షీణించింది. నిఫ్టీ బ్యాంక్ 2.51 శాతం పడిపోయింది. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 2.49 శాతం నష్టపోయింది.నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 2.45 శాతం,నిఫ్టీ రూరల్ 2.34 శాతం,నిఫ్టీ మీడియా 2.31 శాతం,నిఫ్టీ ఆటో, నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ చెరో 2.23 శాతం,నిఫ్టీ కన్స్ంప్షన్ 2.07 శాతం క్షీణించాయి. నిఫ్టీ రియాల్టీ 1.87 శాతం, నిఫ్టీ ఇండియా డిఫెన్స్ 1.67 శాతం, నిఫ్టీ ఐటీ 1.37 శాతం, నిఫ్టీ ఎనర్జీ 1.26 శాతం, నిఫ్టీ ఫార్మా 0.97 శాతం, నిఫ్టీ మెటల్ 0.91 శాతం నష్టాలతో ముగిశాయి. ఓఎన్‌జీసీ, బజాజ్ ఆటో, హిండాల్కో షేర్లు స్వల్ప లాభాలు నమోదు చేసినప్పటికీ, విస్తృత స్థాయి అమ్మకాల ఒత్తిడిని తట్టుకోలేకపోయాయి. అమెరికాఇరాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలతో మార్కెట్లలో ఆందోళనలు మరింత పెరిగాయి.

# ఒక్కనెలలో 60 కోట్లకుపైగా యుపిఐ లావాదేవీలు



**న్యూఢిల్లీ,జులై 8:** స్మార్ట్‌ఫోన్‌లలోని వేలిముద్ర, ముఖ గుర్తింపు ద్వారా యూపీఐ చెల్లింపులకు అనుమతి ఇచ్చే బయోమెట్రిక్ ధృవీకరణ ఫీచర్ ఎంతో మేలుచేస్తోందని ఎన్‌పిసిఐ వెల్లడించింది. యూపీఐ చెల్లింపుల్లో బయోమెట్రిక్ ధృవీకరణ వినియోగం పెరుగుతుండటం, సులభమైన, వేగవంతమైన మరియు సమర్థవంతమైన చెల్లింపు విధానాలపై వినియోగదారుల ఆసక్తి పెరుగుతున్నదానికి నిదర్శనమని ఎన్‌పీసీఐ గ్రోత్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోహిని రాజోలా పేర్కొన్నారు.జూన్ నెలలో ఈ విధానం ద్వారా 60 కోట్లకు పైగా లావాదేవీలు నమోదయ్యాయని, యూపీఐలో రుపే క్రెడిట్ కార్డు చెల్లింపులతో పాటు పలు వినియోగాల్లో ఈ సదుపాయానికి మంచి ఆదరణ లభిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఇప్పటికే అనేక బ్యాంకులు, యూపీఐ యాప్‌లు తమ వినియోగదారులకు బయోమెట్రిక్ ధృవీకరణ సౌకర్యాన్ని అందిస్తున్నాయని, భద్రతతో పాటు సౌలభ్యం కారణంగా మరింత మంది ఈ విధానాన్ని ఎంచుకుంటారని ఎన్‌పీసీఐ ఆశాభావం వ్యక్తం చేసింది. ఎన్‌పీసీఐ ప్రకారం, రోజువారీ డిజిటల్ చెల్లింపుల కోసం యూపీఐ వినియోగదారులు బయోమెట్రిక్ ఆధారిత ధృవీకరణను వేగంగా స్వీకరిస్తున్నారు. దీంతో డిజిటల్ చెల్లింపులు మరింత వేగవంతంగా, సులభంగా, వినియోగదారులకు అనుకూలంగా మారుతున్నాయి.వ్యక్తులమధ్య, వ్యక్తులనుంచి వ్యాపారులకు జరిపే యూపీఐ చెల్లింపులు ఎంతో సులువుగా జరుగుతున్నట్లు తెలిపింది. యూపీఐ ద్వారా జరిగే రుపే క్రెడిట్ కార్డు చెల్లింపులకు కూడా బయోమెట్రిక్ ధృవీకరణను అందుబాటులోకి తీసుకురావడంతో, యూపీఐ పిన్ నమోదు చేయాల్సిన అవసరం లేకుండానే క్రెడిట్ కార్డు చెల్లింపులను పూర్తి అవుతాయి. దీంతో సేవింగ్స్ ఖాతా చెల్లింపుల మాదిరిగానే క్రెడిట్ లావాదేవీలు కూడా వేగంగా పూర్తవుతున్నాయి.

# కృత్రిమమేధ ఖర్చులతో మైక్రోసాఫ్ట్ పొదుపు మంత్రం

**శాన్‌ఫ్రాన్సిస్కో,జులై 8:** ఏఐ ఖర్చుల భారం అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ పొదుపు కార్యాచరణ అనుసరిస్తోంది. మైక్రోసాఫ్ట్ గత కొంతకాలంగా తన యాప్స్‌లో ఓపెన్ ఏఐ, ఆంత్రోపిక్ సంస్థల ఏఐ మోడల్స్‌ను వినియోగిస్తోంది. అయితే, ఇటీవల వీటిని పక్కన పెట్టి సొంతంగా అభివృద్ధి చేసుకున్న మోడల్స్‌ను యాప్స్‌లో వినియోగిస్తున్నట్టు సమాచారం. ఎక్సెల్, ఔట్‌లుక్ వంటి వాటిల్లో ప్రస్తుతం ఎమ్ఏఐ మోడల్ యూజర్ల ప్రశ్నలకు సమాధానం ఇస్తున్నట్టు తెలుస్తోంది. అయితే, ఈ వార్తలపై మైక్రోసాఫ్ట్ ఇంతవరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. మైక్రోసాఫ్ట్ సొంతంగా అభివృద్ధి చేసుకున్న మోడల్స్ ప్రస్తుతం సంస్థలోని కొన్ని పనులను మాత్రమే చేస్తున్నాయి. సొంత ఏఐ మోడల్స్ వైపు మైక్రోసాఫ్ట్ మళ్లుతోందంటే వాటి సామర్థ్యం



గతంలో కంటే మెరుగైనట్టేనని నిపుణులు చెబుతున్నారు. మరింత తక్కువ ఖర్చుతో వీటిని మైక్రోసాఫ్ట్ అభివృద్ధి చేయగలుగుతోందని అంటున్నారు. సొంతంగా అభివృద్ధి చేసుకున్న మోడల్స్ వినియోగాన్ని పెంచుతున్నామని మైక్రోసాఫ్ట్ ఏఐ విభాగం చీఫ్ సులేమాన్ జూన్ లోనే వెల్లడించారు.




## పసిడి, వెండి ఇటిఎఫ్‌లకు
# ట్రంప్ షాక్!

**ముంబయి,జులై 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలతో ప్రపంచ ఆర్థిక మార్కెట్లు ఒక్కసారిగా ఒత్తిడికి గురయ్యాయి. సురక్షిత పెట్టుబడులుగా భావించే బంగారం, వెండి ఆధారిత ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో భారీ అమ్మకాలు జరిగి 3 శాతం వరకు క్షీణించాయి. దలాల్ స్ట్రీట్‌లో విస్తృత స్థాయిలో అమ్మకాల ఒత్తిడి, పెట్టుబడిదారుల ఆందోళన ఈ పతనానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.బంగారం ఈటీఎఫ్‌లలో ప్రుడెన్షియల్ గోల్డ్ ఈటిఎఫ్ 1.6 శాతం క్షీణించి రూ.121.01 వద్ద ట్రేడవగా, కోటక్ గోల్డ్ ఈటిఎఫ్ 1.44 శాతం పడిపోయి రూ.118కు చేరుకుంది. డీఎస్పీ గోల్డ్ ఈటిఎఫ్ కూడా 1.53 శాతం తగ్గి రూ.137.27 వద్ద ట్రేడైంది. వెండి ఈటీఎఫ్‌లలో నష్టాలు మరింత తీవ్రంగా కనిపించాయి. మోతీలాల్ ఓస్వాల్ సిల్వర్‌ఈటిఎఫ్ 3.19 శాతం పడిపోయి రూ.216.93కు చేరుకోగా, మిరాయ్ అసెట్ సిల్వర్ ఇటిఎఫ్ 3 శాతానికి పైగా క్షీణించి రూ.213.48 వద్ద ట్రేడైంది. డీఎస్పీ సిల్వర్ ఈటిఎఫ్ కూడా 3.17 శాతం తగ్గి రూ.211.17కు చేరింది. డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు మూలధన, ఈక్విటీ, కమోడిటీ, ఆర్థిక మార్కెట్లపై తీవ్రభారం మోపాయి. బ్యారెల్‌కు 70 డాలర్ల దిగువకు చేరిన ముడి చమురు ధరలు మళ్లీ ఒక్కసారిగా పెరిగాయి. అంతర్జాతీయ ప్రమాణమైన బ్రెంట్ క్రూడ్ ధర 6.5 శాతం పెరిగి బ్యారెల్‌కు 78.9 డాలర్లకు చేరుకోగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ ధర 6.49 శాతం పెరిగి బ్యారెల్‌కు 75.01 డాలర్ల వద్ద ట్రేడైంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ఆగస్టు గోల్డ్ ఫ్యూచర్స్ ధర 10 గ్రాములకు రూ.2,240 లేదా 1.5 శాతం తగ్గి రూ.1,43,037కు చేరుకుంది. సెప్టెంబర్ సిల్వర్ ఫ్యూచర్స్ కిలోకు రూ.7,307లేదా క్షీణించి రూ.2,23,550వద్ద ట్రేడయ్యాయి.

# రాబడులు పెరిగినా లాభాల మార్జిన్‌లపై ఒత్తిళ్లు
## మోర్గాన్‌స్టేన్లీ, జెఫరీస్ బ్రోకరేజెస్ అంచనాలు

**న్యూఢిల్లీ,జులై 8:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారత కార్పొరేట్ సంస్థలరాబడులు వృద్ధిపెరుగుతాయని అయితే ఇంధనం మరియు ముడిసరుకు ధరల పెరుగుదల కారణంగా పలు రంగాల్లో లాభాల మార్జిన్లు ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశం ఉందని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థలు జెఫరీస్ , మోర్గాన్ స్టాన్లీ తమ త్రైమాసిక అంచనాల్లో పేర్కొన్నాయి. జెఫరీస్ అంచనా ప్రకారం, చమురుగ్యాస్, లోహాలు, ఆర్థిక సేవల రంగాలను మినహాయించి తమ కవరేజ్‌లో ఉన్న కంపెనీల ఆదాయ వృద్ధి వార్షిక ప్రాతిపదికన 16 శాతానికి చేరుకునే అవకాశం ఉంది. ఇది గత 13 త్రైమాసికాల్లో అత్యధిక వృద్ధి. త్రైమాసిక ప్రాతిపదికన కూడా ఆదాయం 2 శాతం పెరగవచ్చని అంచనా వేసింది. ఇదే సమయంలో చమురు గ్యాస్, లోహాలను మినహాయించి కంపెనీల లాభాలు వార్షికంగా 12 శాతం వృద్ధి నమోదు చేసే అవకాశం ఉందని తెలిపింది.





బ్యాంకింగ్ రంగంలో ట్రెజరీ ఆదాయాన్ని మినహాయిస్తే కీలక రాబడులు సుమారు 15 శాతం పెరగనున్నాయని జెఫరీస్ అంచనా వేసింది. రుణాల పంపిణీ బలంగా ఉండటం, చెడు రుణాల వ్యయం తగ్గడం దీనికి ప్రధాన కారణాలుగా పేర్కొంది. అయితే నికర వడ్డీ మార్జిను స్వల్పంగా తగ్గుతాయి. నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు కూడా బలమైన ఫలితాలు నమోదు చేయనున్నాయని, గృహ రుణ సంస్థలు, ఎస్‌బీఐ కార్డ్స్‌ను మినహాయిస్తే లాభాలు 25 శాతానికి పైగా పెరగవచ్చని అంచనా వేసింది. రుణాల వృద్ధి, స్థిరమైన నికర వడ్డీ మార్జిన్లు, తగ్గిన క్రెడిట్ వ్యయాలు దీనికి దోహదం చేయనున్నాయని పేర్కొంది.

టెలికాం రంగంలో భారతి ఎయిర్‌టెల్ మరోసారి బలమైన పనితీరును కొనసాగిస్తూ సుమారు 15 శాతం వృద్ధి అంచనావేసింది. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో మార్కెట్ ఒడిదుడుకులు పెరగడంతో ఫ్యూచర్స్, ఆప్షన్స్ ట్రేడింగ్ వాల్యూమ్స్ పెరిగాయని, దీని ఫలితంగా బీఎస్ఈ, ఎంసీఎక్స్ వంటి ఎక్స్ఛేంజ్‌ల లాభాలు గత ఏడాదితో పోలిస్తే 1.6 నుంచి 2 రెట్లు పెరిగే అవకాశం ఉందని జెఫరీస్ పేర్కొంది.క్విక్ కామర్స్ వ్యాపారాల లాభదాయకత మెరుగుపడటంతో ఇంటర్నెట్ కంపెనీల మార్జిన్లు కూడా పెరగనున్నాయి. ఎటర్నల్, నైకా కంపెనీలకు ఇది అనుకూలంగా ఉండగా, పీబీ ఫిన్‌టెక్‌పై ఆపరేటింగ్ లెవరేజ్ ప్రభావం కొంత ప్రతికూలంగా ఉండవచ్చని అంచనా వేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 5-69, 7Pratipadu, Pentapadu (M), West Godavari Dist., Tadepalligudem-534101. Telefax: 08818-220791, 225046, RNI?No. ARTEL 2004/13724 Editer: "Damerla Saibaba responsible for selection of new under the PRB Act. Read: No H/SD/337/12-14. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.



## రెగ్యులర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ సర్వీసుగా

# నర్సాపురం - బెంగళూరు రైలు

### జూలై 10న పాలకొల్లు రైల్వే స్టేషన్‌లో రైలును లాంఛనంగా ప్రారంభించనున్న కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

**భీమవరం, జూలై 8 ప్రభాతవార్త** నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల రవాణా అవసరాలను తీర్చేందుకు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ చేస్తున్న నిరంతర కృషికి మరో ఫలితం దక్కింది. నర్సాపురం -- ఎస్ఎంవీబీ (బెంగళూరు) -- నర్సాపురం మధ్య ప్రత్యేక రైలుగా నడుస్తున్న రైలు (నం. 17293/17294)ను రెగ్యులర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ సర్వీసుగా రైల్వే బోర్డు అధికారికంగా ఆమోదించింది. దీంతో ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు బెంగళూరుకు శాశ్వత రైలు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఈ నూతన రెగ్యులర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ సేవలను జూలై 10 (శుక్రవారం) సాయంత్రం 4:00 గంటలకు పాలకొల్లు రైల్వే స్టేషన్‌లో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు తోపాటు రైల్వే ఉన్నతాధికారులు, ఎన్ ఎ డి కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొననున్నారు. రైలు నెం. 17293 నర్సాపురం -- ఎస్ఎంవీబీ బెంగళూరు వీక్లీ ఎక్స్‌ప్రెస్ జూలై 10 నుంచి ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3:50 గంటలకు నర్సాపురం నుంచి బయలుదేరి పాలకొల్లు, వీరవాసరం, భీమవరం జంక్షన్, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ తదితర ప్రధాన స్టేషన్ల మీదుగా ప్రయాణించి మరుసటి రోజు ఉదయం 9:45 గంటలకు ఎస్ఎంవీబీ (బెంగళూరు) చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నెం. 17294 ఎస్ఎంవీబీ బెంగళూరు -- నర్సాపురం వీక్లీ ఎక్స్‌ప్రెస్ జూలై 11 నుంచి ప్రతి శనివారం ఉదయం 11:00 గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి కాట్పాడి,రేణిగుంట,నెల్లూరు,తెనాలి,ఒంగోలు,కావలి, విజయవాడ, తదితర స్టేషన్ల మీదుగా ప్రయాణించి మరుసటి రోజు ఉదయం 5:50 గంటలకు నర్సాపురం చేరుకుంటుంది. ఈ రైలులో ప్రయాణికుల సౌకర్యార్థం ఏసీ, స్లీపర్ క్లాస్ కోచ్‌లతో పాటు జనరల్ సిట్టింగ్ కోచ్‌లు కూడా ఏర్పాటు చేశారు. ఈ రెగ్యులర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ ద్వారా భక్తులు, విద్యార్థులు, ఐటి ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, సాధారణ ప్రయాణికులకు బెంగళూరుకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయి. ఈ రెగ్యులర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ సేవ అందుబాటులోకి రావడం వల్ల ప్రయాణికులకు గణనీయమైన ప్రయోజనం చేకూరనుంది. ప్రత్యేక రైలుతో పోలిస్తే సాధారణ ఎక్స్‌ప్రెస్ సర్వీసుగా మారడం ద్వారా టికెట్ ఛార్జీలు సుమారు 30 శాతం వరకు తగ్గనున్నాయి. అలాగే రెగ్యులర్ రైలు కావడంతో సరియైన సమయపాలన, ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవం లభించనుంది.ఈ శాశ్వత రైలు సౌకర్యాన్ని ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఒక ప్రకటనలో కోరారు.

# దోషులకు కఠిన శిక్ష పడాలి : ఎంపీ పుట్టా మహేష్ కుమార్

### -హత్యకు గురైన టీడీపీ నేత కారుమూరి దుర్గారెడ్డి పార్థివదేహానికి నివాళి



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 08 ప్రభాతవార్త** జంగారెడ్డిగూడెం మండలం పెరంపేటలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కారుమూరి దుర్గారెడ్డి దారుణ హత్యకు గురికావడంపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న దుర్గారెడ్డి పార్థివ దేహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధితుడు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం మీడియాతో మాట్లాడిన పుట్టా మహేష్ కుమార్, ఎంతో ప్రశాంతంగా ఉండే చింతలపూడి నియోజకవర్గంలో ఇలాంటి ఘోర ఉదంతం చోటుచేసుకోవడం విచారకరమన్నారు. ప్రాథమికంగా కుటుంబ ఆస్తి తగాదాలే ఈ హత్యకు కారణమని భావిస్తున్నప్పటికీ, దీని వెనుక ఉన్న అన్ని కోణాలను క్షుణ్ణంగా పరిశీలిస్తామని స్పష్టం చేశారు. నిందితుడిగా ఉన్న శ్రీనివాస రెడ్డికి వైఎస్సార్‌సీపీతో ఉన్న అనుబంధం, స్థానిక పోలీసులు మరియు అధికారుల వైఫల్యాలపై సమగ్ర విచారణ జరిపించి తీరతామని పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు.తన ప్రాణాలకు ముప్పు ఉందని దుర్గారెడ్డి ముందే మొరపెట్టుకున్నప్పటికీ పోలీసులు నిర్లక్ష్యం వహించారని, భూ వివాదంలో కొందరు అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని కుటుంబ సభ్యులు, టీడీపీ శ్రేణులు ఎంపీకి ఫిర్యాదు చేశారు. విధుల్లో అలసత్వం వహించినట్లు తేలితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ఎంపీ హెచ్చరించారు. ఈ కేసులో పూర్తి వివరాలను సేకరించి, నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## పట్టిసీమ, తాడిపూడి ద్వారా

# కృష్ణా డెల్టాకు నీటి విడుదల

### జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు







**పోలవరం జూలై 8 ప్రభాతవార్త** కృష్ణా డెల్టా రైతాంగాన్ని ఆదుకునేందుకు పట్టిసీమ, తాడిపూడి ఎత్తిపోతల పథకాల ద్వారా బుధవారం నీటిని విడుదల చేశారు. ఏలూరు జిల్లా పట్టిసీమ వద్ద జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గోదావరి నదికి జలహారతి ఇచ్చి, మోటార్లను ఆన్ చేశారు. ?ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రూ.1,300 కోట్లతో నిర్మించిన పట్టిసీమ ద్వారా ఇప్పటివరకు 442 టీఎంసీల నీటిని తరలించి, రూ.50 వేల కోట్ల పంట సంపదను సృష్టించామన్నారు. నాడు పట్టిసీమను 'ఒట్టిసీమ' అన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఎగువన కృష్ణా ప్రాజెక్టులన్నీ ఖాళీగా ఉన్న తరుణంలో పట్టిసీమే కృష్ణా డెల్టాకు ఊపిరి పోస్తోందన్నారు. ప్రస్తుతం ప్రపంచాన్ని ఆందోళన పరుస్తున్న 'సూపర్ ఎల్ నినో' ఉపద్రవాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 70 ఏళ్ల చరిత్రలో జూలై 5 వరకు గోదావరికి ఇన్‌ఫ్లోలు రాకపోవడం ఇదే తొలిసారి అని, మంగళవారం వచ్చిన 56 వేల క్యూసెక్కుల నీటిలో నుంచి ప్రతిరోజూ 8 వేల క్యూసెక్కులను కృష్ణా డెల్టాకు పంపుతామని చెప్పారు. భూగర్భ జలాలను పెంచేందుకు చేపట్టిన 'జలధార-జలహారతి' కార్యక్రమం ముగింపు దశకు చేరిందన్నారు. నీటి కొరత దృష్ట్యా మొదట తాగునీటికి, తర్వాత సాగునీటికి ప్రాధాన్యం ఇస్తామని, రైతులు ఆరుతడి పంటలు వేసి నీటిని పొదుపుగా వాడుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం. జే. అభిషేక్ గౌడ, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు, అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పట్టిసీమ రేవు వద్ద పుష్కర ఏర్పాట్లు ముమ్మరం

### అధికారులకు కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశాలు







**పోలవరం జులై 08 ప్రభాత వార్త** గోదావరి పుష్కరాల నేపథ్యంలో పట్టిసీమ రేవు వద్ద స్నానఘట్టాల ఏర్పాటు, భక్తుల సౌకర్యాలను ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులతో కలిసి పరిశీలించారు. రోజువారీగా వచ్చే భక్తుల అంచనాను అడిగి తెలుసుకున్న కలెక్టర్, జనసందోహానికి తగినట్లుగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా భక్తులు నది లోతు ప్రాంతాల్లోకి వెళ్లకుండా నీటిలో బారికేడ్ల ఏర్పాటు, స్నాన ఘట్టాలు, మహిళలకు దుస్తులు మార్చుకొనే గదులు, టాయిలెట్లు, పిండప్రదాన స్థలాల కేటాయింపుపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. భక్తుల భద్రత కోసం పోలీస్ అవుట్ పోస్ట్, యాత్రికుల సహాయార్థం సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ యం.జె.అభిషేక్ గౌడ, ఆర్డీవో యం.వి.రమణ, తహశీల్దారు జోజి, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## హస్త కళా కార్మికులకు కంటి పరీక్షలు



**నరసాపురం జూలై 8 ప్రభాతవార్త** డిప్యూటీ సీఎం శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో హస్తకళా కార్మికుల కోసం ఉచిత కంటి పరీక్షలు మరియు ఉచిత కంటి ఆపరేషన్‌ల వైద్య శిబిరాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. హస్తకళా కార్మికులు రోజంతా అత్యంత సూక్ష్మమైన పనులు చేస్తూ ఉండటంతో పాటు, షుగర్, బీపీ, వయోభారం, మానసిక ఒత్తిడి వంటి కారణాల వల్ల కంటి చూపు సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే ప్రతి ఒక్కరూ కనీసం ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి అని ఆయన సూచించారు. ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్ సౌకర్యాన్ని కూడా అందిస్తున్నారు. ఈ సేవలను నరసాపురం నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలనిప్రతి కుటుంబానికి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు.నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రిని మరింత బలోపేతం చేసి ప్రజలకు అన్ని రకాల ఆధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని పేర్కొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం - రూ.10 లక్షల ఆస్తి నష్టం



**వేలేరుపాడు, జూలై 8(ప్రభాత వార్త ):** వేలేరుపాడు మండలం జగన్నాధపురం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున సుమారు 2:30 గంటలకు జరిగిన అగ్నిప్రమాదంలో ఎండి ఇబ్రహీం నివాస గృహం పూర్తిగా దగ్ధమైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఉమ్మడి కుటుంబంగా నివసిస్తున్న ఈ ఇంటిలో ప్రమాదం సంభవించిన సమయంలో దాదాపు పది మంది నిద్రలో ఉన్నారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే ఇంటిలో ఉన్న సుమారు రూ.2.5 లక్షల నగదు, బంగారు, వెండి వస్తువులు,గృహోపకరణాలు, ఫర్నిచర్, ఇతర విలువైన సామగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతై మొత్తం రూ.10 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. బాధిత కుటుంబానికి చెందిన ఎండి నయీమ్, ఎండి నకీమ్ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. వారి అప్రమత్తతతో మంటలు సమీపంలోని ఇతర ఇళ్లకు వ్యాపించకుండా నిలువరించగలిగారు. ఈ ఘటనతో బాధిత కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం, గృహ పునర్నిర్మాణం మరియు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## జూలై 10న వీరవాసరంలో ప్రత్యేక పీజీఆర్ఎస్

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**వీరవాసరం జులై 8 ప్రభాతవార్త** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా భీమవరం నియోజకవర్గంలో మూడవ ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఈ నెల జూలై 10వ తేదీ శుక్రవారం వీరవాసరం మండలం, వీరవాసరం లోని తులసి కన్వెన్షన్ హాలులో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించబడుతుందని కలెక్టర్ వెల్లడించారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల మేరకు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో కూడిన పరిష్కారం అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిలకు చెందిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. వివిధ శాఖల అధికారులు ఒకే వేదికపై అందుబాటులో ఉండటంతో ప్రజలు ఒక్కచోటే తమ సమస్యలను వివరిస్తూ సంబంధిత శాఖల సేవలను పొందే అవకాశం కలుగుతుందని చెప్పారు. సాధ్యమైన మేరకు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేందుకు లేదా అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేసేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు ఉదయం 9.30 గంటలకే వీరవాసరం తులసి కన్వెన్షన్ హాలుకు చేరుకొని తమ శాఖలకు సంబంధించిన కౌంటర్ల వద్ద అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, సహాయ డెస్కులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడమే ఈ ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. భీమవరం నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# స్వచ్ఛరథంపై ప్రజల్లో అవగాహన పెంచాలి

### ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి

### తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ



**ఇరగవరం, జూలై 8 ( ప్రభాత వార్త)** తణుకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని ప్రతి వీధిలో స్వచ్ఛ రథం ద్వారా కలిగే ప్రయోజనాలకు ప్రజలకు అవగాహన కల్పించాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమల్లి రాధాకృష్ణ కోరారు. పరిశుభ్రతతో తడి--పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇరగవరం మండలం రేలంగి గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛ రథం కార్యక్రమం విజయవంతం అయ్యిందన్నారు. గ్రామ ప్రజల నుండి సేకరించిన 238 కేజీల పొడి చెత్తను సేకరించి మార్కెట్ విలువను అంచనా వేసి, ఆ విలువకు సమానమైన నిత్యావసర సరుకులను అందజేయడం జరుగుతోందన్నారు. ఈ వినూత్న కార్యక్రమానికి గ్రామ ప్రజలు విశేషంగా స్పందించి, ఇంటి వద్దనే పొడి చెత్తను వేరు చేసి అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంతో పాటు పొడి చెత్తకు విలువ కల్పిస్తూ ప్రజల్లో బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెరుగుతుందని చెప్పారు. పొడి చెత్త తీసుకుని తమకు నిత్యవసర సరుకులు అందించడం ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉందని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ స్వచ్ఛ రథం ప్రజలకు చాలా ఉపయోగపడుతుందని మహిళలు సైతం అంగీకరిస్తున్నారని వివరించారు. ఇరగవరం మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో జూన్ నెలలో స్వచ్ఛ రథం ద్వారా మొత్తం 4770 కేజీల రూ. 53,132 విలువై పొడి చెత్త సేకరించడం జరిగిందన్నారు. తణుకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఇదే స్ఫూర్తిని తీసుకోవాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ కోరారు.

## వ్యాపారానికి వచ్చి..

# పారిశ్రామిక వేత్తగా ఎదిగి...

### ప్రజాసేవ కోసం పరితపిస్తూ...

### : వాండ్రంలో ద్వారంపూడి నారాయణరెడ్డి ప్రస్థానం



**ఉండి, జులై 8, ప్రభాతవార్త** ద్వారంపూడి నారాయణరెడ్డి ఇది కేవలం పేరు మాత్రమే కాదు. ఒక మహోన్నతమైన వ్యక్తి విజయాలకు, ఆదర్శాలకు శక్తిగా చెప్పవచ్చును. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన నారాయణరెడ్డి చిరు వ్యాపారం నిమిత్తం మూడు దశాబ్దాల క్రితం పశ్చిమగోదావరి జిల్లా, ఉండి మండలం, వాండ్రం గ్రామానికి వచ్చారు. అప్పటికే వాండ్రం గ్రామంలో నష్టాల బాటలో ఉన్న కోళ్ల ఫారం ను కొనుగోలు చేసిన నారాయణరెడ్డి కోళ్లు, కోడిగుడ్డులు వ్యాపారం ప్రారంభించారు. వ్యాపార రంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువస్తూ ఎప్పటికప్పుడు మార్కెట్లో డిమాండ్ ఉన్న ప్రొడక్షన్ వైపు అడుగులు వేస్తూ తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేశారు. నమ్మకమైన వ్యక్తులను వ్యాపార భాగస్వామిలుగా చేస్తూ జిల్లాలోని తిరుగులేని వ్యాపారవేత్తగా ఎదిగారు. పరిసర ప్రాంత అన్ని గ్రామాలలోనూ వాండ్రం రెడ్డి గారు ఈ పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి లేదు. వినాయక చవితి, దసరా తదితర నవరాత్రి ఉత్సవాలలో అన్ని గ్రామాల మండపాలకు వాండ్రం రెడ్డి గారి భాగస్వామ్యం ఉంది అనటంలో అతిశయోక్తి లేదు. అలాగే స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు, ఆలయాల నిర్మాణాలకు ఇతర ప్రజా సేవా కార్యక్రమాలలో నారాయణరెడ్డి తన వంతు సహకారం అందిస్తూ ప్రాతినిధ్యం చూపిస్తారు. సొంత లాభం కొంత మానుకొని తోటి వాడికి తోడ్పడవోయ్ అనే నినాదాన్ని పునికి పుచ్చుకున్న నారాయణరెడ్డి లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు. ఇటీవల లయన్స్ క్లబ్ ఉండి మండల అధ్యక్ష పదవిని చేపట్టి ప్రజా సేవలో దూసుకుపోతున్నారు. విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదర్శవంతమైన వ్యక్తిగా నారాయణరెడ్డి ఎదిగారు. సుమారు మూడు దశాబ్దాల కాలంగా వాండ్రం గ్రామంలో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేస్తూ ప్రజాసేవ కోసం పరితపిస్తున్న నారాయణరెడ్డి ఆదర్శప్రాయుడు అని పలువురు కొనియాడుతున్నారు. ప్రతి వ్యక్తి సమాజ సేవాభావంతో మెలగాలని అలాంటి వ్యక్తులలో నారాయణరెడ్డి ముందుంటారని ఉండే మండలానికి చెందిన పలువురు అభినందిస్తున్నారు. మానవసేవే మాధవ సేవ భావిస్తూ ప్రజా సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతున్న నారాయణరెడ్డి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రజలు కోరుతున్నారు.

## లింగపాలెం గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు 77వ జయంతి వేడుకలు.



**లింగపాలెం జూలై 8 (ప్రభాతవార్త)** లింగపాలెం మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు అన్నపునేని శాంతారావు ఆధ్వర్యంలో లింగపాలెం గ్రామం లో ఉన్న వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి గారి 77వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి చింతలపూడి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కంభం విజయరాజు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు తనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారుఈ సందర్భంగా కంభం విజయ రాజు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన మహా నేతని కొనియాడారు రైతులు విద్యార్థులు మహిళలు వృద్ధుల వంటి ప్రతి వర్గం సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో ప్రజాహిత పథకాలను అమలు చేసి ప్రజల జీవితాన్ని వెలుగులు నింపారని ఆయన అన్నారు వైయస్సార్ ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకువెళ్లాలని ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతు ఆయన చూపిన మార్గంలోనే పార్టీ నాయకులు కార్యకర్తలు నడవాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో లింగపాలెం మండలం వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి గారికి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేసి జయంతి శుభాకాంక్షలు తెలియపరిచారు.

## ప్రయాణికులకు సౌకర్యాల కల్పన పై కరపత్రాలు పంపిణీ



**తణుకు, జూలై 8 (ప్రభాత వార్త)** తణుకు డిపో మేనేజర్ ఏ డీ ఎల్ సుధారాణి ఆర్టీసీ సంస్థ ప్రయాణికులకు అందిస్తున్న సౌకర్యాలను తెలిపే పాంప్లెట్స్ దూరప్రాంత ప్రయాణికులకు అందజేస్తున్నారు. బస్టాండ్ లో కూర్చోవడానికి కుర్చీలు, ఫ్యాన్లు ఉన్నాయని, బస్టాండ్ ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతున్నామని తెలిపారు.దివ్యంగుల కొరకు వీల్ చైర్ ఏర్పాటు ఉందని మగవారికి ఆడవారికి విడివిడిగా పరిశుభ్రమైన టాయిలెట్స్ ఉన్నాయని తెలిపారు.ప్యూరిఫైయర్ డ్రింకింగ్ వాటర్ నిరంతరం అందుబాటులో ఉంటుందని చెప్పారు.కంట్రోల్ పాయింట్ లో నిరంతరం బస్సుల వివరాలు తెలియపరుస్తూ అనౌన్స్మెంట్ చేయిస్తున్నామని, కంట్రోల్ పాయింట్ లో కంప్లైంట్ బుక్ అందుబాటులో పెట్టామని తెలిపారు.ఈ సదుపాయాలు అన్నింటినీ ప్రయాణికులు వినియోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమం లో తణుకు డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిళ్లు నోట్ పుస్తకాలు పంపిణీ



**తణుకు, జూలై 8( ప్రభాత వార్త)** వెంకటరాయపురం గ్రామానికి చెందిన అనుపోజు నాగేశ్వరరావు కుమారుడు కీర్తిశేషులు అనుపోజు రఘువర్మ జన్మదినం సందర్భంగా ఎం.పీ.బి.పి. పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, నోట్ పుస్తకాలు స్వీట్లు పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు పి. గోపాల కృష్ణ ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రమాదేవి , కుమారుడు కిషోర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థుల సంక్షేమం పట్ల వారి కుటుంబం చూపుతున్న సేవాభావాన్ని పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయుడు గోపాల కృష్ణ ప్రసాద్ అభినందించి, కీర్తిశేషులు రఘువర్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## అత్తిలిలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ సభ



**అత్తిలి, జులై 8( ప్రభాత వార్త)** అత్తిలి లో ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత కృష్ణ మాదిగ పుట్టినరోజు, ఎమ్మార్పీఎస్ 32 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు గెద్దం కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సనమండ్ర సునీత, సొసైటీ మాజీ ఉపాధ్యక్షుడు కోరిపల్లి విజయ్ కుమార్,తమ్మినేని వెంకటేశ్వరరావు, సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్మర రామారావు, మల్లిపూడి చంద్రరావు, సీలి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నిరంతరం శ్రమించారని అన్నారు. ఆయన కృషి ఫలితంగానే కేంద్రం షెడ్యూల్ కులాలను వర్గీకరించిందని తెలిపారు. మహిళ మోర్చా అధ్యక్షురాలు సనమండ్ర సునీత మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పోరాటం వల్లే బడుగు వర్గాలకు పింఛన్లు పెంచాలని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ విద్యావంతులై అభివృద్ధి చెందాలని కోరారు. పలువురు మందకృష్ణ మాదిగ సేవలను కొనియాడారు.

## డిసిసి ఆధ్వర్యంలో వై యస్ జయంతి



**భీమవరం టౌన్, జూలై 8 : ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 77 వ జయంతిని పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (భీమవరం) లో బుధవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అంకెం సీతారాం, పార్టీ నేతలు, కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వ హించారు. డాక్టర్ వైయస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముఖ్యంగా పేదలకు ఎల్లకాలం గుర్తుండే సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ద్వారా ఎంతోమంది ఇంజనీర్లుగా డాక్టర్లు గాను జీవితాల్లో స్థిరపడ్డారన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, అందరికీ అందుబాటులో వైద్యం,108, అంబులెన్స్ ద్వారా వైద్య సేవలు త్వరితగతిన అందే పథకం చరిత్రలో స్థిరంగా నిలిచిపోతుంది అన్నారు 104 వైద్య సేవల వాహనం ద్వారా మొబైల్ వైద్య సేవలు గ్రామాలకు విస్తరించాయి అన్నారు. గృహ నిర్మాణ పథకంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదు అనే లక్ష్యంతో పనిచేశార న్నారు.ఆయన పాలనలో చేపట్టిన అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృద యాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ప్రజాసేవకు ఆయన చేసిన కృషిని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మరువదని, వైఎస్ఆర్ ఆశయాల సాధనకు పార్టీ కట్టు బడి ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మద్దాల సాయి, పశ్చిమ గోదావరి జిల్లా జనరల్ సెక్రటరీ పుచ్చకాయల రత్నరాజు, పాకెర్ల రమేష్ బాబు, నాచు చిన్ని, సోడదాసి సెల్వియా, బళ్ళ నాయుడు, ఎన్నపు చిట్టిబాబు,దూలం సత్యనారాయణ, మొహ్మద్ తుస్లిమ్ షాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాలు



**గణపవరం జులై 8 (ప్రభాతవార్త)** గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గణపవరం 1,2,3,4,సరిపల్లి, అర్ధవరం కొత్తపల్లి, ఏ. గోపవరం,వల్లూరు ల లో సార్వత్రిక వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం చేస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ పి.. కిరణ్మయి తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జె. విల్సన్ బాబు గణపవరం .3.యూ ఎల్ పి సెషన్ సందర్శించి సంవత్సరము లోపు పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, 5 ,10,16,సంవత్సరముల, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తారని తెలియజేశారు . .యూ ఎల్ పి సెషన్లో మంచినీరు, ఓఆర్ఎస్ పాకెట్స్ ఉంచాలని తెలియజేశారు. వ్యాధినిరోధక టీకాలు వేయుచున్న విధి విధానాలను పరీక్షించారు , పిల్లలకు బీసీజీ వాక్సిన్ , పెంట వాక్సిన్,రోట వాక్సిన్ ఐపీవి,,ఒపి వి ,,పీసీవీ టీడీ , వాక్సిన్స్ వే సినట్లు . తెలిపారు.ఈ కార్య క్రమంలో నున్న పాప,. జయమ్మ. ఆశ కార్యకర్తలు సీత, జ్ఞానరత్నం, లక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి



**పెనుమంట్ర, జూలై-08, (ప్రభాతవార్త)** పెనుమంట్ర మండలంలోని మార్టేరు సెంటర్లో దివంగత ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పంచ గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్సార్ పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచ గ్రామాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డా.వైయస్సార్ చిరస్మరణీయుడు



**పెనుమంట్ర, జూలై-08, (ప్రభాతవార్త)** పెనుమంట్ర గ్రామంలో వైకాపా గ్రామ అధ్యక్షుడు తేతలి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ఆర్ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి పేదలకు వృద్ధులకు పళ్ళు బ్రెడ్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం యువజన విభాగం అధ్యక్షుడు కొవ్వూరు మోహన్ రెడ్డి, గరువు మాజీ సర్పంచ్ నాగరాజు, ఎన్ రామిరెడ్డి, చిరంజీవి రెడ్డి, సాయి నారాయణ రెడ్డి నాగరాజు, దొంగ నరసింహమూర్తి, చలమల దుర్గ, సురగాల రవి, మొర్లపూడి ఆనంద్ కుమార్, లాజరు, గోపిరెడ్డి, సాయి నారాయణ రెడ్డి దాని రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లో సీడ్ బాల్స్ చల్లింపు




**జీలుగుమిల్లి, జూలై-08 (ప్రభాతవార్త):** అటవీ విస్తీర్ణాన్ని పెంచి సహజ అడవుల పునరుద్ధరణకు తోడ్పడే లక్ష్యంతో జీలుగుమిల్లి రిజర్వ్ ఫారెస్ట్ (ఆర్ఎఫ్) పరిధిలో సుమారు 10 హెక్టార్ల విస్తీర్ణంలో సీడ్ బాల్స్ చల్లింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పి. రాజవరం వి.ఎస్.ఎస్. సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టారు.ఆంధ్రప్రదేశ్‌లో అటవీ హరిత విస్తీర్ణాన్ని పెంచేందుకు ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ రూపొందించిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో భాగంగా ఈ సీడ్ బాల్స్‌ను చల్లారు. వీటిలో నేరేడు, చింత, రావి, వేప వంటి స్థానిక వృక్ష జాతుల విత్తనాలను ఉపయోగించారు. 60 శాతం పశువుల ఎరువు, 40 శాతం మట్టితో తయారు చేసిన సీడ్ బాల్స్‌ను ఎండబెట్టి వర్షాకాలంలో రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో చల్లడం ద్వారా వర్షపు నీటితో అవి కరిగి విత్తనాలు సహజంగా మొలకెత్తేలా చర్యలు తీసుకుంటారు.ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దుర్గా కుమార్ బాబు మాట్లాడుతూ, సీడ్ బాల్స్ విధానం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక విస్తీర్ణంలో స్థానిక వృక్ష జాతులను విస్తరించే అవకాశం ఉంటుందని తెలిపారు. దీని వల్ల అడవుల సహజ పునరుత్పత్తి వేగవంతమై అటవీ సాంద్రత పెరగడంతో పాటు జీవవైవిధ్యం పరిరక్షణకు దోహదపడుతుందని చెప్పారు. అలాగే పక్షులు, వన్యప్రాణులకు ఆహార వనరులు పెరగడం, నేల కోత నివారణ, భూసార పరిరక్షణ, తేమ నిల్వ, పర్యావరణ సమతుల్యత మెరుగుపడటం వంటి ప్రయోజనాలు లభిస్తాయని వివరించారు. దీర్ఘకాలంలో రాష్ట్ర అటవీ హరిత విస్తీర్ణం పెంపులో సీడ్ బాల్స్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ధర్మయ్య, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మారేష్, ప్రొటెక్షన్ హెల్పర్లు రెహమాన్, రామ్‌ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్తిలి లో వైయస్సార్ జయంతి

**అతిధి జూలై 8 (ప్రభాతవార్త )** దివంగతనేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ అన్నారు. స్వర్గీయ మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 77వజయంతి వేడుకను అత్తిలిలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అత్తిలి సంతమార్కెట్ సెంటర్‌లో గల వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా స్వీట్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ హబీబుద్దీన్, మండల పార్టీనాయకులు రంభ సూరిబాబు, మద్దాల శ్రీనివాస్, కంకటాల సతీష్, కాకర్ల విశాలాక్షి, గంటా నాగరాజు, కాసగాని చిన్నా, యడ్లపల్లి మణికుమార్, ధనుమూరి తాతాజీ, , రాయుడు ధర్మారావు, బుంగా పద్మారావు, బొడ్డేటి రాధాకృష్ణ, కట్టా అప్పన్న పల్లి తదితరులు పాల్గొన్నారు.

## నేడే చాట్రాయి మండలం మంత్రి రాక

**చాట్రాయి, జూలై 8 ప్రభాతవార్త** రీ సర్వే పూర్తి అయిన చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేసేందుకు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి గురువారం వస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు తెలిపారు. పర్వతాపురం గ్రామంలో 731 మంది రైతులకు పాస్ పుస్తకాలు అందజేస్తారని రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని పాసు పుస్తకాలను పొందాలని ఆయన కోరారు. అంతేకాకుండా మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన చెక్కులను కూడా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.



## మహానేత వైఎస్సార్ ఆశయాలే ప్రజా సంక్షేమానికి దిక్సూచి తాండ్ర రాజేష్



**కుక్కునూరు: జూలై 08:(ప్రభాత వార్త)** పేదల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న మహోన్న వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి అని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులుతాండ్ర రాజేష్ అన్నారు బుధవారం రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా కుక్కునూరు మండల వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఆయన జయంతి వేడుకలు నిర్వహించారుతాండ్ర రాజేష్ గారి ఆదేశాల మేరకు దాచారం, కుక్కునూరు, పెదరవిగూడెం, వెంకటాపురం గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారుఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తాండ్ర రాజేష్ మాట్లాడుతూ, వైఎస్సార్ గారు కేవలం ముఖ్యమంత్రి మాత్రమే కాదని, పేదల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న మహానాయకుడని అన్నారు. రైతు కష్టాన్ని తన కష్టంగా, పేదవాడి బాధను తన బాధగా భావించి ప్రజల కోసం జీవితాంతం శ్రమించిన అరుదైన నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారుఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, 104 ఆరోగ్య సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, రైతులకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా కోట్లాది కుటుంబాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి వైఎస్సార్ అని పేర్కొన్నారు గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి అన్ని రంగాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదులు వేశాయని తెలిపారు వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, ప్రజలకు అండగా నిలవడం ప్రతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాధ్యత అని స్పష్టం చేశారు...మహానేత కలలు కన్న సమసమాజ నిర్మాణం కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కుంజా నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ-2 గాడిద రామచంద్రం, ఎంపీటీసీ కుండా సూర్యనారాయణ, మాజీ మండల కన్వీనర్ కుచర్లపాటి నరసింహారాజు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గాడిద రాంబాబు, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ మల్లేలా చంటి నాయుడు, మండల ఉపాధ్యక్షుడు రాయి సత్యనారాయణ, మాదిరాజు వెంకన్నబాబు, మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల అల్లేష్, మండల యూత్ అధ్యక్షుడు చేకూరి నవీన్ వర్మ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలక భానుప్రసాద్, ఎస్టి మండల కన్వీనర్ మచ్చ మల్లేష్, రాయి మధు, గంజి శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు, చిన్న నర్సింహారాజు, మొకరాల సతీష్, రావు సత్యనారాయణ, వేల్పుల రవి, కుక్కునూరు ప్రసాద్, జక్కాశీ నాగేశ్వరరావు, గుమ్మడి సంజీవరావు, శ్రీరాముల వెంకటాచారి, ఆచంటి మాధవరావు, పానకాల నాగేశ్వరరావు, సిద్దిల ఈశ్వరయ్య, పార్థసారథి, పరిటాల వెంకన్న, ఈదర ఎంకన్న, మన్యం కోటేశ్వరరావు పగిళ్ల అనిల్, గోడేటి తేజ, దడిగాకుల రామయ్య, రాయి రవి మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజల గుండెల్లో రాజన్న పదిలం



**చాట్రాయి, జులై 8, ప్రభాతవార్త** ప్రజల గుండెల్లో రాజశేఖర్ రెడ్డి పదిలంగా ఉన్నారని మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి అన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన చాట్రాయిలో వైయస్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా విశేష సేవలు అందించడం వల్లనే ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోయారని కొనియాడారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువును అందించాలనే ఉద్దేశంతోనే ఫీజు రియంబర్స్మెంట్ కార్యక్రమాన్ని తీసుకువచ్చి ఎంతోమంది ఉన్నత చదువులు చదువుకునేందుకు దోహదపడ్డ మహా నేతా అని చెప్పారు. ఈరోజు ప్రతి ఇంటిలో ఐటీ ఉద్యోగి ఉన్నాడంటే అది నాడు ఆయన పెట్టిన బిక్ష అని చెప్పారు. అదేవిధంగా పేదవారికి వైద్య సేవలు అందక నాడు నానా ఇబ్బందులు పడేవారు అని ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చి ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత ఆయనదేనని చెప్పారు. ఎందరో రైతులు పంటలు పండక బ్యాంకులో అప్పుల ఊబిలో మునిగిపోతే రుణమాఫీ చేసిన ఘనత కూడా ఆయనకే దక్కింది అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా అడుగుపెట్టిన నాటి నుండి రాష్ట్రం సస్యశ్యామలం అయిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుచ్చకాయల సుబ్బారెడ్డి, కారంగుల శ్రీనివాసరావు,గద్దం లోకేష్ రెడ్డి,పర్సా చెన్నారావు, మిద్దె బాలకృష్ణ, చీకటి శ్రీనివాసరావు, పుచ్చకాయల అప్పిరెడ్డి, గద్దం శ్రీనివాస్ రెడ్డి,దారా రాజు, సంకు సత్యనారాయణ, గద్దం నరసింహారెడ్డి, నెల్లూరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## డెంగీ నివారణ మాసోత్సవాల్లో అవగాహన కార్యక్రమాలు



**వేలేరుపాడు, జూలై 8 (ప్రభాత వార్త ):** డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం వేలేరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ జి ప్రవీణ ఆశా జ్యోతి నాయకత్వంలో స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు డెంగీ మలేరియా వ్యాధులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతను పాటించడం నిల్వ నీరు లేకుండా చూడడం దోమల నివారణ చర్యలు చేపట్టడం ద్వారా డెంగీ మలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని విద్యార్థులకు వివరించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీఎంఎస్ఎంఏ కార్యక్రమాన్ని నిర్వహించి గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కాలానుగుణంగా వచ్చే వ్యాధులు వాటి నివారణ చర్యలపై డాక్టర్ జి ప్రవీణ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకుడు కారం ధారయ్య, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు ఆధ్వర్యంలో నూజివీడులో ఘనంగా వైఎస్సార్ జన్మదినోత్సవ వేడుకలు



**నూజివీడు, జులై 08 ప్రభాతవార్త:** నూజివీడు పట్టణంలోని చిన్నగాంధీ బొమ్మ సెంటర్ లో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా. వై.యస్ .రాజశేఖర రెడ్డి 77వ జయంతిని పురస్కరించుకొని నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేక ప్రతాప్ అప్పారావు వై.యస్.అర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ఆంధ్రప్రదేశ్లో విద్య, వైద్య , పక్కా భవనాలు, వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులు, ఉపాధి కల్పన ఉద్యోగ అవకాశాలు కల్పన, పేదరిక నిర్మూలన రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అనంతరం నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణంలోని వైసిపి కౌన్సిలర్లు నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి, మండలాల వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటేనే డా. వైయస్సార్‌జెట్టి గురునాథరావు



**జీలుగుమిల్లి, జూలై-08, (ప్రభాతవార్త)** అభివృద్ధి అంటేనే దివంగత ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైకాపా నాయకులు, మచిలీపట్నం పార్లమెంట్ వైకాపా పరిశీలకులు జెట్టి గురునాథరావు అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీపురం డా. వైయస్సార్ విగ్రహం వద్ద ఆయన 77వ జయంతి సీనియర్ నాయకులు కొల్లూరి రాంబాబు ఆధ్వర్యంలో వైకాపా నాయకులు కేతిరెడ్డి రాఘవరెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా జెట్టి గురునాథరావు, మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు హాజరయ్యా రు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రిగా డా. వైయస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఆయన పాలన ఒక స్వర్ణ యు గం లాంటిదని, ఆయన పాలన చేసిన సేవలు తెలుగు ప్రజల గుండెల్లో జరగని ముద్ర వేశాయన్నారు. వైకాపా నాయకులు రాఘవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ద ర్భగూడెం, లక్ష్మీపురం గ్రామాలకు సీనియర్ నాయకులు కొల్లూరి రాంబాబు ఆరాధ్య దైవం లాంటి వారని, ఆయనకు వీసం అంత బాధ కలిగిన మేము బాధపడతామని మాజీ ఎమ్మెల్యే బాలరాజు ముందు వాపోయారు. ఇందుకు బాలరాజు స్పందిస్తూ దర్భ గూడెం పంచాయతీ తమకు దత్తత గ్రామం లాంటిదని, నాయకులు కొల్లూరి రాంబాబు బలమైన నాయకత్వం, ఆయన చరిష్మా తెలుసన్నారు. అందుకే వైకాపా జిల్లా కార్యదర్శులుగా కొల్లూరికి, బోధా శ్రీనివాస్ రెడ్డికి సముచిత స్థానం కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు సందా ప్రసాద్, నాయకులు బోధా శ్రీనివాస్ రెడ్డి, బి ప్రేమ్ కుమార్, ఎంపిటిసి సున్నం సురేష్, పైడిమర్ల జగన్మోహన్ రెడ్డి, ఉప్పల రాంపండు తదితరులు పాల్గొన్నారు.

## మానవతా ఆత్మీయ పలకరింపు



**పెనుమంట్ర, జూలై-08, (ప్రభాతవార్త)** మండలంలోని మార్టేరు గ్రామానికి చెందిన మానవతా సభ్యుడు మానవతావాది అయినా కీ.శే నూలి వరప్రకాష్ స్వర్గస్తులైన కారణంగా బుధవారం పెనుమంట్ర మండల మానవతా సభ్యులు వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది . వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు నివాళులర్పించిన వారిలో ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చిర్ల శ్రీనివాస రెడ్డి(సి ఎస్ ఆర్)జిల్లా కమిటీ కొత్త సత్యనారాయణ మూర్తి, కర్రి కృష్ణారెడ్డి, చిర్ల సూర్యనారాయణ రెడ్డి, కోణాల నర్సిరెడ్డి, అమృత వాక్కుల సత్యనారాయణ, రొబ్బి భాస్కరరావు, డ్రైవర్ శ్రీను, మానవతా సభ్యులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఆరోగ్య వర్షిణీ ట్రస్ట్: పోత్తూరి రామరాజు



**మొగల్తూరు, జూలై 8 (ప్రభాతవార్త):** మొగల్తూరు మండలం పాతపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్య వర్షిణీ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి, ఆట వస్తువులు తదితర విద్యా అవసరాల సామగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి నరసాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పోత్తూరి రామరాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరీ, ఆట సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ, విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, వారికి నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి విద్యాభివృద్ధికి ఆరోగ్య వర్షిణీ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, సమాజంలోని ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, నాగిడి రాంబాబు, ఆరోగ్య వర్షిణీ ట్రస్ట్ చైర్మన్ కొప్పాడ ఉమామహేశ్వరరావు, బొడ్డు సాంబమూర్తి, బస్వానీ రెడ్డి, గుబ్బల నాగరాజు, జోగి పండు, మామిడిశెట్టి సత్యనారాయణ, బొల్ల చంటి, కుక్కల వాసు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ట్రస్ట్ సభ్యులు, టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు

### -గ్రామ కార్యదర్శులకు డీపీఓ అనురాధ హెచ్చరిక



**మొగల్తూరు, జూలై 8 (ప్రభాతవార్త):** జిల్లాలో ఇంటి పన్ను, మంచినీటి పన్ను వసూళ్లలో వెనుకబడిన గ్రామ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలని పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) ఎ. అనురాధ ఆదేశించారు.మొగల్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి గ్రామ కార్యదర్శుల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో ఇంటి పన్ను, మంచినీటి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత గ్రామ కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామాల్లో చెత్త సేకరణకు సంబంధించి నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్ కాల్స్‌లో 50 శాతం కంటే తక్కువ పనితీరు కనబరిచిన గ్రామ కార్యదర్శులకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. తాగునీటి సరఫరా, ఇంటి పన్ను వసూళ్లు, చెత్త సేకరణ వంటి అంశాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే సంబంధిత గ్రామ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లా డీపీఓగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా మొగల్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన అనురాధకు మొగల్తూరు ఎంపీడీవో సీహెచ్ త్రిశూలపాణి, డిప్యూటీ ఎంపీడీవో మేడిది నవీన్ కిరణ్, మొగల్తూరు గ్రామ కార్యదర్శి బొండాడ పరమానందరావు, ముత్యాలపల్లి గ్రామ కార్యదర్శి మద్దాల సత్యనారాయణ, కొత్తపాలెం గ్రామ కార్యదర్శి ఆలీతో పాటు ఇతర గ్రామ కార్యదర్శులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సమీక్ష సమావేశంలో మొగల్తూరు మండలంలోని గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

### - అంగన్వాడి సూపర్వైజర్ గాయత్రి



**చాట్రాయి,జులై 8,ప్రభాతవార్త** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, ప్రతి మహిళ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ గాయత్రి దేవి అన్నారు. మండల కేంద్రమైన చాట్రాయి జిల్లా పరిషత్ హై స్కూల్లో కిషోర్ బాలికలు, మహిళలతో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా బాలికలు ఫోక్సో చట్టం గురించి అవగాహన పెంచుకోవాలని చెప్పారు. బాల్య వివాహాలు 2006 చట్టం ప్రకారం నేరమని బాలికలు కూడా దీనిని వ్యతిరేకించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సవరణపై వైసీపీ సమావేశం

**అత్తిలి,జూలై 8( ప్రభాతవార్త )** ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల సవరణ (సర్) ప్రక్రియలో అర్హులైన ప్రతీ ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు. అత్తిలి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సర్ కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పైబోయిన సత్యనారాయణ మాట్లాడుతూ సర్ కార్యక్రమం గడువు సమీపిస్తున్నందున ప్రతీ బీఎల్ఏ తమ పరిధిలో ప్రతీ ఓటరు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలోమాజీ ఏఎంసీ ఛైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, మండలపార్టీ నాయకులు రంభ సూరిబాబు, మద్దాల శ్రీనివాస్, తమ్మాబత్తుల సత్యనారాయణ, కంకటాల సతీష్, యడ్లపల్లి మణికుమార్, కాకర్ల విశాలాక్షి, చిటకన వెంకట్రావు, గంటా నాగరాజు, ధనుమూరి తాతాజీ, రాయుడు ధర్మారావు, కాసగాని చిన్నాతదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ



**అత్తిలి,జూలై 8 (ప్రభాతవార్త )** అత్తిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల ,జె లోకాలిటి స్కూల్, బాలుర ప్రాథమిక పాఠశాల విద్యార్థులందరికీ యూనిఫారం, టై, బెల్టు, బూట్లు, పుస్తకాలు, డిక్షనరీ లతో కూడినసర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రభుత్వం విద్యార్థులకు వేలాది రూపాయల ఖర్చుతో ఈ కిట్లను సమకూరుస్తుందని ఈ సదుపాయాన్ని వినియోగించుకుని విద్యార్థులు ఉత్తమ విద్యార్థులుగా రాణించాలనికోరారు. టీచర్ల కొరత లేకుండా డీఎస్సీ ద్వారా ప్రతి స్కూల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేశారని క్వాలిఫైడ్ టీచర్ల విద్యాబోధనతో ప్రభుత్వం పిల్లలకు ఉత్తమ విద్య ను అందిస్తుందని అన్నారు.., డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు పోషకాహారాన్ని అందించడం తదితర కార్యక్రమాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును ప్రత్యేకమైన శ్రద్ధతో తీర్చిదిద్దుతున్నారని నాయకులు అన్నారు. ఈకార్యక్రమంలో అత్తిలి ఎంపీపీ మక్కా సూర్యారావు, వైస్ ఎంపీపీ కొనకళ్ల విజయనిర్మల,టిడిపి అధ్యక్షుడు పోలిశెట్టి చందు, గోపీ కృష్ణ,జనసేన అధ్యక్షుడు, ఎఎంసీ చైర్మన్ దాసం ప్రసాద్,, బిజెపి మండల అధ్యక్షుడు మామిడిశెట్టి నాగబాబు, టిడిపి సీనియర్ నాయకులు, ఆనాల ఆదినారాయణ రావు ఆల్తి సత్యనారాయణ, పూతి నీడి శ్రీనివాస్, కోరిపల్లి విజయ్ కుమార్ ,ఆల్తి అజయ్ కొరిపల్లి హరి, షేక్ మస్తాన్,కొనకళ్ళ కాంతారావు, గోనగాల రాజు, జనసేన నాయకులు దిరిశాల వెంకట్,రాపాక ప్రసాద్,దిరిశాల సురేష్,తిరుపతి గణేష్, బిజెపి నాయకులు తోట త్రిమూర్తులు, సనమండ్ర సునీత, గెద్దం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టిక్ ను నిషేధించడం మనందరి బాధ్యత



**భీమవరం జూలై 8 ప్రభాతవార్త** పర్యావరణాన్ని పరిరక్షించడానికి భవిష్యత్ తరాల భద్రత కోసం ప్లాస్టిక్ నిషేధం ప్రతిఒక్కరి నైతిక బాధ్యత అని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఎ రాంబాబు అన్నారు. ప్లాస్టిక్ నిషేధ కమిటీ, పురపాలక సంఘం ఆధ్వర్యంలో మెంటేవారి తోటలోని వండర్ కిడ్స్ స్కూల్లో బుధవారం ప్లాస్టిక్ నిషేధ అవగాహన సదస్సు నిర్వహించారు. అసిస్టెంట్ కమిషనర్ రాంబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జూలై 1 నుంచి దేశమంతా ప్లాస్టిక్ నిషేధం వంటి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ ప్రజల భాగస్వామ్యం లేనిదే ఈ సమస్యను అధిగమించడం అసాధ్యమన్నారు. స్కూల్ చైర్మన్ అల్లు రామకృష్ణ, డైరెక్టర్ అల్లు వనజాక్షి మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ అందరి బాధ్యతని, పర్యావరణానికి హానికరమైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని పూర్తిగా నిషేధించాలన్నారు. కార్యక్రమ నిర్వాహకులు చేరుకువా రంగసాయి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి హాని చేస్తుందని, భవిష్యత్ తరాలు సురక్షితంగా జీవించాలంటే ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా తిరస్కరించాలన్నారు. ప్రకృతిని గౌరవిస్తూ కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ ప్రతిజ్ఞ, విద్యార్థులకు క్లాత్ సంచులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీవాణి, గంటా సుందర్ కుమార్, సుభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత



**భీమవరం జులై 8 ప్రభాతవార్త** ప్రభుత్వాలు విద్యకు పెద్ద పీట వేసి ఎన్నో సౌకర్యలను కల్పిస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యకు ప్రోత్సహించడం లేదని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్ అని కేజీఆర్ఎల్ కళాశాల ప్రిన్సిపాల్ ఐ రామచంద్ర మూర్తి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా జివిఎస్ గంగాధర్ అన్నారు. కేజీఆర్ఎల్ జూనియర్ కళాశాలలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో బుధవారం ఇంటర్ లో చేరిన పేద విద్యార్థులకు దాతల సహకారంతో నోటు పుస్తకాలను అందించారు. గంగాధర్ మాట్లాడుతూ ఆర్థిక స్థోమతలేని విద్యార్థులకు సమాజం చేయూతనందించాలని అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ చదువుకు ప్రతిభావంతులకు పేదరికం అడ్డుకాదని, తలిదండ్రులను ఎదురించి విద్యలో ముందుండాలని, భీమవరంలో దాతలకు కొదవలేదన్నారు. అనంతరం రంగసాయి సహకారంతో 50 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో తోట శ్రీరామ్మూర్తి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్లు

### -భీమవరంలో అన్న క్యాంటిన్ ను పరిశీలించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం జులై 8 ప్రభాతవార్త** పేదల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్లు అని, నాణ్యమైన భోజనమే లక్ష్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం పాత బస్టాండ్ దగ్గరున్న అన్న క్యాంటిన్ ను ఎమ్మెల్యే అంజిబాబు బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంతమందికి టోకెన్లు ఇస్తున్నారు, భోజనం నాణ్యత ఎలా ఉంది, ఏమైనా లోపాలున్నాయా వంటి వివరాలను నిర్వాహక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భోజనం కోసం వచ్చిన వాళ్ళతో కొంత సేపు ముచ్చటించారు. అన్నా క్యాంటీన్ లో వడ్డిస్తున్న భోజనం పట్ల వారందరూ సంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్ లలో భోజనానికి ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేదవాడికి రూ 5 కే కడుపు నిండా మంచి భోజనం అందిస్తున్నామన్నారు. భీమవరంలోని 3 ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో కూడా ఉదయం టిఫిన్, మద్యాహ్నం, రాత్రి భోజనాలు నాణ్యతగా అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. ప్రతిరోజు క్యాంటీన్ లో సుమారు 1000 మందికి పైగా మూడు పూటలు తింటున్నారని వివరించారు.

## మూడో రోజుకు చేరిన దస్తావేజు లేఖర్ల పెన్ డౌన్ ,రిలే నిరాహార దీక్షలు



**భీమవరం టౌన్, జూలై 8 : ప్రభాతవార్త**రాష్ట్ర ప్రభుత్వం జూన్ 30 వ తేదీ నుండి చేసిన భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రైవేటీ కరణకు నిరసనగా దస్తావేజు లేఖర్లు చేపట్టిన పెన్డౌన్, మరియు రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పలు ప్రజా సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలు, ప్రజలు దీక్షా శిబిరం వద్దకు విచ్చేసి స్వచ్ఛం దంగా తమ మద్ద తును తెలియజేస్తున్నారు. లేఖర్లు చేస్తున్న ఆందోళనకు తాము పూర్తి సహకారం అందిస్తామని అంటున్నట్లు లేఖర్ల అసోసి యేషన్ తెలిపింది. ముఖ్యంగా 396 జివో ను రద్దు చేయాలని కోరుచున్నారు. దీనివల్ల ప్రజల ఆస్తులు ప్రైవేట్ చేతుల్లోకి వెళతా యని లేఖర్ల సంఘం వెల్లడించింది. ప్రజా, ప్రైవేటు భాగ స్వామ్య విధానంలో ఒకసారి ప్రైవేటీకరణ జరిగితే ప్రభుత్వం కూడా ఏమి చేయలేని పరిస్థితి కలుగుతుందంటు న్నారు. 396 జి ఓ వల్ల ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదన్నారు. గత ప్రభుత్వం ఇటువంటి విధానాన్ని తీసుకొచ్చి నష్టాన్ని చవిచూసిం దన్నారు. ఆందోళన కార్యక్రమం మూడో రోజు కు చేరగా ఈ మేరకు బుధవారం భీమ వరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఉమ్మడి జిల్లా దస్తా వేజుల లేకర్ల అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ధర్నా, మరియు రిలే నిరాహారదీక్ష కొనసా గాయి. 396 జీవో రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వెల్లడిం చారు. రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలతో పాటు పెన్డౌన్ కార్యక్రమం కూడా కొనసాగుతుం దం టున్నారు. సిఐటియు నేతలు బుధవారం ధర్నా శిబిరాన్ని సందర్శించి తమ మద్దతును తెలియ జేశారు. తమ సహకారం ఉంటుందని అన్నారు.అదే విధంగా , రిటైర్డ్ ఉద్యోగులు, ప్రజా సంఘాలు లేఖర్ల పోరాటానికి సంఘీ భావం ప్రకటిస్తున్నారు. ధర్నాను ఉద్దేశించి అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రైవేటీకరణ వల్ల నాలుగు లక్షల మంది లేఖర్లు, అసిస్టెంట్లు, స్టాంపు వెండర్లు, డిటిపి ఆపరేటర్ల, కుటుం బాలు రోడ్డున పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. లేఖర్ల వ్యవస్థ వల్ల ప్రభుత్వా నికి ఎటువంటి నష్టం లేదని అన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న పాత రిజిస్ట్రేషన్ విధానాన్ని కొనసాగిం చాలని డిమాండ్ చేశారు. 396 జీవోను రద్దు చేస్తూ, ప్రైవేటీకరణను నిలుపుదల చేస్తూ లేఖర్ల వ్యవస్థకు న్యాయం చేయాలని ముఖ్య మంత్రి చంద్రబాబునా యుడు, రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిల్లా లేఖర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తాళ్ళూరి మధు, (అడ్వకేట్) భీమవరం లేఖర్ల సెక్రటరీ కవురు పృథ్వీ శంకర్, ట్రెజరర్ జి హరిబాబు, గండ్రెడ్డి మధు, వీర గొట్టపు అప్పారావు, రాపాక శ్యామల ప్రసాద్, పామర్తి మహేష్, మేకా నాగరాజు, కోయ శ్రీనివాస్, బొర్రా నాగరాజు, మేకా బ్రహ్మయ్య, పెనుబోతుల మురళీ నాయుడు, మేకల నరేష్ కేతా విజయకుమార్, పాలూరి శ్రీధర్ గిలకలశెట్టి డాడీ హేమంత్ కుమార్, దాట్ల రామరాజు, ఆరేపల్లి ధనరాజు, దేవు మల్లిఖార్జున రావు, శివ, తాళ్లూరి సురేష్ కుమార్, దండు శ్రీనివాసరాజు, స్టాంపు వెండర్ ప్రసాదరాజు, తిలక్, కడలి సూరిబాబు, పొన కళ్ళవాసు, పొనకళ్ళ చిరంజీవి, భాను, బొడ్డు మోహన్, తదితరులు పాల్గొన్నారు

## డా.వైయస్సార్ జయంతి సందర్భంగా విద్యా సామాగ్రి పంపిణీ



**పెనుమంట్ర, ఆగస్టు-08, (ప్రభాతవార్త)** దివంగత ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని మల్లిపూడి మండల పరిషత్ ప్రాథమి కొన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, ప్యాడ్లు, పెన్నులు తదితర విద్యాసామగ్రిని పంపిణీ చేసినట్లు జిల్లా వైకాపా ఐటి వింగ్ ఉపాధ్యక్షులు పడాల సతీష్ రెడ్డి తెలిపారు. డా. వైయస్సార్ రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను, ఆయన సుపరిపాలనను విద్యార్థులకు గుర్తు చేశారు. అదేవిధంగా విద్యార్థులంతా బాగా చదివి, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా గ్రామ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, నాయకులు గుడిమెట్ల ఎల్లారెడ్డి, గుడిమెట్ల సతీష్ రెడ్డి, సూర్యనారాయణ, ఇజ్రాయిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈశాన్య రాష్ట్రాల విద్యార్థులకు న్యాయ సహకారం




**నరసాపురం జూలై 8 ప్రభాతవార్త** రాష్ట్ర మరియు జిల్లా ఉన్నత న్యాయసేవాధికార సంస్థల ఆదేశాల మేరకు , ఈశాన్య రాష్ట్రాల నుండి వచ్చిన విద్యనభ్యసించుచున్న విద్యార్థులకు గానీ , ఆయా పనుల నిమిత్తమై ఇక్కడ నివసిస్తున్న వారికి గాని న్యాయ పరమైన సలహాలు పొందుటకు ఈరోజు నరసాపురం పదవ అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు చైర్ పర్సన్, ఎ. వాసంతి , స్థానిక రుస్తుంబాద లో ఉన్న ఫ్లాయిజ్ మెమోరియల్ హయ్యర్ సెకండరీ స్కూల్ ఆఫ్ సెవెంత్ డే అడ్వెంటిస్ట్ నందు "ఈశాన్య రాష్ట్రాల ప్రజల కోసం ప్రత్యేక న్యాయ సహాయ సెంటర్" ను ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ ప్రత్యేక లీగల్ సెల్ లో ప్యానెల్ లాయర్ కె. చిట్టి పద్మజ , పారా లీగల్ వాలంటీర్ బి. కృష్ణ భగవాన్ ప్రతీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని, చట్టపరమైన సమస్యలు ఎదుర్కొనే ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ఈ ప్రత్యేక లీగల్ సెల్ ను ఆశ్రయించి న్యాయ సలహాలు,న్యాయ సహాయం పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డానియల్ కుమార్, బార్ అసోసియేషన్ కార్యదర్శి వి. సూర్య ప్రకాశరావు, గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. నాగరాజు, ప్యానెల్ లాయర్ కె. చిట్టి పద్మజ, పి.ఎల్.వి బి. కృష్ణ భగవాన్, హై స్కూల్ హెడ్ మాస్టర్ లూథర్ సాల్మన్, రిజిస్ట్రార్ సంగీత లూక్, సుధాకర్ ప్రసాద్, వై. ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ సర్వే పనులు జూలై 14లోపు పూర్తి చేయాలి

### వెనుకబడిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవు

### తహసీల్దార్ అహ్మద్ ఫరూక్, ఎంపీడీవో సీహెచ్ త్రిశూలపాణి



**మొగల్తూరు, జూలై 8 (ప్రభాతవార్త):** మొగల్తూరు మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సర్వే (ఎస్ఐఆర్) పనులు ప్రస్తుతం 80 శాతం మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన 20 శాతం సర్వేను జూలై 14లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని మండల తహసీల్దార్ అహ్మద్ ఫరూక్, ఎంపీడీవో సీహెచ్ త్రిశూలపాణి ఆదేశించారు. బుధవారం మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి బీఎల్‌వోలు, బీఎల్ఏలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి గ్రామంలో బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి, అవసరమైన ఫారాలను పూర్తిచేసి జూలై 14వ తేదీలోపు బూత్ లెవల్ ఏజెంట్లకు సమర్పించాలని సూచించారు. మండలంలో ఎస్ఐఆర్ సర్వేను వంద శాతం పూర్తిచేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని వారు స్పష్టం చేశారు. సర్వేలో నిర్లక్ష్యం వహిస్తూ వెనుకబడిన అధికారులపై భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో మేడిది నవీన్ కిరణ్, మండలంలోని గ్రామ కార్యదర్శులు, బీఎల్‌వోలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సవరణ ప్రక్రియ 78 శాతం పూర్తి



**చాట్రాయి, జులై 8 ప్రభాతవార్త** చాట్రాయి మండలంలో ఓటర్ల సవరణ ప్రక్రియ 78 శాతం పూర్తి అయిందని మండల తహసిల్దార్ శ్వేత చెప్పారు. మండలంలో పలు గ్రామాలలో బి ఎల్ వో ల పనితీరును స్వయంగా పరిశీలించారు. అన్ని పోలింగ్ బూతులలో కార్యక్రమం జరుగుతోందని వెనుకబడిన బిఎల్ఓ లను ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా సమీక్ష చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 14 తారీకు వరకు సవరణ కార్యక్రమం నిర్వహించాల్సి ఉండగా వేగం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. బిఎల్ఓ లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## చదివిన పాఠశాలకు పూర్వ విద్యార్థుల కానుక

### హైస్కూలుకు ఆరు కుర్చీలు బహూకరణ



**మొగల్తూరు, జూలై 8 (ప్రభాతవార్త):** మొగల్తూరు గ్రామంలోని శ్రీ పెనుమత్స రంగరాజు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2004--05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాల అభివృద్ధికి చేయూతగా ఆరు కుర్చీలను బహూకరించారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్ధమాన రవిశంకర్ సర్కార్కు కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, పాఠశాల పట్ల పూర్వ విద్యార్థులు చూపుతున్న అభిమానం, బాధ్యతాభావం అభినందనీయమని కొనియాడారు. విద్యాసంస్థ అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బల్ల కిరణ్ కుమార్, కుక్కల సురేష్ కుమార్, కొల్లు నాగరాజు, చెరుకువాడ సురేష్, మామిడిశెట్టి కిషోర్, లక్కు బాలమురళి, ఇంజేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో విత్తన దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు



**జంగారెడ్డిగూడెం జూలై 8 ప్రభాతవార్త** జంగారెడ్డిగూడెం పట్టణంలోని విత్తన దుకాణాల్లో నాణ్యత, ధరల నియంత్రణే లక్ష్యంగా వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. భీమడోలు సహాయ వ్యవసాయ సంచాలకులు పి. ఉష రాజకుమారి, జంగారెడ్డిగూడెం మండల వ్యవసాయాధికారి సి. పవన్ కుమార్ నేతృత్వంలో గంగమ్మ గుడి సెంటర్ లోని సూర్య సీడ్స్ తో పాటు పలు దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా షాపుల్లోని స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, విత్తన బ్యాగులపై ఉన్న లేబుళ్లు, గడువు తేదీలు, ఎం ఆర్ పి వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు కొనేటప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, పంట కోత పూర్తయ్యే వరకు వాటిని భద్రపరుచుకోవాలని సూచించారు. బిల్లులు లేకుండా విత్తనాలు కొని మోసపోవద్దని స్పష్టం చేశారు. ఏ డీలరైనా ఎం ఆర్ పి కి మించి అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే 'సీడ్ యాక్ట్' ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## కొయ్యలగూడెంలో ఘనంగా వైఎస్సార్ జయంతి



**కొయ్యలగూడెం జులై 08 ప్రభాత వార్త** కొయ్యలగూడెం స్థానిక గ్రామంలో వైసిపి టౌన్ అధ్యక్షుడు నూకల రాము ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలం ఎంపీపీ గంజి మాల రామారావు, రాష్ట్ర నాయకులు గంటా శ్రీను, మండల నాయకులు బాబ్జి ముఖ్యఅతిథులుగా హాజరై వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దుర్గాప్రసాద్, మారిశెట్టి శ్రీను, పూలపల్లి రవి, బొబ్బర చిట్టిబాబు, అఖిల్, నిక్కర నాగేశ్వరావు, కొనకల్ల రాము, బ్రహ్మం, దుర్గరాజు, రామారావు, కిషోర్, విజయ్, ఘంటసాల మధు, జొన్నకూటి కృష్ణ తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుజ్జి బాబు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పరామర్శ



**కొయ్యలగూడెం రూరల్ జులై 08 ప్రభాత వార్త** ఇటీవల మరణించిన కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కంభంపాటి బుజ్జి బాబు కుటుంబ సభ్యులను పోలవరం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం బాలరాజు పరామర్శించారు. బుజ్జి బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం మండలం ఎంపీపీ గంజి మాల రామారావు, మండల పార్టీ ప్రెసిడెంట్ తుమ్మలపల్లి గంగరాజు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ రవి, వార్డు మెంబర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ రమాదేవి కుటుంబానికి సాయి దుర్గ హాస్పిటల్ ఆర్థిక సాయం



**జంగారెడ్డిగూడెం జులై 08 ప్రభాత వార్త** జంగారెడ్డిగూడెం ఏఎన్ఎం వేధింపుల కారణంగా గుండెపోటుకు గురై కోలుకున్న ఆశా వర్కర్ రమాదేవి కుటుంబానికి సాయి దుర్గ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం అండగా నిలిచింది. రమాదేవి నిరుపేద పరిస్థితిని తెలుసుకున్న హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సాయి దుర్గ మానవత్వంతో స్పందించారు. రమాదేవి నివాసానికి వెళ్లి ఆమె కుటుంబానికి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విపత్కర సమయంలో తక్షణమే స్పందించి సాయం అందించిన హాస్పిటల్ ఎండి సాయి దుర్గకు తోటి ఆశా వర్కర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**వేలేరుపాడు, జులై 8(ప్రభాత వార్త ):** ఏలూరు జిల్లా ఎస్పి కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు కుకునూరు సీఐ పి. బాలసురేష్ బాబు ఆధ్వర్యంలో వేలేరుపాడు మండలం రుద్రంకోట గ్రామంలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ మోసాలు, మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే గోదావరి వరదల సమయంలో అధికారుల సూచనలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాంఘిక కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ పి. నవీన్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నరసాపురంలో మెగా ఉద్యోగ మేళా

### -నిరుద్యోగ యువతకు సువర్ణావకాశంఎమ్మెల్యే నాయకర్



**నరసాపురం జూలై 8 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వము మేనిఫెస్టో లో ప్రకటించినట్లు 20 లక్షల ఉద్యోగము యువతకు అందించి రాష్ట్రములో ఉన్న నిరుద్యోగులందరని ఉపాధి వైపు మళ్ళించి రాష్ట్రములో నిరుద్యోగం లేకుండా చెయ్యాలని కూటమి ప్రభుత్వము సంకల్పంలో భాగంగా నరసాపురం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ) మరియు నేషనల్ కెరీర్ సర్వీస్ (చీజా) సంయుక్త ఆధ్వర్యంలో "ఉద్యోగ దిక్సూచి" ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు పదవ తేదీన ఉదయం గం.10.00 లకు నరసాపురం శ్రీ వై ఎన్ కాలేజీలో నిర్వహించబడుతున్నదని నరసాపురం శాసనసభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ తెలిపారు. ఈ తరహా ఉద్యోగ మేళాలు యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్‌లో ప్రముఖ సంస్థలు పాల్గొనుచున్నాయని అర్హత కలిగిన అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుని భవిష్యత్తులో ఉన్నతస్థానాలు చేరాలని కోరారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు నైపుణ్యాభివృద్ధి, శిక్షణ మరియు ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగుతాయని తెలిపారు

## భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలి

### -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం, జులై 8 (ప్రభాత వార్త)** భక్తి, సంగీతం భారతీయ సంస్కృతిలో ప్రధాన భాగమని, సాంస్కృతిక కళల ద్వారా సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. భజన క్లబ్బింగ్ ఆధ్యాత్మిక సంస్థ నిర్వాహకులు స్థానిక కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే ను కలిశారు. ఈ నెల 26న తాడేపల్లిగూడెంలో నిర్వహించనున్న భజన క్లబ్బింగ్ భక్తి సంగీత కార్యక్రమ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి తరం యువతకు భారతీయ సంప్రదాయాలను తెలియజేసి సనాతన ధర్మం పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. సంప్రదాయ పరిరక్షణ కోసం ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మహిళా కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో చిక్కాల గీత భ్రమరాంబిక, వానపల్లి సునీత, ఎలమర్తి భాస్కరి, తుమ్మలపల్లి అవంతి, గమిని రాధిక, కారుమూరి సునీత, చలంచర్ల భాగ్యలక్ష్మి దేవి (సౌమ్య )నున్న శ్రీ నాగలక్ష్మి, పచ్చిపులుసు శారదారాణి, నార్కేడిమిల్లి భారతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచం గర్వించదగ్గ మహానేత వైఎస్సార్

### వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం



**తాడేపల్లిగూడెం, జులై 8 (ప్రభాతవార్త)**ప్రపంచం గర్వించదగ్గ మహానేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు ప్రశంసించారు. మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలను రఘురాం నాయుడు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించి పోలీస్ ఐలాండ్ వద్దనున్న వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు, పడాల వృద్ధాశ్రమంలోని సభ్యులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ వైఎస్.రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు కోట్లమంది జీవితాల్లో వెలుగులు నింపాయని కొనియాడారు. కార్యకర్తల మనసులో పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఎంతో బలంగా ఉన్నారన్నారు. ఫోన్లు చేసి భోజనాలు, టిఫిన్లు పెడతాం రండి అంటే ఎవరు వచ్చే రోజులు లేవన్నారు. మాకు సలహాలు, సూచనలు ఇచ్చే కన్నా మీరు గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని హితవుపలికారు. మీకు పెద్దమనిషి పొజిషన్ ఇచ్చారని, మీ సలహాలు, సూచనలతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వివరించారు. , వైయస్ జగన్మోహన్ రెడ్డి, వడ్డీ రఘురాం నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల శ్రీనివాసరావు, మాకరాజు సతీష్, దారపురెడ్డి శ్రీనివాస్, చిట్టూరి బాపన్న, అజయ్ అనిల్ రెడ్డి, వింజమూరి శ్రీనివాస్, సంపత్ రావు కృష్ణారావు, దానయ్య, వెంకటేశ్వరరావు తోపాటు నియోజకవర్గంలోని వార్డులు, గ్రామాల నుంచి వైకాపా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

## ఉద్యోగులు విధుల నిర్వహణతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### --జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం జులై 8 ప్రభాతవార్త** ఉద్యోగులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలంటే శారీరక, మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, అందువల్ల ప్రతి ఉద్యోగి తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధవహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపును జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలంటే ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమన్నారు. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవన విధానం, పని ఒత్తిడి, ఆహారపు అలవాట్ల కారణంగా మధుమేహం, అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, కంటి సమస్యలు వంటి అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉద్యోగులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా పూర్తి స్థాయి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా సరైన వైద్య చికిత్స తీసుకుని తీవ్రమయ్యే పరిస్థితులను నివారించవచ్చన్నారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే మహిళలు తమ ఆరోగ్య సంరక్షణకు కూడా సమయం కేటాయించాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), రక్త పరీక్షలు, దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఈసీజీ తదితర వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని కలెక్టరేట్‌లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అందరూ సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని కోరారు. ఇలాంటి ఆరోగ్య శిబిరాలు ఉద్యోగుల సంక్షేమానికి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్న జాయింట్ కలెక్టర్, ప్రతి ఆరు నెలలకు ఒకసారి కలెక్టరేట్‌లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులను కోరారు. ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మాట్లాడుతూ, సామాజిక బాధ్యతలో భాగంగా ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని మరిన్ని ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి.ప్రభాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి బి.అరుణకుమారి, డీసీహెచ్ఎస్ పి.సూర్యనారాయణ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ వీరభద్రరావు, ఎల్‌డీఎం ఎ.నాగేంద్ర ప్రసాద్, ఎకో బ్యాంకింగ్ హెడ్ చంటి కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, వైద్య సిబ్బంది, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.